Crime News
ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక
బుధవారం, ఫిబ్రవరి 12, 2025 | సంపుటి - 20 | సంచిక 137 | వెల - 4రూ | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## కుంభమేళాకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేక రైళ్లు



హైదరాబాద్ : ప్రయాణికులకు సౌకర్యార్థం కుంభమేళా జరిగే ప్రదేశాలకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేకరైళ్లు నడిపామని అధికారులు ప్రకటించారు. వివిధ ప్రాంతాల నుంచి ఆయా రైళ్లలో సుమారు 1.30లక్షల మంది రిజర్వేషన్ చేసుకున్న గయా, దానాపూర్, పాట్నా, ఆజంఘడ్, ప్రయాగరాజ్, రక్సాల్, బనారస్, గోమతినగర్(లక్నో) ప్రాంతాలకు ప్రయాణికులు వెళ్లివచ్చారని తెలిపారు. ఇవి కాకుండా ఇతర జోన్ల నుంచి 2లో

# రోడ్డుప్రమాదంలో మృతుల సంఖ్య 8కి చేరిక

### ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరొకరు మృతి

### ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేసిన సిఎం రేవంత్



హైదరాబాద్ : ప్రయాగ్‌రాజ్‌లో కుంభ మేళాకు వెళ్లిన కొందరు తెలుగు యాత్రికులు తిరుగు ప్రయాణంలో రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటనలో మృతుల సంఖ్య 8కి చేరింది. ఘటనపై సిఎం రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. అవసరమైన సహాయక చర్యలు చేపట్టాలని.. గాయ పడిన వ్యక్తి కుటుంబానికి మెరుగైన వైద్యం అందిం చాలని అధికారులను ఆదేశించారు. వీరు ప్రయాణిస్తున్న మినీ బస్సును లారీ ఢీకొట్టింది. మధ్యప్రదేశ్ లోని జబల్‌పుర్‌లో జరిగిన ఈ ఘటనలో ఏడుగురు అక్కడికక్కడే మృతిచెందగా.. మరొకరు ఆస్పత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు అధికారులు వెల్లడించారు. మృతులను హైదరాబాద్‌లోని నాచారం వాసులుగా గుర్తించారు. జబల్‌పుర్‌లోని సిహోరా సమీపంలో మంగళవారం ఉదయం 8.30 గంటల ప్రాంతంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సిమెంట్ లోడ్‌తో వెళ్తోన్న లారీ హైవే పైకి రాంగ్ రూట్‌లో రావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకున్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. మినీ బస్సులో చిక్కుకున్న మిగతా 2లో



## మధ్యప్రదేశ్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

### మినీ బస్సును ఢీకొట్టిన సిమెంట్ ట్రక్కు.... ఏడుగురు మృతి

హైదరాబాద్ :

హైదరాబాద్ నుంచి కుంభమేళాకు వెళ్లి వస్తున్న మినీ బస్సు సిమెంట్ ట్రక్కు ను ఢీకొట్టిన సంఘటనలో ఏడుగురు మృతి చెందారు.. ఈ సంఘ టన మధ్యప్రదేశ్‌లో జరిగింది. మృతులు నాచారంలోని కార్తికేయ నగర్, రాఘవేంద్రనగర్ వాసులుగా తెలు స్తోంది. మృతులు నవీన్, బాలకృష్ణ, సంతోష్, శశికాంత్, రవి, ఆనంద్, మల్లారెడ్డి లుగా గుర్తించారు. మొత్తం మూడు బస్సుల్లో కుంభమేళాకు యాత్రికులు వెళ్లారు. ప్రమాదానికి గురైన బస్సు నెం. ఏపీ29 డబ్ల్యూ 1525గా గుర్తించారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో మొత్తం 14మంది ప్రయాణికులు ఉన్నారు. ప్రమాదం జరిగిన విషయం తెలియగానే ఘటన స్థలానికి జబల్‌పూర్ ఎస్పీ, కలెక్టర్ చేరుకున్నారు.



## వేసవికి ముందే భానుడి భగభగలు

### పలు ప్రాంతాల్లో పెరుగుతున్న ఉష్ణోగ్రతలు

వేసవి ప్రారంభానికి ముందే సూర్యుడు సుర్రుమంటున్నాడు. ఉదయం 8 గంటల నుంచే భానుడు దంచి భగభగ మంటున్నాడు. మధ్యాహ్నం సమయాల్లో అయితే రికార్డు స్థాయి ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా ప్రాంతాల్లో 35 డిగ్రీలకు పైగానే ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. 2లో



## మూడురెట్లు పెరిగినశిలాజేతర ఇంధన వినియోగం

### సౌర ఉత్పత్తి సామర్థ్యం రెట్టింపుతో మూడోదేశంగా గుర్తింపు

### ఇంధన వార్షికోత్సవాలను వర్చువల్‌గా ప్రారంభించిన ప్రధాని మోడీ

న్యూఢిల్లీ :

శిలాజేతర ఇంధన శక్తి ఉపయోగంలో భారతదేశం వాడుక మూడురెట్లు పెరిగిందని ప్రధాని నరేంద్ర మోడీ తెలిపారు. సౌర ఉత్పత్తి సామర్థ్యాన్ని డబుల్ చేసి మూడో అతిపెద్ద సౌరశక్తిని ఉత్పత్తి చేసే దేశంగా భారత్ నిలిచిందని మెచ్చుకున్నారు. భారత్ ఇంధన వార్షికోత్సవాలు 2025ను ఫ్రాన్స్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఇండియా తన వృద్ధిని సాధించడంతో పాటు ప్రపంచ వృద్ధి రేటును నడిపిస్తోందని ప్రశంసించారు. ఇంధన రంగంలో భారత్ ప్రధాన పాత్ర పోషిస్తుందని ప్రశంసించారు.21వ శతాబ్దం భారత్‌దేనని ప్రపంచంలోని నిపుణులు చెబుతున్నారని, వనరులు, మేధో సంపత్తి, ఆర్థిక బలం, రాజకీయ స్థిరత్వం, ప్రపంచ సుస్థిరతపై భారత్‌కు నిబద్ధత ఉందని మోడీ స్పష్టం చేశారు. 2030 సంవత్సరం నాటికి జీరో కర్బన ఉద్గార లక్ష్యాన్ని పెట్టుకున్నా మని, ప్రతి సంవత్సరం ఐదు మిలియన్ మెట్రిక్ టన్నుల గ్రీన్ హైడ్రోజన్ ఉత్పత్తి చేయాలనే లక్ష్యాన్ని నిర్దేశించుకున్నా మన్నారు. పారిస్ జి20 ఒప్పంద లక్ష్యాలను చేరుకున్న తొలి దేశం భారతేనని, రానున్న రెండు దశాబ్దాలు భారత దేశానికి అత్యంత కీలకమని ఆయన తెలియజేశారు. 2లో

## జెఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

న్యూఢిల్లీ : దేశ వ్యాప్తంగా లక్షలాది మంది విద్యార్థులు ఉత్కంఠతో ఎదురుచూస్తోన్న జేఈఈ మెయిన్ ఫలితాలు వచ్చేశాయి. సోమవారం మధ్యాహ్నం ఫైనల్ కీ విడుదల చేసిన ఎన్‌టీఏ అధికారులు.. తాజాగా విద్యార్థులు సాధించిన పర్సంటైల్ స్కోరుతో ఫలితాలను విడుదల చేశారు. ఎన్ఐటీలు, ట్రిపుల్ ఐటీల్లో బీఈ/బీటెక్ కోర్సుల్లో ప్రవేశాలకు దేశ వ్యాప్తంగా జనవరి 22, 23, 24, 28, 29 తేదీల్లో పేపర్ -1 పరీక్షలు జరిగిన విషయం తెలిసిందే. 2

## కులగణనలో పాలొని వారు బీసీలపై ప్రేమనా..?

### ముందు కులగణనలో పాల్గొనండి

### కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావులకు పత్రాలను పంపిన మంత్రి పొన్నం ప్రభాకర్

కరీంనగర్ :

బీసీలపై ప్రేమ కురిపిస్తున్న బీఆర్ఎస్ నేతలు, మాజీ ముఖ్యమంత్రి, మంత్రులు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ముందుగా కులగణనలో పాల్గొనాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ సందర్భంగా కులగణన దరఖాస్తులను వారికి పంపారు. ఈ సందర్భంగా మంగళవారం కరీంనగర్‌లో మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. ముందు మీరు కులగణనలో పాల్గొని.. అప్పుడు మాట్లాడాలన్నారు. బలహీన వర్గాలకు న్యాయం జరగడం ఇష్టం లేదా అని ప్రశ్నించారు. బీజేపీ, బీఆరెస్‌కు బీసీల పట్ల చిత్తశుద్ధి ఉందా.. చేతగకపోతే నోరు మూసుకుని కూర్చోవాలన్నారు. కులగణనపై బీజేపీ కుట్ర చేస్తోందని.. సూచనలు, సలహాలు ఇస్తే తీసుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. మైనార్టీలను ఇప్పుడు కొత్తగా బీసీల్లో చేర్చలేదని.. మైనార్టీలు ఎప్పటి నుంచో 2లో




## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

### అధికారులతో సమీక్షించిన సిఎస్ శాంతికుమారి

**రాష్ట్రంలో ఇందిరమ్మ ఇళ్లకు ఉచిత ఇసుక సరఫరా, ఇసుక అక్రమాల నిరోధంపై సిఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీచేసిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా ప్రభుత్వం కార్యాచరణకు దిగింది. రాష్ట్రంలో ఇసుక లబ్ధిని సమీక్షించేందుకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, శాంతి కుమారి మంగళవారం తెలంగాణ సచివాలయంలో మైనింగ్ అధికారులతో సమావేశ మయ్యారు. అనంతరం భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, పెద్దపల్లి, మంచిర్యాల, కరీంనగర్ జిల్లాల కలెక్టర్లతో సి.ఎస్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు.**

హైదరాబాద్ : నిర్మాణంలో ఉన్న ఇళ్లకు సరిపడ ఇసుక అందుబాటులో ఉండేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఆమె కలెక్టర్లను ఆదేశించారు. రెవెన్యూ, పోలీసు శాఖల అధికారులతో బృందాలను ఏర్పాటు చేసి ఇసుక రీచ్‌లు, స్టాక్‌యార్డులను భౌతికంగా తనిఖీ చేయాలని కలెక్టర్లకు ఆమె సూచించారు. తనిఖీలు నిర్వహించే బృందాలలో ఖీఅక్ష, ఆ౼ాఖ స్థాయి అధికారి ఉండాలన్నారు. అధికారులు స్టాక్‌యార్డులు, ఇసుక రీచ్‌ల ప్రవేశ, నిష్క్రమణ పాయింట్‌లతో పాటు అక్కడ అందుబాటులో ఉన్న సౌకర్యాలను కూడా తనిఖీ చేయాలన్నారు. ౼ాష్ట్రంలోని ప్రధాన ఇసుక మార్కెట్లకు వెళ్లే రహదారులను గుర్తించాలని కలెక్టర్లను ఆదేశించారు. పోలీసు, రవాణా శాఖ అధికారులతో రోడ్డు పెట్రోలింగ్ లు నిర్వహించాలని, తనిఖీల కోసం సంబంధిత శాఖలతో జాయింట్ టీమ్‌ను ఏర్పాటు చేయాలని సీఎస్ సూచించారు. రీచ్‌లు, స్టాక్‌యార్డుల నుండి అనధికారికంగా ఇసుకను తరలించకుండా 24 గంటలు మిగతా 2లో

## ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి



### పనుల్లో పారదర్శకత పాటించండి.. ఫైళ్లు పెండింగ్‌లో ఉండకూడదు

### అధికారుల తీరుపై సీఎం చంద్రబాబు సీరియస్

అమరావతి :

ప్రభుత్వ కార్యాలయాల్లో ఈ-ఆఫీసులో ఫైళ్లు క్లియరెన్సులో వేగం పెరగాలని, ఫైళ్లు ఎక్కడికక్కడ క్లియర్ కాకుండా ఆగిపోతున్నాయనేదానిపైన కార్యదర్శులు, శాఖల విభాగాధిపతులు సమీక్ష చేసుకోవాలని సీఎం చంద్ర బాబు సూచించారు. ఆలస్యా నికి కారణాలు తెలుసు కుని వాటిని తొలగించి ఫైళ్లు త్వరితగతిన పరిష్కారం చేయా లన్నారు. ఫైళ్లలో ఆర్థిక, ఆర్థికేతర అనే రెండు రకాల ఫైళ్లుంటాయని, ఆర్థికేతర ఫైళ్ల పరిష్కారంలో ఫైళ్లు ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో ఉండకూడ దన్నారు. ఫైళ్లు ఆయా శాఖల్లోని బడ్జెట్ తదితర అంశాలను సమీక్షిం చుకుని ఫైళ్లను త్వరితగతిన సమీక్షించాలన్నారు. 2లో

# వేసవికి ముందే భానుడి భగభగలు

హైదరాబాద్ : కాగా, రానున్న రోజుల్లో ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. హైదరాబాద్ నగరంతో పాటుగా.. తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో రాబోయే మూడు నుండి 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని చెప్పారు. నగరంలోని కొన్ని ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 38 డిగ్రీల సెల్సియస్‌కు, ఇతర జిల్లాల్లో 40 డిగ్రీల సెల్సియస్‌కు పెరిగే అవకాశం ఉందన్నారు. రాబోయే రోజుల్లో తీవ్రమైన వేడి ప్రజల్ని ఉక్కిరిబిక్కిరి చేయటం ఖాయమని అంటున్నారు. తెలంగాణ వ్యాప్తంగా గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే 2-4 డిగ్రీల సెల్సియస్ మేర ఎక్కువగా నమోదవుతాయని భారత వాతావరణ శాఖ (ఐఎండీ - హైదరాబాద్) అంచనా వేసింది. సోమవారం హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రతలు 34 నుంచి 35 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యాయని చెప్పింది. ఇంకా ఈ ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. తూర్పు, ఉత్తర తెలంగాణ జిల్లాల్లో 38 డిగ్రీల నుండి 40 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతాయని.. హైదరాబాద్ నగరంలో 36 డిగ్రీల సెల్సియస్ నుండి 38 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతలు రికార్డవుతాయని అంటున్నారు. ఫిబ్రవరి 19 లేదా 20 వరకు కనీసం 5 రోజుల పాటు గరిష్ఠ ఉష్ణోగ్రతలు ఉంటాయన్నారు. ఆ తర్వాత ఉష్ణోగ్రతలు స్వల్పంగా తగ్గే అవకాశం ఉందని వెల్లడించారు. కాగా, ఫిబ్రవరిలోనే ఎండల తీవ్రత ఇలా ఉంటే ఇక రాబోయే రోజుల్లో పరిస్థితి దారుణంగా ఉంటుందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

## కుంభమేళాకు దక్షిణమధ్యరైల్వే పరిధిలో 140 ప్రత్యేక రైళ్లు

మరో 39 ప్రత్యేక రైళ్లు దక్షిణ మధ్యరైల్వే జోన్ మీదుగా వెళ్లాయని పేర్కొన్నారు. కుంభమేళాకు ఏర్పాటు చేసిన ప్రత్యేకరైళ్లన్నీ 149శాతం ఆక్యుపెన్సీతో నడుస్తున్నాయని వెల్లడించారు. ప్రయాణికులకు ఇబ్బందులు ఎదురవకుండా లక్నో, ప్రయాగరాజ్, న్యూఢిల్లీ డివిజన్ కార్యాలయాల నుంచి సీనియర్ రైల్వే ఉన్నతాధికారులు యాత్రికుల రద్దీని పర్యవేక్షిస్తున్నారని పేర్కొన్నారు. కాగా, ఆయా ప్రాంతాల్లో గంటల కొద్దీ ట్రాఫిక్‌జామ్ అవుతోందని, రైళ్లు ఎక్కడివక్కడ ఆగిపోయాయని సోషల్ మీడియాలో వస్తున్న ప్రచారం సరికాదని సీపీఆర్ఓ తెలిపారు. కుంభమేళాకు ప్రయాణికులు సజావుగా వెళ్లి వస్తున్నారని పేర్కొన్నారు.

## రోడ్డుప్రమాదంలో మృతుల సంఖ్య 8కి చేరిక

మరికొందరు యాత్రికులను స్థానికులు కాపాడి బయటకు తీశారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రమాద సమయంలో మినీ బస్సులో 14 మంది ఉన్నారు. క్షతగాత్రులను సిహోరా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదానికి గురైన వాహనం నంబరును గుర్తించారు. మినీ బస్సు రిజిస్ట్రేషన్ ఆధారంగా ప్రమాదానికి గురైన వారు ఏపీ వాసులు అయి ఉంటారని తొలుత పోలీసులు భావించారు. తర్వాత మృతదేహాల వద్ద దొరికిన ఆధారాలతో మృతులను నాచారం వాసులుగా గుర్తించినట్లు పోలీసులు వెల్లడించారు.

## మూడురెట్లు పెరిగిన శిలాజేతర ఇంధన వినియోగం

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ యాక్షన్ కమిటీ సమావేశానికి ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్, పిఎం మోడీ అధ్యక్షత వహిస్తున్నారు. ఫ్రాన్స్ పర్యటన అనంతరం మోడీ అమెరికాలో పర్యటించనున్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో మోడీ సమావేశం కానున్నారు.

## జెఈఈ మెయిన్ ఫలితాలు విడుదల

స్కోర్ కార్డు డౌన్‌లోడ్ చేసుకొనేందుకు అభ్యర్థులు తమ అప్లికేషన్ నంబర్, పాస్‌వర్డ్‌తో పాటు క్యాప్చా కోడ్ ఎంటర్ చేయాల్సి ఉంటుంది. జేఈఈ మెయిన్ పరీక్షలకు దేశ వ్యాప్తంగా 13,11,544 మంది రిజిస్టర్ చేసుకోగా.. 12,58,136మంది హాజరయ్యారు. ఈ ఫలితాల్లో 14మంది విద్యార్థులు 100 పర్సంటైల్ స్కోరుతో అదరగొట్టారు. వీరిలో ఏపీ నుంచి సాయి మనోజ్ఞ గుత్తికొండ, తెలంగాణ నుంచి బాని బ్రత ఉండటం విశేషం. జేఈఈ (మెయిన్) పేపర్ -2 (బీఆర్క్/బి ప్లానింగ్) ఫలితాలను తర్వాత ప్రకటించనున్నట్లు ఎన్టీఏ వెల్లడించింది. ఏప్రిల్ 1 నుంచి 8వ తేదీ వరకు జేఈఈ మెయిన్ రెండో విడత పరీక్షలు జరుగుతాయి. మొదటి విడత పరీక్షలో సాధించిన స్కోరుతో సంతృప్తి చెందని వారు రెండో విడత పరీక్షలు రాస్తుంటారు. ఈ రెండింటిలో ఉత్తమ స్కోరును పరిగణనలోకి తీసుకొని విద్యార్థులకు ర్యాంకులు కేటాయిస్తారు. ఆ తర్వాత సామాజిక వర్గాల వారీగా రిజర్వేషన్లకు అనుగుణంగా మొత్తం 2.50లక్షల మందిని జేఈఈ అడ్వాన్స్‌డ్ రాసేందుకు అర్హత కల్పిస్తారు. జేఈఈ అడ్వాన్స్‌డ్‌లో సత్తా చాటిన విద్యార్థులకు జోసా కౌన్సిలింగ్ ద్వారా ప్రతిష్ఠాత్మక ఐఐటీల్లో ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు కల్పిస్తారు.

## మాయమాటలతో బట్టలు కొనిస్తానని మోసం

### చిన్నారి కిడ్నాప్‌ను ఛేదించిన పోలీసులు

హైదరాబాద్ : బట్టలు కొనిస్తామని నమ్మించి ఓ తల్లి నుండి మూడు నెలల చిన్నారిని దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన హైదరాబాద్ కాచిగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బాధితుల ఫిర్యాదుతో కాచిగూడ పోలీసులు గంటల వ్యవధిలోనే కేసును ఛేదించారు. ఈ ఘటనపై ఈస్ట్ జోన్ డీసీపీ బాలస్వామి, అడిషనల్ డీసీపీ నరసయ్య చెప్పిన వివరాల ప్రకారం.. గౌలిగూడా ప్రాంతానికి చెందిన బోగ నర్సింగ్ రాజ్ పంజాగుట్ట లోని ఓ ప్రేవేట్ హాస్పిటల్ లో టెక్నీషియన్ గా పని చేస్తున్నాడు. అతనికి కార్వాన్ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగి రాఘవేంద్ర , ఉమావతి అనే మహిళతో పరిచయం ఉంది. ఉమావతి పని చేస్తున్న బట్టల షాపులో పని చేస్తున్న సంధ్యారాణి అనే మహిళకు పిల్లలు లేకపోవడంతో, తాను పెంచుకోడానికి పిల్లలు కావాలని ఉమావతిని కోరింది. ఉమావతి ఈ విషయాన్ని నర్సింగ్ రాజ్ , రాఘవేంద్ర లకు తెలిపింది. వారు తమకు తెలిసిన వాళ్ళు పిల్లలను దత్తతకు ఇస్తారని , వారికి లక్షన్నర డబ్బులు ఇవ్వాలని సంధ్యారాణికి తెలిపారు. దానికి అంగీకరించిన సంధ్యారాణి తొలివిడతగా లక్ష రూపాయలు చెల్లించింది. డబ్బులు చెల్లించి ఆరు నెలలు గడుస్తున్నా ఇచ్చిన మాట నిలబెట్టుకోకపోవడంతో సంధ్యారాణి వారిపై ఒత్తిడి చేసింది. దీనితో ఎవరినైనా కిడ్నప్ చేసి , ఆమెకు చిన్నారిని అందించాలని ఎ÷-లాన్ వేశారు. చాదర్ ఘాట్ చౌరస్తా లో మూడు నెలల మగ శిశువు తో భిక్షాటన చేసున్న వరలక్ష్మి అనే మహిళ ను నర్సింగ్ రాజ్ కొత్త బట్టలు ఇప్పిస్తానని మాటల్లో పెట్టాడు. తన వెంట కాచిగూడ డీ-మార్ట్ కు తీసుకెళ్లాడు. వరలక్ష్మి బట్టలు చూస్తుండగా చిన్నారిని నర్సింగ్ రాజ్ అక్కడి నుండి తీసుకొని పరారయ్యాడు. దీనితో తల్లి వరలక్ష్మి కాచిగూడ పోలీసులకు సోమవారం సాయంత్రం ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకున్న పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా కేసును ఛేదించారు. నర్సింగ్ రాజ్ చిన్నారిని ఆటో లో కార్వాన్ కు తీసుకెళ్లినట్లు గుర్తించారు. వెంటనే అక్కడికి చేరుకుని నర్సింగ్ రాజ్ , రాఘవేంద్రలను అదుపులోకి తీసుకన్నారు. చిన్నారిని తల్లి చెంతకు చేర్చారు. ఇద్దరిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించామని , ఉమావతి పరారీలో ఉన్నట్లు డీసీపీ తెలిపారు. ఐదు గంటల్లో కేసును ఛేదించిన ఇన్ స్పెక్టర్ చంద్ర కుమార్, ఎస్సైలు సుభాష్, రవి కుమార్, ఇతర సిబ్బందిని డీసీపీ అభినందించారు.

## ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు

### పార్లమెంటులో వైకాపా అవినతిని ప్రస్తావించాం

### టీడీపీ ఎంపీ సానా సతీష్ సంచలన వ్యాఖ్యలు

న్యూఢిల్లీ : ఢిల్లీ లిక్కర్ స్కాం 2 వేల కోట్లు అయితే ఏపీ లిక్కర్ స్కాం 20 వేల కోట్లు అని టీడీపీ ఎంపీ సానా సతీష్ సంచలన వ్యాఖ్యలు చేశారు. దీనిపై సీబీఐ విచారణ జరిపించాలని కోరినట్లు తెలిపారు. విచారణలో అన్ని తేలుతాయని అన్నారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్ రెడ్డి అక్రమాలపై పార్లమెంట్‌లో ప్రస్తావించినట్లు టీడీపీ ఎంపీ సానా సతీష్ తెలిపారు. వారు చేసిన అటవీ భూముల అక్రమాలు, అక్రమ మైనింగ్, లిక్కర్ స్కాంకు సంబంధించిన అంశాలను పార్లమెంట్‌లో చెప్పానన్నారు. స్టీల్ ఎ÷-లాంట్ అంశంపై ఏనాడు వైసీపీ నేతలు మాట్లాడలేదని, 7 నెలల్లో రాష్టానికి ఎన్నో నిధులు తీసుకొచ్చామని, స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ జరగడం లేదని స్టీల్ కేంద్ర మంత్రి స్పష్టం చేశారన్నారు. ఈ క్రమంలోనే పోలవరంపై వైసీపీకి ఎంత చిత్తశుద్ధి ఉందో ప్రజలకు తెలుసని ఎద్దేవా చేశారు. తమ ప్రభుత్వం పోలవరం మొదటి ఫేస్‌లో 41 మీటర్లు నిర్మాణం చేస్తున్నట్లు పేర్కొన్నారు.వైసీపీ నేతలు కేసుల నుంచి తప్పించుకోవడం కోసం ఇవ్వన్నీ మాట్లాడుతున్నారని, వైసీపీ ఎంపీలు తమ వెంట నడవాల్సిన అవసరం లేదని సూచించారు. మిథున్ రెడ్డి, ఇతరులు నేరం రుజవైతే శిక్ష అనుభవించాల్సిందేనని, రాజకీయ కక్ష సాధింపుకు దిగితే ఇప్పటికే అరెస్టు అయ్యేవారని చెప్పుకొచ్చారు.

## ఆఫీసుల్లో ఫైళ్ల క్లియరెన్స్‌లో వేగం పెంచాలి

కొన్ని శాఖల్లో కొంతమంది అధికారులు తమ వద్ద ఫైళ్లను ఆరు నెలలు, ఏడాది వరకు ఉంచుకుంటున్నారని, ఇది సరైన పద్ధతి కాదన్నారు. కొన్ని ప్రభుత్వ శాఖల్లో సగటున మూడు రోజుల్లోనే ఫైళ్లు క్లియరెన్సు అవుతున్నాయని, మరికొన్ని శాఖల్లో ఫైళ్లు ఆలస్య అవుతున్నాయని ఆర్టీజీఎస్ సీఈవో దినేష్ కుమార్ వివరణ ఇచ్చారు. కాగా గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్థిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. యాక్ట్ 1/70 మార్చే ఆలోచన ప్రభుత్వానికి లేదని, 1/70 యాక్ట్‌ను పరిరక్షిస్తామని, ఆదివాసి చట్టాలను అమలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, గిరిజనులు ఆందోళన చెందవద్దని గిరిజన సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి అన్నారు. వైఎస్సార్‌సీపీ నేతలు విషప్రచారం చేస్తూ.. అసత్యాలు చెప్తే కఠిన చర్యలు తప్పవని మంత్రి హెచ్చరించారు. గిరిజనులకు మెరుగైన సంక్షేమం అందిస్తూ వారి జీవన ప్రమాణాలు మెరుగు పరిచే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. 5 ఏళ్ల వైఎస్సార్‌సీపీ పాలనలో జగన్ గిరిజనుల జీవితాలతో ఆడుకున్నారని, అటవీ ప్రాంతాలను గంజాయికి అడ్డాగా మార్చిన వైఎస్సార్‌సీపీ నేతలు గిరిజనుల ఉపాధికి గండి కొట్టారని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం రాష్ట్రాన్ని గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్‌గా మార్చటంతో పాటు గిరిజనులకు మెరుగైన ఉపాధి అవకాశాలు అందేలా చర్యలు తీసుకుంటోందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి తెలిపారు.

## రక్షణరంగంలో స్వావలంబనతో పాటు..ఎగుమతులు

### ఆత్మనిర్భర భారత్‌తో సవాళ్లను అధిగిమిస్తున్న రక్షణశాఖ

బెంగళూరు : కేంద్ర ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా రక్షణరంగ ఉత్పత్తుల్లో భారత్ దూసుకుపోతోంది. మన దేశంలో కొత్త పరికరాల తయారీయే కాకుండా ప్రపంచం కోసం తయారుచేయాలనే పిలుపును అందిపుచ్చుకున్న రక్షణరంగం- అత్యాధునిక సామర్థ్యాలతో భావి సవాళ్లను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉంది. కర్ణాటకలో యలహంకలోని వైమానిక కేంద్రంలో జరుగుతోన్న 15వ ఏరో ఇండియా ప్రదర్శన వీటన్నింటికీ వేదికగా నిలిచింది. 2047 వైపు పురోగమిస్తోన్న భారత్.. వైమానిక రంగంలో స్వావలంబన, సాంకేతికంగా అధునాతన శక్తిగా ఆవిర్భవించేందుకు కట్టుబడి ఉంది. ఇంటిలిజెన్స్, నిఘా, లాజిస్టిక్స్‌లో మన సామర్థ్యాలను మెరుగుపరుచుకోవడంతో మిలిటరీ ఆపరేషన్‌లలో కీలకపాత్ర పోషించడానికి వీలు కలగనుంది. అలాగే తర్వాత తరం యుద్ధ హెలికాప్టర్లు, ఏఐ ఆధారిత డ్రోన్లను అభివృద్ధి చేయడం వల్ల మన సామర్థ్యం మరింత మెరుగుపడనుంది. ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్ నారీశక్తికి అత్యంత ప్రాధాన్యం ఇస్తోంది. పలు కీలక పోస్టుల్లోకి మహిళా అధికారులను తీసుకుంటోంది. దీంతో స్త్రీ, పురుషులు అనే తేడా లేకుండా మిలిటరీ ఆపరేషన్లలో నారీమణులు కీలకంగా వ్యవహరించేందుకు దోహదం చేయనుంది. ఆ దిశగా 2022లో మిలిటరీ పైలట్లుగా చేరిన వారిలో మేజర్ అభిలాషా బారక్.. ప్రతిష్ఠాత్మక సిల్వర్ చీతా ట్రోఫీని దక్కించుకున్నారు. కంబాట్ ఆర్మీ ఏవియేషన్ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణలో భాగంగా అద్భుతమైన ప్రతిభ చూపినవారికి దీనిని అందిస్తారు. ప్రస్తుతం ఆర్మీ ఏవియేషన్ కార్ప్స్‌లో 13 మంది మహిళలు ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ విభాగంలో విధులు నిర్వర్తిస్తున్నారు. రిమోట్లీ పైలటెడ్ ఎయిర్‌క్రాఫ్ట్ సిస్టమ్స్ ఆపరేషన్లలో 8 మంది, వివిధ ఆర్మీ ఏవియేషన్ స్క్వాడ్రన్‌లలో 9 మంది విధులు నిర్వర్తిస్తున్నారు. అలాగే యుద్ధరంగంలోనూ వారిని మోహరిస్తున్నారు. వారి సామర్థ్యాన్ని గుర్తించిన భారత సైన్యం.. మహిళా అధికారులకు సాధికారత కల్పించడానికి కట్టుబడి ఉంది.

## రైతుల కోసం ఎంతటి పోరాటాలైనా సిద్ధం

### మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

సిద్దిపేట : రైతుల కోసం ఎంతటి పోరాటాలు చేయటానికైనా సిద్ధంగా ఉన్నామని మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు అన్నారు. రైతుల సమస్యలు పరిష్కరించడంలో రేవంత్ ప్రభుత్వం విఫలమైందని హరీష్‌రావు ఆరోపించారు. రేవంత్ ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణితో రైతులు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. రైతుల కోసం తాము నిరంతర పోరాటం కొనసాగిస్తామని, రైతుల పక్షాన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తామని స్పష్టం చేశారు. మంగళవారం సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం సలేంద్రి గ్రామంలో రంగనాయక సాగర్ కాలువను పరిశీలించారు. కాలువలో ప్రవహిస్తున్న గోదావరి జలాలను చూసి సంతోషించారు. రైతులకు సాగునీరు అందడంపై హర్షం వ్యక్తం చేస్తూ, కాలువ పక్కన ఆగి సెల్ఫీ దిగారు. అనంతరం స్థానిక రైతులతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మెట్టుపల్లి గ్రామంలోని పొద్దుతిరుగుడు (సన్‌ఫ్లవర్) తోటలను సందర్శించి, అక్కడి రైతులతో ముఖాముఖిలో చర్చించారు. రైతులు మార్కెటింగ్ సమస్యలను, పంటకు సరైన ధరలేకపోవడం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులను వివరించగా, తక్షణమే ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోవాలని హరీష్‌రావు డిమాండ్ చేశారు. సన్‌ఫ్లవర్ పంటకు తగిన మద్దతు ధర కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని హరీష్‌రావు స్పష్టం చేశారు. ప్రభుత్వం వెంటనే ప్రత్యేక కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి, రైతులకు గిట్టుబాటు ధర అందించాలని అన్నారు. రైతుల అవగాహన కోసం పంట వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరిచి, మార్కెట్ పరిస్థితుల గురించి ముందస్తు సమాచారం అందించాలని ప్రభుత్వాన్ని కోరారు. సాగునీరు అందించడానికి బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ నిర్మించడం వల్లే ఇప్పుడు పంట పొలాలకు గోదావరి జలాలు అందుతున్నాయని చెప్పారు. నిత్యం నీటి కొరతతో తిప్పలు పడే ఈ ప్రాంతాలు సాగునీటి సౌకర్యంతో పచ్చగా మారాయని, ఇది కేసీఆర్ దూరదృష్టితోనే సాధ్యమైందని హరీష్‌రావు గుర్తు చేశారు.

## కులగణనలో పాల్గొని వారు బీసీలపై ప్రేమనా..?

బీసీల్లో ఉన్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. కేంద్రమంత్రి బండి సంజయ్‌కు దమ్ముంటే కేంద్రంతో దేశ వ్యాప్తంగా కుల సర్వే చేయాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్‌ను అధ్యక్ష పదవి నుంచి తొలగిస్తే.. బీసీ సమాజం బాధపడిందని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట కవిత లిక్కర్ నినాదం అయి పోయిందని, ఇప్పుడు బీసీ నినాదం ఎత్తుకున్నారని అన్నారు. కవితకు అప్పుడప్పుడు జాగృతి గుర్తుకు వస్తుందని, ఏమీ లేకపోతే బతుకమ్మ నినాదం ఎత్తుకుంటారని, ఆమె ఒక ఆడబిడ్డ.. ఆమెను విమర్శించాలని తమకు లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు.

## రాష్ట్రంలో ఇసుక అందుబాటులో ఉండేలా చూడాలి

నిఘా ఏర్పాటు చేయాలన్నారు. ఇసుక అక్రమ రవాణాకు ఏమాత్రం అవకాశం లేకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని అన్నారు. డిజిపి జితేందర్, ఇంటెలిజెన్స్ డిజి బి.శివధర్ రెడ్డి, ఎడిజిపి మహేష్ భగవత్, గనుల శాఖ ముఖ్య కార్యదర్శి ఎన్.శ్రీధర్, రవాణా శాఖ కమిషనర్ సురేంద్ర మోహన్, హైడ్రా కమిషనర్ ఎ.వి.రంగనాథ్, డిఎంజి శశాంక, టిజిఎండిసి ఎండి సుశీల్ కుమార్ ఇతర అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.

## పాతబస్తీలో మెట్రో విస్తరణ ఆపాలి

### పురాతన కట్టడాలకు ప్రమాదమంటూ వ్యాజ్యం

### 17కు విచారణ వాయిదా వేసిన హైకోర్టు

హైదరాబాద్ : మెట్రో రైలు విస్తరణపై తెలంగాణ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. పాతబస్తీలో మెట్రో విస్తరణ వల్ల పురాతన కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. ఏపీడబ్ల్యూఎఫ్ ఈ పిటిషన్‌ను దాఖలు చేసింది. తెలంగాణ సీఎస్, పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి, మెట్రో రైలు ఎండీ, వక్ఫ్ బోర్డు సీఈవోను పిటిషనర్ ప్రతివాదులుగా చేర్చారు. పాతబస్తీలో మెట్రో నిర్మాణంపై ఏపీడబ్ల్యూఎఫ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. పలు చారిత్రక కట్టడాలను పరిగణనలోకి తీసుకోకుండా నిర్మాణాలు చేపడుతున్నారని పిటిషన్‌లో పేర్కొంది. తెలంగాణ హెరిటేజ్ యాక్ట్-2017 ప్రకారం చారిత్రక కట్టడాలను పరిరక్షించాల్సి ఉందని.. పాతబస్తీలో మెట్రోమార్గం సమీపాన చార్మినార్, ఫలక్‌నుమా ప్యాలెస్, పురాణాహవేలీ, మొఘల్‌పుర సమాధుల వంటి చారిత్రక కట్టడాలు ఉన్నాయని వివరించింది. మెట్రోరైలు నిర్మాణం వల్ల ఆ కట్టడాలు దెబ్బతినే ప్రమాదం ఉందని పేర్కొంది. మెట్రో డిజైన్‌ను హైకోర్టు లేదా నిపుణుల బృందం ఆమోదించిన తర్వాత ముందుకు వెళ్లాలని కోరింది. అప్పటి వరకు మెట్రో నిర్మాణ పనులు నిలిపివేయాలని హైకోర్టుకు ఏపీడబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి చేసింది. దీనిపై తదుపరి విచారణను హైకోర్టు 17వ తేదీకి వాయిదా వేసింది.

## రాహుల్ వరంగల్ పర్యటన రద్దు

హైదరాబాద్ : కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ వరంగల్ పర్యటన రద్దయింది. మంగళవారం సాయంత్రం ఆయన హైదరాబాద్ వచ్చి.. ఆ తర్వాత వరంగల్ వెళ్లనున్నట్లు పార్టీ వర్గాలు తొలుత తెలిపాయి. వరంగల్‌లో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలతో ఆయన సమావేశం కానున్నట్లు వెల్లడించాయి. అయితే పార్లమెంట్ సమావేశాల కారణంగా రాహుల్‌గాంధీ తన పర్యటనను తాజాగా రద్దు చేసుకున్నట్లు సమాచారం. వరంగల్ పర్యటన రద్దుతో కాంగ్రెస్ శ్రేణులు కొంత నిరుత్సాహం చెందారు.

## ఎపి ప్రయోజనాలు తాకట్టు పెడుతున్న టిడిపి

### పోలవరం, విశాఖ స్టీల్ తదితర అంశాలపై స్పష్టత ఏది

### కలసి ఎపి కోసం పోరాడకుండా మోకాడ్డం ఏమిటి

### తమిళనాడు, కర్నాటక తరహాలో కలిసి పోరాడుదాం

### టిడిపి తీరుపై మండిపడ్డ వైకాపా ఎంపిలు

న్యూఢిల్లీ : పోలవరం ఏపీకి జీవనాడి అని,పోలవరం ఎత్తు తగ్గించడం వల్ల స్టోరేజ్ కెపాసిటీ తగ్గిపోతుంని వైఎస్సార్‌సీపీ పార్లమెంటరీ పార్టీ నేత వైవీ సుబ్బారెడ్డి అన్నారు. ఎంపీలు మిథున్‌రెడ్డి, వైఎస్ అవినాష్‌రెడ్డి, పిల్లి సుభాష్‌చంద్రబోస్, గురుమూర్తి, గొల్ల బాబూరావు, మేడ రఘునాథ్‌రెడ్డితో కలిసి వైవీ సుబ్బారెడ్డి మంగళవారం మీడియాతో మాట్లాడారు. '150 టీఎంసీల సామర్థ్యం 115 టీఎంసీలకు పడిపోతుంది.ఈ అంశంపై కేంద్ర ప్రభుత్వంపైన దృష్టికి తీసుకెళ్లి పోరాటం చేస్తాం. విశాఖ స్టీల్ ప్లాంట్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వడం లేదు.ఉద్యోగస్తులందరికీ వెంటనే జీతాలు చెల్లించాలి. స్టీల్ ప్లాంట్‌కు ఎ÷-లాంటుకు అవసరమైన గనులు కేటాయించాలి. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ చేయడం లేదని కేంద్ర ప్రభుత్వం ప్రకటించాలన్నారు. రాష్ట్ర ప్రయోజనాలపై టీడీపీ ఎంపీలు మాట్లాడాలి. వ్యక్తిగతంగా మా పైన, మా పార్టీ అధ్యక్షుడిపైన మాట్లాడడం మానుకోవాలని సూచించారు. మిర్చి రైతులకు మద్దతు ధర లేకుండా పోయింది. మిర్చి రైతులు నానా కష్టాలు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధర ఇవ్వడం లేదు. వైఎస్ జగన్ హయాంలో మేము మార్కెట్ జోక్యం ద్వారా రైతులను ఆదుకున్నాం అని వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. పోలవరం ఎత్తు తగ్గిస్తే బనకచర్లకు నీళ్లు సాధ్యం కాదని మిథున్‌రెడ్డి అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు రూ. 60 వేల కోట్ల ఖర్చు అవుతుందని, కానీ కేవలం రూ. 30,000 కోట్లతో ముగించాలని చూస్తున్నారని ఆరోపించారు. ఏపీ విభజన చట్టం ప్రకారం పోలవరం 45 మీటర్ల ఎత్తు ఉండాలన్నారు. రాష్ట్రం నష్టపోతుంటే, టీడీపీ ఎంపీలు చూస్తూ కూర్చుంటున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో మెడికల్ సీట్లను సరెండర్ చేసేలా చంద్రబాబు ప్రభుత్వం పని చేస్తోందని అన్నారు. వ్యక్తిగత ఆరోపణలకు పార్లమెంటును వేదికగా మార్చుకోవద్దని హితవు పలికారు. మద్యం విషయంలో తనపై సీఎం రమేష్ చేసిన ఆరోపణల్లో నిజం లేదని వైఎస్సార్సీపీ ఎంపీ మిథున్‌రెడ్డి మంగళవారం లోక్‌సభలో అన్నారు. సీఎం రమేష్‌కు కాంట్రాక్టులు కావాలంటే చంద్రబాబు దగ్గరికి వెళ్లి మాట్లాడుకోవాలని చురకంటించారు. మార్గదర్శి కుంభకోణాన్ని బయటపెట్టినందుకే తమపై సీఎం రమేష్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. మార్గదర్శి కుంభకోణం అతిపెద్ద స్కామ్ అని, ఈ స్కామ్‌పై విచారణ జరగాల్సిందేనని మిథున్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఏపీపై కేంద్రం చిన్నచూపు చూస్తోందని మరో పిల్లి సుభాష్‌చంద్రబోస్ అన్నారు. బీహార్‌కు ఇచ్చిన ప్రాధాన్యత ఏపీకి ఇవ్వడం లేదని, టీడీపీ ఎంపీలు రాజకీయ ద్వేషంతో చేసే వ్యక్తిగత విమర్శల వల్ల ఉపయోగం లేదని గుర్తించాలన్నారు. పార్లమెంటును రాష్ట్ర ప్రయోజనాల కాపాడేందుకు సద్వినియోగం చేసుకోవాలని, కానీ టీడీపీ ఎంపీలు పార్లమెంటును దుర్వినియోగం చేస్తున్నారరని అన్నారు. మేము మాట్లాడుతుంటే అడ్డుకోవడం మంచి సంప్రదాయం కాదు పోలవరం ఎత్తు తగ్గింపు రైల్వే జోను ఇతర అంశాలపై ఐక్యంగా పోరాడుదాం అన్నారు. ఏపీలో వ్యవసాయం సంక్షోభంలో పడింది. రైతులను ఆదుకోవాలని మేము అడుగుతుంటే టీడీపీ వారు సభలో అడ్డుకుంటున్నారు. రైతులను గతంలో వైఎస్ జగన్ ప్రభుత్వం ఆదుకుంది. ఏపీకి ప్రత్యేక హోదాపై చంద్రబాబు రాజీ పడ్డారని వైఎస్ అవినాష్‌రెడ్డి అన్నారు. విభజన సమయంలో ఏపీకి ఇచ్చిన వాగ్దానాన్ని అమలు చేయించడం చంద్రబాబు రాజీ పడ్డారని ఆరోపించారు. 25 వేలకోట్ల అప్పు కోసం ప్రత్యేక హోదాను వదిలేశారని అన్నారు. పోలవరం ఎత్తును కుదిస్తే రాష్ట్ర ప్రభుత్వం దానికి అంగీకరించింది. రూ. 57 వేలకోట్లకు గాను 30 వేలకోట్ల రూపాయలకు పోలవరాన్ని పరిమితం చేశారు.27 వేల కోట్ల గ్రాంట్ వదిలేశారు ఫలితంగా అమరావతికి 15000 కోట్ల అప్పు సాధించారని అన్నారు. కడపలో స్టీల్ ప్లాంట్ కోసం జిందాల్‌ను తీసుకొస్తే చంద్రబాబు తప్పుడు కేసులు పెట్టించారు. దాని ఫలితంగా ఆయన మహారాష్ట్రకు వెళ్లిపోయి మూడు వేల కోట్ల రూపాయల పెట్టుబడులకు ఒప్పందాలు చేసుకున్నారని అన్నారు.చంద్రబాబు చర్యల వల్ల యువత రైతులు నష్టపోయారు. 9 నెలల్లో లక్ష కోట్లకు పైగా అప్పులు చేశారు ఏ వ్యక్తిగత అవసరాల కోసం చంద్రబాబు రాజీపడుతున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం శిఖండి రాజకీయాలను మానుకోవాలని గురుమూర్తి అన్నారు. తిరుపతి డిప్యూటీ మేయర్ ఎన్నికల్లో నాపై దాడికి పాల్పడ్డారు. ప్రజాస్వామ్యాన్ని నడిరోడ్డులో ఖూనీ చేశారూ ఒక్కరే సభ్యులు ఉన్న టీడీపీ అప్రజాస్వామికంగా వ్యవహరించింది . పార్లమెంట్‌లో రాష్ట్రం పరువు తీయొద్దు శిఖండి తరహా రాజకీయాలకు పాల్పడవద్దన్నారు. సంపద సృష్టిస్తానని హామీ ఇచ్చి అప్పులు చేస్తున్నారని గొల్లబాబూరావు అన్నారు. సూపర్ సిక్స్ పేరుతో జనం చెవులలో ఊదరగొట్టారు. ఒక్క హామీ కూడా అమలు చేయక ప్రజలను మోసం చేస్తున్నారు. చంద్రబాబు వల్ల మోసపోయామని జనం అంటున్నారు. వైఎస్ జగన్ మాటిస్తే వెనక్కి పోరు. రాష్ట్ర ప్రయోజనాలపై మేము టీడీపీతో కలిసి వస్తాం. తమిళనాడు కర్ణాటక ఎంపీల తరహాలో రాష్ట్ర ప్రయోజనాలను కాపాడాలని అన్నారు. ఏపీకి న్యాయం జరగాలనే మా పోరాటం అని మేడ రఘునాథ్‌రెడ్డి అన్నారు. తిరుపతి ఐఐటీకి అదనపు నిధులు కావాలి. తిరుపతిని నూతన రైల్వే డివిజన్ చేయాలని సభలో కోరారు.

# కష్టకాలంలో పార్టీకి అండగా ఉన్న వాళ్ళకే ప్రాధాన్యత

## • మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు



**లక్షెట్టిపేట్ ఫిబ్రవరి 11 (ది క్రైమ్ న్యూస్):** కష్టకాలంలో పార్టీ కి అండగా ఉన్న వాళ్ళకే ప్రాధాన్యత అని మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు తెలిపారు. మంగళవారం మున్సిపాలిటీ లోని కే.ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా నడిపెల్లి దివాకర్ రావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే దివాకర్ రావు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ నాయకుల పైన ఎన్ని అక్రమ కేసులు పెట్టిన బయపడేదే లేదన్నారు. పార్టీలో ఉన్న ఒక్కో కార్యకర్త వంద మంది కార్యకర్తలతో సమానం అని అన్నారు. రాబోయే స్థానిక సంస్థలలో కష్టకాలంలో పార్టీ కి అండగా ఉన్న వాళ్ళకే ప్రాధాన్యత, అవకాశాలు ఉంటాయని తెలిపారు. ఓడిన గెలిచిన నాయకులంతా ప్రజలకు అందుబాటులో ఉండాలని, ప్రజా సమస్యల పై పోరాడాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైన సందర్భంలో వారి వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తెలిపారు. రాబోయే రోజులన్నీ బిఆర్ఎస్ అద్భుతంగా అధికారంలోకి వస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో నడిపెల్లి విజిత్ రావు, మాజీ మున్సిపల్ చైర్మన్ నల్మస్ కాంతయ్య, వైస్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు చుంచు చిన్నయ్య, మాజీ డీసీఎంఎస్ చైర్మన్ కేతిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాదం శ్రీనివాస్, అంకతి గంగాధర్, మైనార్టీ నాయకులు చాంద్, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ఉప సర్పంచులు, మాజీ ఎంపీపీలు, మాజీ వైస్ ఎంపీపీలు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

# విద్యార్థులకు అండ ఏఐఎస్ఎఫ్ జెండా

## • హైదరాబాదులో అట్టహాసంగా ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలు
## • ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం



**గోదావరిఖని (ది క్రైమ్ న్యూస్):** హైదరాబాద్ రాజధానిలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ జాతీయ సమితి సమావేశాలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి రేణుకుంట్ల ప్రీతం మాట్లాడుతూ విద్యారంగ సమస్యలు భవిష్యత్ కార్యాచరణ పలు సమస్యలపై ఈ సమావేశంలో చర్చలు జరుగుతాయని కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకువస్తున్న జాతీయ నూతన విద్యా విధానం, దేశ విద్యా వ్యవస్థకు గోడ్డలి పెట్టు అని దీనిపై విద్యార్థులు సంఘటితమై పెద్ద ఎత్తున ఉద్యమించాలని ఆయన అన్నారు. విద్య కేంద్రీకరణ, విద్య వ్యాపారి కరణ, విద్య కార్పొరేటికరణ, విద్య కాషాయకరణతో పాటు యూనివర్సిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బతీస్తూ వీటిని మూడు నాలుగు రకాలుగా విభజించి కుట్ర పడుతున్నారని, ఇందుకు ఇటీవల విడుదల చేసిన యుజిసి ప్రతిపాదనలే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. అంతే కాకుండా కేంద్రీయ విశ్వవిద్యాలయాలలో ఆర్ఎస్ఎస్ నేపథ్యం ఉన్నవారినే నియమిస్తున్నారని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యా రంగానికి కనీసం 10 శాతం జిడిపిలో ఆరు శాతం నిధులు కేటాయించకుండా ఎలా ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షిస్తారని ప్రశ్నించారు. నూతన జాతీయ విద్యా విధానంలో ఎక్కడ కూడా ఉచిత విద్య అనే పదాన్ని కూడా పొందపరచక పోవడంతో పేదవారికి ఉచిత విద్య లేనట్టేనని తేటతెల్లాం అయిపోయిందని పేర్కొన్నారు. పాఠ్యపుస్తకాలలో ప్రజాస్వామ్యం, సెక్యులర్, పదాలను డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించి దాని స్థానంలో బ్రిటిష్ ముష్కరులకు తొత్తుగా వ్యవహరించిన ఆర్ఎస్ఎస్ వీరసవర్కర్, మొదలగు వారి జీవిత చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చడం లో అంతర్యం ఏమిటో మేధావులు విద్యావంతులు అర్థం చేసుకోవాలని, దేశ చరిత్రను తెలంగాణ సాయుధ పోరాట వాస్తవాలను వక్రీకరించడంలో బీజేపీ ముందుందన్నారు .యావత్ విద్యార్థులు ఈ కుట్రను పసిగట్టి విద్యారంగ సమస్యలపై కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కుట్రలను ఎప్పటికప్పుడు పసిగట్టి తిప్పికొట్టాలని ఆయన పిలుపునిచ్చారు. పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ బకాయిలు 7850 కోట్లు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నా వాటిని వెంటనే విడుదల చేయాలని లేని పక్షంలో ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# ఏటిసి సెంటర్ నిర్మాణాన్ని మార్చి వరకు పూర్తి చేయాలి

## • లేబర్, ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్
## • ఐటిఐ ప్రాంగణంలో ఏటీసీ సెంటర్ నిర్మాణ పనులను పరిశీలించిన ప్రిన్సిపల్ సెక్రెటరీ





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి ఐటిఐ సెంటర్ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను మార్చి 1,2025 నాటికి పూర్తి చేయాలని లేబర్, ఎంప్లాయిమెంట్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ అన్నారు. మంగళవారం లేబర్, ఎంప్లాయి మెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్, జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి పెద్దపల్లి ఐటిఐ ప్రాంగణంలో జరుగుతున్న ఏటిసి భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా లేబర్ ,ఎంప్లాయిమెంట్ ప్రిన్సిపల్ సెక్రెటరీ సంజయ్ కుమార్ మాట్లాడుతూ 6 ట్రేడ్ లతో యువతకు ఉపాధి శిక్షణ అందించేందుకు ఐటిఐ ప్రాంగణంలో నిర్మిస్తున్న ఏటిసి ( అడ్వాన్స్ టెక్నాలజీ సెంటర్) భవన నిర్మాణ పనులను మార్చి 1,2025 నాటికి పూర్తి చేయాలని, నిర్మాణ పనులు పూర్తి చేసిన తర్వాత పరికరాలను అమర్చేందుకు చర్యలు తీసుకొవాలని ప్రిన్సిపల్ సెక్రెటరీ తెలిపారు. 6 ట్రేడ్ కోర్సులకు సంబంధించి పరికరాలు ఐటిఐ కు చేరుకున్నాయని, భవన నిర్మాణం పూర్తయి అందుబాటులోకి వస్తే సంబంధిత పరికరాలను ఇన్ స్టాల్ చేసి యువతకు శిక్షణ తరగతులు ప్రారంభించవచ్చని అన్నారు. భవన నిర్మాణ పనులను నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. పెద్దపల్లి ఐటిఐ కేంద్రం విద్యార్థులతో ఆయన ముచ్చటించారు. ఐటిఐ సెంటర్ కు ఉన్న విద్యుత్ బకాయిలు 15 లక్షల 80 వేల రూపాయలను త్వరలో మంజూరు చేస్తామని అన్నారు. ఐటిఐ సెంటర్ ప్రహరీ కూడా మరమ్మత్తులకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. అనంతరం ఎటిసి సెంటర్ ప్రాంగణంలో కలెక్టర్ తో కలిసి ప్రిన్సిపల్ సెక్రెటరీ మొక్కలు నాటారు. ఈ పర్యటనలో ప్రిన్సిపాల్ సెక్రటరీ వెంట ఐటిఐ ప్రిన్సిపాల్ బుచ్చిరెడ్డి వెంకటరెడ్డి, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ ఇంటర్ నేషనల్ జిల్లా జాయింట్ సెక్రటరీగా రాచకట్ల నరసింహస్వామి



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** వాకర్స్ ఇంటర్ నేషనల్-303 కేబినెట్ జిల్లా జాయింట్ సెక్రటరీగా పెద్దపల్లికి చెందిన రాచకట్ల నరసింహస్వామిని నియమించినట్లు వాకర్స్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు ఎం.భారతి ప్రకటించారు.హన్మకొండ లోని టిటిడి కళ్యాణ మండపంలో నిర్వహించి కార్యక్రమంలో రాష్ట్రంలోని 19 జిల్లాలకు జాయింట్ సక్రటరీలను నియమించినట్లు ఆమె వెల్లడించారు. 19 మంది నూతన జాయింట్ సెక్రటరీ లచే వాకర్స్ అధ్యక్షురాలు ఎం.భారతి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ చీఫ్ కో ఆర్డినేటర్స్ దేశిని లక్ష్మీనారాయణ,తటక కుమార్ స్వామి,కూరాకుల భారతి,వాకర్ ఇంటర్నేషనల్-303 వరంగల్ గవర్నర్, వాకర్స్ ఇంటర్నేషనల్ -303,19 జిల్లాల పరిధిలోని వాకర్స్ సంఘాల కార్యవర్గ ప్రతినిధులు, వాకర్స్ సభ్యులు పాల్గొన్నారు. జిల్లా జాయింట్ సెక్రటరీగా రాచకట్ల నరసింహస్వామి నియామకం పట్ల పెద్దపల్లి వాకర్స్ కార్యవర్గ ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ నరసింహస్వామికి అభినందలు తెలియజేశారు.

# నూతన డైరెక్టర్లకు సన్మానం





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** సింగరేణి సంస్థలో నూతనంగా ఎన్నికైన ఇద్దరు డైరెక్టర్లకు తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి సెంట్రల్ కమిటీ నాయకులతో కలిసి హైదరాబాదులోని సింగరేణి భవన్ ప్రధాన కార్యాలయంలో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. డైరెక్టర్ ఆపరేషన్ గా ఎన్నికైన ఎల్.వి సూర్యనారాయణ మరియు ప్రాజెక్టు అండ్ ప్లానింగ్ డైరెక్టర్ గా నియమింపబడిన కొప్పుల వెంకటేశ్వర్లులను వారి చాంబర్లలో కలిసి శాలువాతో సత్కరించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. సింగరేణిలో నెలకొన్న ప్రస్తుత విపత్కర పరిస్థితులను మరియు కష్టకాలంలో ఉన్న పరిణామాలను కొత్త డైరెక్టర్లకు ఉన్న అపార అనుభవంతో.. నైపుణ్యంతో అధిగమించి సంస్థ పురోభివృద్ధికి మరింత కృషి చేస్తారని ఆకాంక్షించారు. కార్మికుల కష్టాలు, గనులలో ఉన్న సాధక బాధకాలు, విద్యుత్ డిమాండ్ రోజురోజుకు గణనీయంగా పెరుగుతున్న పరిస్థితులకు తగ్గ ప్లానింగ్ తో కంపెనీ పేరు ప్రఖ్యాతలు ఇనుమడించేలా నిర్ణయాలు తీసుకుంటారని ఆకాంక్షించారు. విద్య, వైద్యం, సంక్షేమం విషయంలో మరింత శ్రద్ధ వహించాలని డైరెక్టర్లను ప్రత్యేకంగా కోరారు. కొత్త ప్రాజెక్టులను వీలైనంత తొందరగా ప్రారంభించి నిరుద్యోగ యువతకు అవకాశం కల్పించే విధంగా ప్రణాళికలను అమలు చేయాలని కోరారు. తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం అధ్యక్షులు మిర్యాల రాజి రెడ్డి వెంట యూనియన్ డిప్యూటీ జనరల్ సెక్రెటరీ పింగిలి సంపత్ రెడ్డి, సెంట్రల్ కమిటీ నాయకులు పాశం శ్రీనివాస్ రెడ్డి, బోయినపల్లి శ్రీకాంతరావు ఉన్నారు.

# రాజనీతి కాదు, రాష్ట్ర నీతి ముఖ్యమని నమ్మిన వ్యక్తి 'పండిత దీన దయాల్ ఉపాధ్యాయ'



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఈ దేశమే తన కుటుంబమని ఆజన్మాంతం నిస్వార్థంగా సేవలు చేసిన మహనీయులు ఏకత్మ మానవతావాదం అంత్యోదయ సిద్ధాంతాలను ప్రవచించి సిద్ధాంతాల ఆధారంగా జనసంగ్ స్థాపించిన వ్యవస్థాపకులు పండిత దీన దయల్ ఉపాధ్యాయ వారి సిద్ధాంతాల ఆధారంగానే మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం వికసిత భారత లక్ష్యంగా అడుగులు వేస్తుంది. అందులో భాగమే సామాన్యమైనటువంటి కుటుంబానికి చెందిన ముర్ము ను రాష్ట్రపతిని చేయడం. చిట్టచివరి వ్యక్తి కూడా దేశ సౌభాగ్యంలో సంపదలో భాగం అయ్యేలా చూడడం అలాంటి సిద్ధాంతాలతో పనిచేస్తూ వారి ఆశయాలను కొనసాగించడం జరుగుతుంది. వారి వర్థంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకొని ఆ ఆశయ సాధనలో మరింత ముందుకు వెళుతూ భరతమాత సేవలో ఎప్పుడు ముందుంటామని తెలియజేయడం జరిగింది. బిజెపి రామగుండం నియోజకవరగం ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో స్టేట్ మహిళా మోర్చా ఎగ్జిక్యూటివ్ మెంబెర్ సోమారపు లావణ్య, స్టేట్ కౌన్సిల్ మెంబర్ లక్ష్మి నరసయ్య, పెద్దపల్లి రవీందర్, మహవది రామన్న, సోమరపు ఆరుణ్, తిలక్ నగర్ మండల అధ్యక్షులు నవీన్ గౌడ్, దాసరి శ్రీను, శివ, బీఎంఎస్ సతీష్, రాజు, అశోక్, శ్రవణ్, కోమల స్వామి, శ్రవణ్ తదితర కార్యకర్తలు పాల్గొని వారికి నివాళులర్పించడం జరిగింది .

# సంపాదకీయం

## అవినీతి రాజకీయాలను ప్రజలే పాతరేయాలి !

వివిధ కేసుల్లో ఉన్న ప్రజాప్రతినిధులను తక్షణం రాజకీయాలకు దూరంగా చేయాల్సిన అవసరాన్ని తాజాగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో ప్రజాస్వామ్యవాదులను, లేదా భారత ప్రజలను హెచ్చరించింది. చట్టాలు చేసే ప్రజాప్రతినిధులు నేరస్తులు అయివుంటే ఆ చట్టాలు ఎలా ఉంటాయో ఊహించుకోవాలి. చట్టాలను తుంగలో తొక్కుతున్న వైనం చూస్తున్నాం. కోర్టు తీర్పులను కాలరాస్తున్న నేతలను చూస్తున్నాం. ఇలాంటి సమయంలో సుప్రీం ధర్మాసనం చేసిన వ్యాఖ్యలు ప్రజలకు కనువిప్పు కావాలి. అవినీతి, క్రిమినల్ రాజకీయాలకు వ్యతిరేకంగా ప్రజలంతా చైతన్యం కావాలి. మాకొద్దీ దగుల్బాజీ రాజకీయమని నినదించాల్సి ఉంది. మరో అన్నా హజారే లాగా ఉద్యమించాల్సి ఉంది. ప్రజలు తమ దేశం కోసం లేదా అవినీతి లేని రాజకీయం కోసం కొంత సమయం వెచ్చించాల్సి ఉంది. చిన్న లంచం తీసుకుంటేనే అరెస్ట్ చేసి బొక్కలో వేస్తున్న మనం..ఇప్పుడు క్రిమినల్ కేసులు, డబ్బులు స్వాహా చేసిన వారిని, ప్రజాధనం లూటీ చేసిన వారిని రాజకీయాల్లో కొనసాగించడం అవసరమా అన్నది చర్చించాలి. ప్రజాప్రతినిధుల కేసుల వేగవంతంపై సుప్రీం కోర్టులో సోమవారం విచారణ జరిగింది. క్రిమినల్ కేసుల్లో దోషులుగా తేలిన నేతలు తిరిగి ఎన్నికల్లో పోటీ చేయకుండా జీవితకాల నిషేధం విధించాలని కోరుతూ అశ్వినీ ఉపాధ్యాయ్ 2016లో దాఖలు చేసిన పిల్‌పై జస్టిస్ దీపాంకర్ దత్తా జస్టిస్ మన్మోహన్‌లతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారణ జరిపింది. అమికస్ క్యూరీ విజయ్ హన్సారియా సమర్పించిన నివేదికను ధర్మాసనం పరిశీలించింది. 42 మంది లోక్‌సభ ఎంపీలపై క్రిమినల్ కేసులు ఉన్నాయని, కొన్ని చోట్ల ప్రజాప్రతినిధులపై 30 ఏళ్లుగా కేసులు పెండింగ్‌లో ఉన్నాయని అమికస్ క్యూరీ తన నివేదికలో పేర్కొన్నారు. దేశంలో చాలా చోట్ల కేసుల విచారణకు ప్రత్యేక కోర్టులు లేవన్నారు. నిజానికి చట్టాలు చేసే పార్లమెంట్, అసెంబ్లీలో క్రిమనల్స్ లేదా కేసులు ఉన్నవారు మంచి చట్టాలు చేస్తారని అనుకోవడానికి లేదు. బెయిల్‌పై ఉన్న జగన్ ఐదేళ్లు సిఎంగా పాలన చేశారు. ఇష్టం వచ్చినట్లుగా అప్పులు చేశారు. తొమ్మిదిన్నరేళ్లు సిఎంగా ఉన్న కెసిఆర్ అనేక ఆర్థిక అవతవకలకు పాల్పడ్డారు. ఇలాంటి పరిస్థితులు వస్తున్నాయనే అన్నాహజారే జనలోక్‌పాల్ బిల్లు తేవాలనీ డిమాండ్ చేశారు. కానీ కోర్టు కేసుల్లో ఉన్న నేతలు మళ్లీ మళ్లీ ఎన్నికవుతూ...ఈ సదాశయాన్ని తుగంలో తొక్కారు. తమ విలాసాలకు డబ్బులు విచ్చలవిడిగా ఖర్చు చేశారు. అందుకు కేజ్రీవాల్ నివాసం, విశాఖలో జగన్ కట్టించిన విలాసవంతమైన భవనాలే నిదర్శనం. ప్రజలు తిండికి, గుడ్డకు కష్టపడుతుంటే ..ప్రజాధనంతో జల్సాలు చేసే నేతలు దేశానికి అవసరమా అన్నది ప్రజలే ఆలోచించాలి. ఇకపోతే కేసులు ఎదుర్కొంటున్న నిందితులు ఏళ్లుగా విచారణకు రాకపోవడం, పదేపదే వాయిదాలు కోరుతుండటం జాప్యానికి మరో కారణమని నివేదికలో పొందుపరిచారు. దీనిపై సుప్రీం కోర్టు ధర్మాసనం స్పందిస్తూ క్రిమినల్ కేసులుంటే ఉద్యోగంలో చేరేందుకే అనర్హులని, అలాంటిది ప్రజా ప్రతినిధులుగా ఎలా అర్హులవుతారని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం మరింత పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, దానికి అనుగుణంగా ఉన్నత పరిష్కారం ఆలోచించాలని కూడా సూచించింది. సుప్రీంకోర్టు ఆదేశాలు ఇచ్చినప్పటికీ కొన్ని ర ష్ట్రాల్లో ప్రత్యేక కోర్టులు ఏర్పాటు చేయకపోవడంపై ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. నిజానికి సుప్రీం వెలిబుచ్చిన అభిప్రాయాన్నే ఆనాడు అన్నాహజారే వెలిబుచ్చారు. రాజకీయ అవినీతిని తరిమేందుకు ప్రత్యేక కోర్టులు లేదా జనలోక్÷-పాల్ రావాలని డిమాండ్ చేశారు. నేను అవినీతికి వ్యతిరేకమని అంటున్న మోడీ కూడా దీనిగురించి పెద్దగా పట్టించుకోవడం లేదు. ఇకపోతే రాజకీయ నేతలు తెలివిలో ఆరితేరారు. లాలూప్రసాద్పై కేసు రాగానే ఆయన భార్యను రంగంలోకి దింపారు. తరవాత కుమారుడు రంగంలోకి దిగాడు. శిక్షపడిన వారిని పార్టీ పదవుల్లో ఉండరాదని చెబితే వారు తమ భార్యల ద్వారానో, మరెవరి ద్వారానో రిమోట్ కంట్రోల్‌తో పార్టీని నడిపిస్తున్నారు. అందువల్ల అన్ని రకాల పరిస్థితులను ఊహించి, కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, మేం తీసుకునే నిర్ణయం లోపభూయిష్ఠంగా ఉండరాదు. అలా ఉంటే తీర్పు ఎలాంటి ప్రభావం చూపకపోగా, వ్యవస్థపై ప్రజలు మరింతగా విశ్వాసం కోల్పోతారని కూడా సుప్రీంకోర్టు అభిప్రాయ పడింది. అందుకే రాజకీయాలు నేరమయం కావడం తీవ్ర అంశమని ధర్మాసనం వ్యాఖ్యానించింది. క్రిమినల్ కేసుల్లో దోషిగా తేలినవారు పార్లమెంటుకు ఎలా వస్తారని విస్మయం వ్యక్తం చేసింది. 42 శాతం మంది సిటింగ్ సభ్యులపై పెండింగ్ కేసులుండడం సిగ్గుచేటని తెలిపింది. శిక్షపడ్డ ప్రజాప్రతినిధులపై కేవలంఆరేళ్ల పాటే అనర్హత వేటు వేసి వదిలేస్తే ఎలా అని కూడా సంశయించింది. వారిపై శాశ్వత వేటు వేయాలి.. చట్టాలు చేసేవారు పవిత్రంగా ఉండాలని వ్యాఖ్యానించింది. దోషిగా తేలిన వ్యక్తి రాజకీయ పార్టీ అధ్యక్షుడిగా ఉండడం సరైనదేనా అని కూడా ప్రశ్నించింది. సుప్రీం అభిప్రాయం ప్రకారం నేరాలకు పాల్పడి శిక్ష పడ్డ రాజకీయ నేతలు చట్టసభల్లో పోటీ చేయకుండా శాశ్వతంగా నిషేధం విధించడం అవసరం. అప్పుడే మన ప్రజాస్వామ్యంలో కళంకితును దూరం చేయగలం. ఈ విషయంలో మూడు వారాల్లోగా అభిప్రాయాన్ని తెలపాలంటూ సుప్రీంకోర్టు కేంద్రాన్ని, ఎన్నికల కమిషన్‌ను ఆదేశించిన నేపథ్యంలో వారి అభిప్రాయం ఎలా ఉన్నా ప్రజలు ముఖ్యంగా ఓటేస్తున్న ఓటర్లు చర్చించాలి. క్రిమినల్ కేసుల్లో ఉన్నవారిని నెత్తికి ఎత్తుకోవాల్సిన అవసరం ఉందా అన్నది విచారణ చేయాలి. రాజకీయాలు నేరమయం కావడం తీవ్రమైన అంశంగానే చూడాలి. చట్టసభల ప్రతినిధులపై కేసుల విచారణ వేగవంతం చేయాల్సిందే. నేరచరిత్ర ఉన్న ఎంపీలు, ఎమ్మెల్యేలను శాశ్వతంగా చట్టసభల్లో ప్రవేశించకుండా వేటువేయాలనే సుప్రీం అభిప్రాయానికి అనుగుణంగా ఓటర్లు స్పందించాలి. జనం స్పందించాలి. నేరమయ రాజకీయాలకు పాతరేయాలి. ప్రతిపాదనపై కేంద్రం, ఎన్నికల కమిషన్ స్పందించాలని కోరినా అల ఆజరుగుందని అనుకోవడానికి లేదు. వారు సానుకూలంగా స్పందిస్తారని ఆశించడం కూడా అత్యాశే అవుతుంది. అదేదో ప్రజలే చేయాలి. నేరమయ రాజకీయ నేతలను దూరంగా పెట్టే చైతన్యంతో సాగాలి.

# మాఠపౌర్ణమితో కుంభమేళాకు పెరగనున్న రద్దీ



### పౌర్ణమి రోజు నదీ, సముద్రస్నానాలకు శ్రేష్ఠం

ప్రయాగరాజ్ : మాఘ పూర్ణిమ.. కారణంగా కుంభమేళాకు మరింతగా భక్తులు పోటెత్తనున్నారు. ఇప్పటకే రోజుకు కోటిన్నర వరకు పుణ్యస్నానాలకు వస్తున్నారని అంచనా. ఈ నెల 12న మాఘపూర్ణిమ కారణంగా మరింత రద్దీ పెరగనుంది. ఇప్పటికే వందల కిలోమీటర్ల ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. హిందూ పురాణాల ప్రకారం ఈ రోజుకు ఎంతో ప్రాముఖ్యత ఉంది. ఈ రోజున భగవంతుడిని భక్తి శ్రద్ధలతో పూజించడం వల్ల ఆర్థిక బాధలు తొలగి అష్టైశ్వర్యాల సిద్ధి కలుగుతుందని చెప్తారు. పౌర్ణమి నాడు బ్రహ్మ ముహూర్తంలో స్నానం చేసి సూర్య భగవానుడికి అర్ఘ్యం అర్పించడంఅ వసరమని అంటున్నారు. దీంతో త్రివేణి సంగమానికి భక్తులు పోటెత్తనున్నారు. స్నానానంతరం పూజా కైంకర్యాలను నిర్వహించుకోవడం ఆనవాయితీ. వీలైతే ఏదైనా దేవాలయాన్ని సందర్శించడం వల్ల శుభం కలుగుతుంది. ఈ రోజున చేసే గంగా స్నానానికి ఎంతో ప్రాముఖ్యత ఉంది. కానీ, ఇది అందరికీ సాధ్యపడకపోవచ్చు. కాబట్టి వీలైనవారు నదీ స్నానం చేసుకుని శివకేశవులను ఆరాధించుకోవచ్చు. మాఘ పౌర్ణమి రోజున మద్య మాంసాలకు దూరంగా ఉండాలి. ఎట్టిపరిస్థితుల్లో జీవహింస చేయరాదు. ఇనుప వస్తువులు, నల్లని బట్టలు, వెండి, పాలు, ఉప్పు, సూదులు, కత్తెరలు వంటి పదునైన వస్తువులు బయటకు ఇవ్వకూడదు. ఇలా చేయడం వల్ల శని, చంద్ర దోషాలు వస్తాయని చెప్తారు. వీలైతే వంటకాల్లో ఉల్లి, వెల్లుల్లిని తీసుకోకుండా ఉండాలి. మీ భోజనం మీరే వండుకోవడానికి ప్రయత్నించండి. ఇక ఇతరులను మోసగించడం, దూషించడం, శారీరకంగా, మాటలతో గానీ హింసించడం వంటివి చేయకూడదు. ఇతరులను అకారణంగా నిందించకూడదు. నల్ల దుస్తులు ధరించకూడదు. రాత్రి ఎక్కువ సమయం వరకు మేలుకుని ఉండకూడదు. ఈ రోజు కచ్చితంగా బ్రహ్మ ముహూర్తంలో స్నానం ఆచరించడానికి ప్రయత్నించడం మంచిదని అంటున్నారు. ఇది ఎంతో శ్రేష్ఠమైనదిగా నమ్ముతారు. అవసరంలో ఉన్నవారికి, పేదవారికి అన్న, వస్త్ర దానాలు చేయడం చాలా మంచిది. విష్ణు మూర్తిని పూజించడం, పౌర్ణమి వెన్నెల్లో విష్ణు సహస్రనామం జపించడం ఎంతో మేలు చేస్తుంది. ఈ రోజు చేసే ఉపవాసం వల్ల ఎంతో పుణ్యం కలుగుతుందని శాస్త్రాలు చెప్తున్నాయి. రోజున ఆహారం దానం చేసిన వారికి జీవితంలో ధనానికి, తిండికి లోటు ఉండదని నమ్ముతారు. లక్ష్మీదేవి వారింటిని ఐశ్వర్యంతో నింపుతుందని నమముతారు. పౌర్ణమి రోజున సౌందర్య సాధనాలను దానం చేయడం వల్ల భర్త పిల్లల ఆయుష్షు పెరుగుతుందని ఉత్తరాది ప్రజలు నమ్ముతారు. ఇలా చేయడం వల్ల లక్ష్మీ దేవి ప్రసన్నం కలుగుతుందని నమ్ముతారు. మాఠపౌర్ణమి సందర్భంగా కూడా కుంభస్నానానికి వస్తారు. మౌని అమావాస్యతో పాటు ఈరోజుకు కూడా విశేష ప్రాధాన్యం ఉంది.

## మాస్టర్‌ప్లాన్‌ను రైతులకనుగుణంగా మార్చాలి

### మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి

హైదరాబాద్ : హెచ్ఎండీఏ మాస్టర్ ప్లాన్‌ను పునఃసమీక్షించి రైతులకు అనుగుణంగా జోన్లను నిర్ణయించాలని మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీజేపీ నాయకులు గండిమైసమ్మ చౌరస్తాలోని బీజేపీ కార్యాలయంలో మండల బీజేపీ నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి, వివరాలు వెల్లడించారు. 11 సంవత్సరాలుగా జోన్ మార్పులకు నోచుకోలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతం హెచ్ఎండీఏ పరిధిలో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, భువనగిరి జిల్లాల్లోని 70 మండలాలు, 24 మున్సిపాలిటీలు, 8 మున్సిపల్ కార్పొరేషన్లు, దాదాపు 7 వందల గ్రామాలున్నాయన్నారు. ఈ మాస్టర్ ప్లాన్ రైతుల పాలిట శాపంగా మారిందన్నారు. మాస్టర్‌ప్లాన్‌లో భూములను పలు రకాలైన జోన్లుగా విభజించారన్నారు. దీని కారణంగా రైతులు తమ భూముల్లో సొంత ఇళ్లు కూడా నిర్మించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఈ గ్రోత్ కారిడార్‌లో భూమి ఉన్నా కుటుంబం గడవని దయనీయ పరిస్థితి నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే రైతులకు తమ భూమి తమకు ఉపయోగపడే విధంగా మార్పులు చేయాలని బీజేపీ తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. రైతుల ప్రయోజనాలకు వ్యతిరేకంగా ఉన్న ఈ ప్లాన్ తక్షణమే మార్చాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మండల బీజేపీ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి, జిల్లా బీజేపీ కార్యదర్శిం దుండిగల్ విఘ్నే శ్వర్, మండల మాజీ అధ్యక్షుడు గోనే మల్లారెడ్డిలు ఉన్నారు.

## జగన్ లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలి

### లోక్‌సభలో ఎంపి సిఎం రమేశ్ ప్రస్తావన

న్యూఢిల్లీ : వైకాపా హయాంలో ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన లిక్కర్ స్కామ్‌పై విచారణ జరపాలని అనకాపల్లి భాజపా ఎంపీ సీఎం రమేశ్ డిమాండ్ చేశారు. మద్యం అంశంపై లోక్‌సభ జీరో అవర్‌లో సీఎం రమేశ్ ప్రస్తావించారు. వైకాపా హయాంలో దిల్లీని మించిన లిక్కర్ స్కామ్ జరిగిందని ఆరోపించారు. దిల్లీ లిక్కర్ స్కామ్‌తో పోలిస్తే జగన్ స్కామ్ పదిరెట్లు పెద్దదన్నారు. ‘201924 మధ్య ఏపీలో మద్యం విధానం మార్చారు. మద్యాన్ని ప్రైవేటు షాపుల నుంచి ప్రభుత్వ దుకాణాలకు అప్పగించారు. ఐదేళ్లలో రూ.లక్ష కోట్లకు పైగా మద్యం అమ్మకాలు జరిగాయి. ఐదేళ్ల పాటు మద్యం లావా దేవీలు నగదుతోనే జరిగాయి. మద్యం షాపుల సిబ్బందినీ ఒప్పంద పద్ధతిలోనే నియమించారు. రూ.2,500 కోట్ల దిల్లీ లిక్కర్ స్కామ్ కంటే ఏపీలో పదిరెట్లు పెద్ద స్కామ్ జరిగింది‘ అని సీఎం రమేశ్ ఆరోపించారు.

## మాఘపౌర్ణమితో కుంభమేళాలో ట్రాఫిక్ ఆంక్షలు

### నో వెహికిల్జోన్‌గా ప్రకటన..కఠిన నిబంధనలు అమలు

### రద్దీని దృష్టిలో పెట్టుకుని భక్తుల రాకపై సిఎం సమీక్ష



ప్రయాగరాజ్ : మాఘ పూర్ణిమతో పాటు కొన్ని రోజుల్లో కుంభమేళా పూర్తికానున్న నేపత్యంలో ప్రయాగ్‌రాజ్‌కు భారీగా భక్తులు తరలిరానున్నారు. ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహా కుంభమేళాలో మౌని అమావాస్య సందర్భంగా భారీగా భక్తులు తరలిరావడంతో తొక్కిసలాట జరిగిన విషయం తెలిసిందే. సంగం ఘాట్ వద్ద చోటుచేసుకున్న ఆ దుర్ఘటనలో 30 మంది ప్రాణాలు కోల్పోయారు. దానిని దృష్టిలో ఉంచుకొని మాఘ పూర్ణిమ రోజున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకుండా యూపీ ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఇందుకోసం ఒకరోజు ముందు నుంచే మంగళవారమే ఆంక్షలు విధించారు. ఇప్పటికే గత వారాంతం ఎఫెక్ట్‌తో 350 కి.మీ. దూరం వరకు వాహనాలు నిలిచిన సంగతి తెలిసిందే. వీటన్నింటిని దృష్టిలోపెట్టుకొని అధికారులు కొత్త ఆంక్షలను అమల్లోకి తీసుకువచ్చారు. మంగళవారం ఉదయం 4 గంటల నుంచి కుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా మార్పు చేశారు. సాయంత్రం 5 గంటల నుంచి ప్రయాగ్‌రాజ్ మొత్తాన్ని నో వెహికల్ జోన్‌గా మారుస్తామని వెల్లడించారు. శని, ఆదివారాల్లో లక్షల మంది కుంభమేళా యాత్రికులు ఏకంగా 24 గంటలకు పైగా రహదారి పైనే వాహనంలో ఉండిపోవాల్సి వచ్చింది. జబల్‌పూర్-ప్రయాగ్‌రాజ్ మార్గంలోని జాతీయరహదారిపై సుమారు 350 కి.మీ. పొడవున వాహనాలు నిలిచిపోయాయి. ఈ ఘటన ప్రపంచంలోనే అతి పొడవైన ట్రాఫిక్ జామ్‌గా చరిత్ర పుటలకు ఎక్కింది. మరో 48 గంటల పాటు ఎవరూ ప్రయాగ్‌రాజ్‌కు వెళ్లొద్దని మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి ప్రకటించారంటే పరిస్థితి ఎంత తీవ్రంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ట్రాఫిక్ పరిస్థితులను గూగుల్‌లో చూసుకుంటూ ముందుకుసాగాలన్నారు. మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్, సివనీ, కట్నీ, మైహర్, సాత్నా, రివా జిల్లాల్లో భారీగా ట్రాఫిక్ జామ్‌లు అవుతున్నాయి. 50 కి.మీ. మేర దూరం వెళ్లడానికే 10 నుంచి 12 గంటల సమయం పడుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. ఇక, ట్రాఫిక్ ఏర్పాట్ల గురించి సోమవారం రాత్రి ఉత్తర్‌ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో పోలీసులు, అధికారులు సమావేశమయ్యారు. ‘రోడ్లపై వాహనాలు భారీగా చేరకుండా చూడాలి. రద్దీ లేకుండా చూసుకోవాలి. పార్కింగ్ ప్రాంతాలను సమర్థవంతంగా వినియోగించుకోవాలి‘ అని సీఎం ఆదేశాలు ఇచ్చారు.


## హెచ్ఐవి టెస్ట్ చేయించుకున్న బ్రిటన్ ప్రధాని

### అందరూ ముందుకు రావాలని ప్రధాని కీర్ స్టార్మర్ పిలుపు

లండన్ : బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ హెచ్ఐవీ పరీక్షను చేయించుకున్నారు. జీ7 నాయకుల్లో బహిరంగంగా హెచ్ఐవీ పరీక్ష చేయించుకున్న మొదటి ప్రధాని స్టార్మర్ అని ఆయన కార్యాలయం ఓ ప్రకటనలో పేర్కొంది. ఈసందర్భంగా దేశ ప్రజలంతా ముందుకొచ్చి టెస్టులు చేయించు కోవాలని పిలుపునిచ్చింది. ’హెచ్ఐవీ పరీక్ష వార్షికోత్సవం సందర్భంగా ప్రధాని స్టార్మర్ హెచ్ఐవీ టెస్టు చేయించుకున్నారు. టెరెన్స్ హిగ్గిన్స్ సంస్థతో కలిసి ర్యాపిడ్ హోమ్ టెస్టు చేయించుకున్నారు’ అని ఓ ప్రకటనలో పేర్కొంది. హెచ్ఐవీ పరీక్ష ఎంతో ముఖ్యమైనదని, ఇందులో పాల్గొనడం తనకు ఆనందంగా ఉందని స్టార్మర్ వెల్లడించారు. క్షణాల్లో జరిగిపోయే ఈ పరీక్షను వారం రోజులపాటు ఉచితంగా పొందవచ్చున్నారు. 2030 నాటికి కొత్త హెచ్ఐవీ కేసులు నమోదుకాకూడదనే లక్ష్యాన్ని చేరుకునేందుకు.. ప్రజలు ముందుకొచ్చి టెస్టు చేయించుకోవాలని కోరారు. 2030 నాటికి ఒక్క హెచ్ఐవీ కేసు నమోదు కాకూడదనే లక్ష్యానికి స్టార్మర్ కట్టుబడి ఉన్నట్లు ప్రధాని కార్యాలయం తెలిపింది. దీనికి సంబంధించి ఈ ఏడాదిలో ఒక యాక్షన్ ఎ÷-లాన్ సైతం రూపొందించినట్లు వెల్లడించింది.

## మార్పును ఆహ్వానిద్దాం

‘జీవాత్మకు ఈ దేహమునందు కౌమారము, యౌవనము, వార్ధక్యము ఉన్నట్లే మరొక దేహప్రాప్తి (మరణము) కలుగుతుంది. ధీరుడు అంటే ప్రాజ్ఞుడైనవాడు ఈ విషయం పట్ల మోహితుడు కాడు’ అని అంటున్నాడు కృష్ణపరమాత్మ. జీవాత్మకు ఈ దేహమునందు కౌమారము, యౌవనము, వార్ధక్యము ఉన్నట్లే మరొక దేహప్రాప్తి (మరణము) కలుగుతుంది. ధీరుడు అంటే ప్రాజ్ఞుడైనవాడు ఈ విషయం పట్ల మోహితుడు కాడు’ అని అంటున్నాడు కృష్ణపరమాత్మ. ప్రకృతిలో మార్పు ఎలాగైతే సహజమో%ొ% శరీరానికీ మార్పు సహజమే. ‘దేహే’ అనడం వల్ల అది శరీరానికే పరిమితం గాని ఆత్మకు కాదని స్పష్టమవుతున్నది. ఒక అవస్థ నుంచి మరొక అవస్థకు చేరడం మార్పు. మొదటి మూడు అవస్థలకు బాధపడని మనిషి మరణం సమయంలో మాత్రం బాధపడతాడు. ప్రతి వ్యక్తిలో రెండు శక్తులు ఉంటాయి. ఒకటి పురుషశక్తి, రెండోది స్త్రీశక్తి. పురుషశక్తి సృజనాత్మకతకు సంబంధించినది కాగా.. స్త్రీ శక్తి పరిస్థితులకు అనుగుణంగా మారే లక్షణానికి సంబంధించినది. వ్యక్తి విజయాన్ని సాధించాలంటే స్త్రీ-పురుష శక్తులను రెండిటినీ సమన్వయం చేసుకోవాలి. ఎదురయ్యే పరిస్థితులను అవగాహన చేసుకోవడం, అంగీకరించడం వల్ల మనసుకు కలిగే ఒత్తిడిని అధిగమించి సరైన విధంగా స్పందించే అవకాశం ఉంటుంది. చాలామంది మనసులలో ఒకలాంటి బిరుసుదనం ఉంటుంది. పరిస్థితులకు అనుగుణంగా మారేందుకు ఇష్టపడరు. మారనని భీష్మించుకొని కూర్చునే మానసికస్థితిని, అరక్షితమైన వలయంలో తమను తాము బంధించుకునే తత్వానికి ప్రతీకగా చూడాలి. అలాంటివారు కొన్ని పూర్వ నిశ్చితాభిప్రాయాలను ఏర్పరచుకొని, ఆ కోణంలోనే ప్రపంచాన్ని చూస్తూ.. ఆ పరిధిని అతిక్రమించేందుకు అంగీకరించరు. ఆ అభిప్రాయాలకే బందీలవుతారు. యదార్థ స్థితికి.. మన అభిప్రాయాలకు మధ్య వైరుధ్యం ఏర్పడినప్పుడు సంఘర్షణ అనివార్యం అవుతుంది. దానికి ప్రత్యామ్నాయంగా సామరస్యతను సాధించగలిగితే జీవితం ప్రశాంతతను సంతరించుకుంటుంది.



ఆధ్యాత్మికం

# నేరెళ్ల గ్రామంలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేయాలి

## • ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్



**ధర్మపురి, ఫిబ్రవరి 11, (ది క్రైమ్ న్యూస్):** తెలంగాణ రాష్ట్రం ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో నూతనంగా మంజూరైన జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేయాలని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం జవహర్ నవోదయ విద్యాలయన్ని ధర్మపురి మండలం నేరెళ్ల గ్రామంలో మంజూరు చేయగా దాన్ని తరలించకుండ నెరెల్లలోనే యధావిధిగా కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ ప్రకారం కొనసాగించాలని కోరుతూ మంగళవారం డిల్లీ లోని కేంద్ర విద్య శాఖ మంత్రివర్యులు ధర్మేంద్ర ప్రధాన్‌ని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపి వంశి క్రిష్ణ మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రాన్నీ అందజేశారు. ఈ సందర్భంగా విప్ లక్ష్మణ్ మాట్లాడుతూ తెలంగాణలోని జగిత్యాల జిల్లా ధర్మపురి మండలం లో జవహర్ నవోదయ విద్యాలయ స్థాపనలో భాగంగా నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం అన్ని విధి విధానాలను పూర్తి చేయడం జరిగిందని, రాష్ట్ర స్థాయిలో గౌరవనియులైన అధికారులకు అనేక అభ్యర్థనలు సమర్పించి, మార్గదర్శకాల ప్రకారం జగిత్యాల జిల్లా ధర్మపురిలోని నేరేళ్ల గ్రామం వద్ద 30 ఎకరాల ప్రభుత్వ భూమిని, రోడ్డు కనెక్టివిటీని గుర్తించి ప్రతిపాదనలను ప్రభుత్వానికి పంపడం జరిగిందని ప్రభుత్వ విప్ లక్ష్మణ్ కుమార్ అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ధర్మపురికి చెందిన నేరెళ్లతో పాటు18 జవహర్ నవోదయ విద్యాలయల ఏర్పాటుకు ప్రతిపాదనలను కేంద్రానికి పంపడం జరిగిందని, ఎన్ వి ఎస్ నోటిఫికేషన్ తేదీ 10.01.2025 ప్రకారం, ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ సి సి ఇ ఏ నేరెళ్లతో సహా తెలంగాణలోని 7 జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడానికి ఆమోదించడం జరిగిందని అయన వివరించారు. తదనుగుణంగా 2025 విద్యా సంవత్సరంలో పాఠశాల కార్యకలాపాలు ప్రారంభించాలనే లక్ష్యంతో జగిత్యాల జిల్లా కలెక్టర్ నవోదయ విద్యాలయ సమితి నిబంధనల ప్రకారం తాత్కాలిక ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని, పై విషయాలను దృష్టిలో ఉంచుకుని తెలంగాణ రాష్ట్రంలోని ధర్మపురి మండలం నేరెళ్లలో జవహర్ నవోదయ విద్యాలయాన్ని సకాలంలో అమలు చేసేలా సంబంధిత అధికార యంత్రాంగాన్ని ఆదేశించవలసిందిగా కేంద్ర మంత్రి ని కలిసి వారిని కోరడం జరిగిందని విప్ లక్ష్మణ్ కుమార్ పేర్కొన్నారు. దానిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించి ఇట్టి పరిశీలిస్తామని తెలిపడం జరిగిందని ఈ సంధర్బంగా లక్ష్మణ్ కుమార్ తెలిపారు.

# తెలంగాణ ప్రభుత్వ ఆధ్వర్యంలో సివిల్స్ అభ్యర్థులకు మాక్ ఇంటర్వ్యూలు

## • సింగరేణి భవన్‌లో నిర్వహించిన సీనియర్ అధికారులు





**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** ప్రతిష్టాత్మక సివిల్ సర్వీసెస్ మౌఖిక పరీక్షకు హాజరవుతున్న అభ్యర్థుల కోసం ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాలతో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి పర్యవేక్షణలో మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించారు. సింగరేణి సహకారంతోడ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం పథకం కింద సివిల్స్ ప్రిలిమినరీ పాసైన వారికి లక్ష రూపాయల ప్రోత్సాహం, మెయిన్స్ లోనూ విజయం సాధించిన వారికి మరో లక్ష రూపాయల ప్రోత్సాహాన్ని అందించిన విషయం తెలిసిందే. ఈ పథకంలో భాగంగానే ఇంటర్వ్యూలకు ఎంపికైన వారికి మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించి వారిలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించింది. ఇందుకు అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మార్గనిర్దేశంలో సీనియర్ అధికారుల నేతృత్వంలో నమూనా మౌఖిక పరీక్షలను నిర్వహిస్తున్నారు. అభ్యర్థుల నుంచి వస్తున్న విజ్ఞప్తుల మేరకు గత 15 రోజుల నుంచి ఆన్లైన్ పద్ధతిలో మాక్ ఇంటర్వ్యూలను నిర్వహిస్తున్నారు. వీటిల్లో సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, కామారెడ్డి ఎస్పీ సింధూ శర్మ ప్యానెల్ సభ్యులుగా వ్యవహరించారు. మంగళవారం హైదరాబాద్ సింగరేణి భవన్ లో రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సందీప్ కుమార్ సుల్తానియా, సింగరేణి సీఎండీ ఎన్.బలరామ్, ట్రాన్స్ కో సీఎండీ కృష్ణ భాస్కర్, తెలంగాణ ఎస్పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫారూఖీ, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్యానెల్ లో మాక్ ఇంటర్వ్యూలు జరిగాయి. ప్యానెల్ సభ్యులు ఒక్కొక్క అభ్యర్థిని వివిధ అంశాలపై ప్రశ్నలు అడిగారు. అనంతరం తుది ఇంటర్వ్యూను ఎలా ఎదుర్కోవాలి ? అన్న అంశంపై పలు కీలకమైన సూచనలు చేశారు. ఆత్మ విశ్వాసంతో సిద్ధం కావాలని, సందేహాలను నివృత్తి చేయడానికి తాము ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని భరోసా ఇచ్చారు. అభ్యర్థుల విజ్ఞప్తుల మేరకు రానున్న రోజుల్లో మరిన్ని మాక్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తామన్నారు. ఈ సందర్భంగా మాక్ ఇంటర్వ్యూల్లో పాల్గొన్న అభ్యర్థులు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తమను ప్రోత్సహించడం కోసం రెండు విడతలుగా ఆర్థిక సాయం చేయడమే కాకుండా ఇప్పుడు మాక్ ఇంటర్వ్యూలను నిర్వహించడం, అలాగే తెలంగాణ భవన్ లో ఉండటానికి ఏర్పాట్లు చేయడానికి ముందుకు రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# ట్రినిటీ ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకుడు డా. రాజిడి రామ్మోహన్ రెడ్డికి జేఎన్టీయు డాక్టరేట్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి పట్టణంలోని ట్రినిటీ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ కి చెందిన ఎమ్ బి ఎ ఫ్యాకల్టీ డా. రాజిడి రామ్మోహన్ రెడ్డి కి జే టయు డాక్టరేట్ ప్రధానం చేయగా మంగళవారం అభినందన సభ ఏర్పాటు చేశారు. డాక్టరేట్ అందుకున్న రాజిరెడ్డిని కళాశాల వ్యవస్థాపక చైర్మన్ దాసరి మనోహర్ రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా దాసరి మనోహర్ రెడ్డి మాట్లాడుతూ రామ్మోహన్ రెడ్డి అంకితభావంతో, అకడమిక్ పరిశోధనలో చేసిన విశేష కృషికి జే టీ విశ్వవిద్యాలయం నుండి పీహెచ్డీ పట్టా అందుకోవడం విశేషమైన గౌరవంగా, స్ఫూర్తిదాయకంగా భావిస్తున్నామని. వారు చేసిన పరిశోధన అంశం "భారతీయ కంపెనీలలో కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బిలిటీస్ ప్రభావం బ్రాండ్ ఇమేజ్ మరియు వినియోగదారుల అభిప్రాయంపై" అనే అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశంపై ఆయన చేసిన పరిశోధన, నేటి వ్యాపార ప్రపంచానికి ప్రాముఖ్యతను చాటిచెప్పే విధంగా ఉందన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలు ఎలా బ్రాండ్ ఇమేజ్‌ను మెరుగుపరిచేలా, వినియోగదారుల అభిప్రాయాలను ప్రభావితం చేసేలా పనిచేస్తాయనే అంశంపై ఆయన చేసిన లోతైన అధ్యయనం, భవిష్యత్తు వ్యాపార వ్యూహాలకు ఉపయోగపడేలా ఉంటుంది తెలియజేశారు. ఈ పరిశోధన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పలు ప్రముఖ జర్నల్స్ లోప్రచురించబడినందుకు, అలాగే వివిధ రాష్ట్రాల్లో నిర్వహించిన కాన్ఫరెన్స్‌లలో ప్రజెంటేషన్ రూపంలో వివరించి విశేషమైన గుర్తింపు పొందినందుకు గర్వించదగిన విషయమని అన్నారు. ఈ సందర్భంగా డా. రాజిడి రామ్మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, ఆయన భవిష్యత్తు పరిశోధనలు మరింత శోభాయమానంగా ఉండాలని, విద్యారంగానికి, పరిశోధనా రంగానికి ఆయన మరిన్ని విశేష సాధనాలు అందించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకాడమీ డైరెక్టర్ డాక్టర్ అశోక్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మణి గణేష్, ఎంబీఏ విభాగ అధిపతి డాక్టర్ ఆరిఫ్, ఏవో సురేష్ ఇతర విభాగాధిపతులు ప్రభాకర్, స్వాతి ,డాక్టర్ నటరాజన్ , చొప్పరి వంశీ తదితరులు పాల్గొన్నారు.

# రామగిరి తహశీల్దార్‌కు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** రామగిరి మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ పి.సుమన్‌ను బీఆర్ఎస్ మండల శ్రేణులు శాలువాతో సత్కరించారు. మండలంలో గల స్థితిగతులపై తహశీల్దార్‌కు వివరించి సామాన్యులకు పైరవీలకు తావులేకుండా న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని వారు తహశీల్దార్‌ను కోరారు. విధి నిర్వహణలో నిక్కచ్చిగా ఉంటానని, పారదర్శకంగా పనులు చేపడతానని వివక్షకు తావుండదని ఈ సంధర్భంగా ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శెంకేషి రవిందర్, రైతుబంధు అధ్యక్షుడు మేదరవేని కుమార్‌యాదవ్, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు కాపురవేన భాస్కర్, గద్దల శంకర్, మాజీ సర్పంచ్‌లు బుర్ర శంకర్, గాజుల ప్రసాద్, పాశం ఓదెలు, మైదం కుమార్, మాజీ ఎంపీటీసీ రొడ్డ శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ దామెర శ్రీనివాస్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పథకాలను ఎరా చూపి భూములు లాక్కునే ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులు

**- కాంగ్రెస్ నాయకులకు భూముల విషయంలో హామీ ఇచ్చే దమ్ముందా...?**

**- బీజేపీ రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ డిమాండ్**



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** రత్నాపూర్, మేడిపల్లి శివారులో గల భూములను లాక్కునే ప్రయత్నంలో భాగంగానే, రత్నాపూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసి ఈ నాలుగు అభివృద్ధి పథకాలను ఎరగా చూపిస్తూ గ్రామ రైతులను, ప్రజలను మోసం చేస్తున్నారని బీజేపీ రామగిరి మండల అధ్యక్షుడు కొండు లక్ష్మణ్ అన్నారు. కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ ఇది ఒకవేళ అబద్ధమైతే కాంగ్రెస్ నాయకులు భూములు ఎక్కడికి పోవు అని హామీ ఇస్తూ ప్రెస్ నోట్ విడుదల చేసే దమ్ముందా అని అయన డిమాండ్ చేసారు.స్వయంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నామని ప్రకటిస్తే, కేవలం రత్నాపూర్ గ్రామానికి 330 పైచిలుకు కేటాయిస్తే మంథని నియోజకవర్గంలోని మిగతా గ్రామాల పరిస్థితి ఏంటో నాయకులు చెప్పగలరని ప్రశ్నించారు.రత్నాపూర్ గ్రామానికి చెందిన దళితులు గ్రామ రైతులు గతంలో ఇదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో తాము సాగు చేసుకునే సుమారు 180 ఎకరాల భూములను కోల్పోయామని గుర్తు చేసుకుంటున్నారు మళ్లీ అదే కాంగ్రెస్ ప్రభుత్వం కొద్దో గొప్ప ఉన్న భూములను కూడా లాక్కుంటుందేమోనని భయభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పుడు ఈ యొక్క భూమి విషయం గ్రామంలో పెద్ద చర్చనీయాంశమైంది దీనికి సంబంధించి కాంగ్రెస్ నాయకులు ఏమి జవాబు ఇస్తారని ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ఎరగా చూపిస్తున్న ఈ పథకాలు ప్రొసీడింగ్ కాపీలకే పరిమితం కానున్నాయి. ఎందుకంటే రెండు రోజుల్లో ఎమ్మెల్సీ ఎలక్షన్ కోడ్ వస్తుందని ముందే తెలిసి జనవరి 26వ తేదీన ముఖ్యమంత్రి ఈ పథకాలను ప్రారంభించడంలో మతలబు ఏమిటో కాంగ్రెస్ నాయకులు చెప్పగలరా అని ప్రశ్నిచ్చారు.

# శ్రేష్ఠ విద్యార్థులను అభినందించిన మంత్రి శ్రీధర్ బాబు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి అబాకస్, వేదిక్ పోటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన శ్రేష్ఠ కిడ్స్ ప్లే స్కూల్ విద్యార్థినిలను తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం అభినందించారు. పోటీలలో ఐదవ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీజని తృతీయ బహుమతి, ఒకటో తరగతి చదువుతున్న విద్యార్థిని హిమాన్సి ప్రథమ బహుమతి సాధించారు. వీరిని మంత్రి శ్రీధర్ బాబు అభినందించి, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రేష్ఠ ఎడ్యుకేషనల్ సొసైటీ సెక్రటరీ క్రాంతి కుమార్,పేరెంట్స్ కమిటీ మెంబర్ రంజిత్‌కుమార్, ఉమామహేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎన్పీడీసీఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఈ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** పెద్దపల్లి జిల్లాలో పనిచేస్తున్న ఎన్ పి డి సి ఎల్ మైనార్టీ ఉద్యోగుల క్యాలెండర్ను ఎస్ఈ మాధవరావు మంగళవారం ఆవిష్కరించారు. అలాగే జిల్లాలోని 14 మండలాల్లో పనిచేస్తున్న మైనార్టీ ఉద్యోగులు ప్రత్యేకంగా తయారు చేయించిన క్యాలెండర్ తో పాటు డైరీ ని ఆయన ఆవిష్కరించారు. ఆయా డైరీ క్యాలెండర్లను ఎస్ ఈ కార్యాలయంలో డి ఈ టెక్నికల్ రవీందర్ కు ఎకౌంట్స్ ఆఫీసర్ లక్పతి ,ఏడి కమర్షియల్ సుగుణయ్య, ఏఈ కమర్షియల్ ఆఫ్రిన్, డి ఈ ఆపరేషన్ పెద్దపల్లి తిరుపతి లకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా మైనార్టీ ఎన్పీడీసీఎల్ ఉద్యోగుల అధ్యక్షుడు సయ్యద్ అబ్జాల్, కార్యదర్శి ఎం ఏ రహీం, డివిజన్ అధ్యక్షుడు తహసీన్, డివిజన్ కార్యదర్శి, అహ్మద్ షరీఫ్, మంథని డివిజన్ అధ్యక్షులు సయ్యద్ షబ్బీర్ హుస్సేన్, కార్యదర్శి జహంగీర్, సయ్యద్ శంషొద్దీన్, షేక్ అబ్దుల్ మతిన్, మహమ్మద్ మునిర్ అలీ, ఏ ఈ సైఫుద్దీన్ ఏ ఈ, ముబార్షిత్, షారుక్, ఎండి వసీమ అలీ, అలిముద్దీన్, పఠాన్, మహమ్మద్ షఫి, సయ్యద్ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌తోనే పట్టభద్రుల సమస్యలు పరిష్కారమౌతాయి

## - ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ




**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం ఎల్ఎండీ కాలనీలోని జ్యోతిష్మతి ఇంజినీరింగ్ కళాశాలలో ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం బోధనా, బోధనేతర సిబ్బందితో నిర్వహించిన సమాశానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ..... ఈనెల 27న జరగనున్న పట్టభద్రుల కరీంనగర్, ఆదిలాబాద్ , నిజామాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాల ఎమ్మెల్సీ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపు కోసం పట్టభద్రులంతా కలిసికట్టుగా కృషి చేయాలని పట్టభద్రుల సమస్యలు పరిష్కారం ఒక్క కాంగ్రెస్ తోనే సాధ్యమని స్పష్టం చేశారు. పదేళ్ల పాలనలో బిఆర్ఎస్ విద్యారంగాన్ని భ్రష్టుపట్టించిందని, ఉపాధ్యాయ నియామకాలు చేపట్టకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడిందని ఎమ్మెల్యే కవ్వంపల్లి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన ఏడాదికే 56 వేల ఉద్యోగాలను భర్తీ చేసి నిరుద్యోగుల జీవితాల్లో వెలుగులు నింపిందని విద్యారంగం ఎదుర్కొంటున్న సమస్యలే కాక పట్టభద్రుల సమస్యలు తెలిసిన నరేందర్ రెడ్డిని గెలిపించుకోవాల్సిన అసవరం మనందరిపై ఉందన్నారు. అధ్యాపకునిగా జీవితాన్ని ప్రారంభించి అల్ఫోర్స్ విద్యాసంస్థల అధిపతిగా నరేందర్ రెడ్డి ఎదిగిన తీరు యువతకు ఆదర్శమని కవ్వంపల్లి సత్యనారాయణ కొనియాడారు.ఎమ్మెల్సీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ......పట్టభద్రులకు సేవ చేసే అవకాశం తనకు కల్పించి ఎన్నికల్లో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.పదేళ్ళ పాలనలో పట్టభద్రులకు న్యాయం చేస్తామని గొప్పలు చెప్పిన కేసీఆర్ తీరని అన్యాయం తలపెట్టడంతో విద్యారంగం నిర్వీర్యం అయిందని ఆరోపిస్తూ ఎన్నికల్లో గెలిపిస్తే నిరుద్యోగుల సమస్యల పరిష్కారం, ఉపాధ్యాయుల హక్కుల సాధన కోసం కృషి చేస్తానని వూట్కూరి నరేందర్ రెడ్డి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, బెజ్జంకి మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మనపల్లి శ్రీనివాస రావు, సిరిగినేని కొండల్ రావు, కొత్త తిరుపతి రెడ్డి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ వర్ధంతి వేడుకలు



**ధర్మపురి, ఫిబ్రవరి 11, (ది క్రైమ్ న్యూస్):** జన సంఘ వ్యవస్థాపకులు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ గారి వర్ధంతి సందర్భంగా ధర్మపురి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ పూర్వీకుడు భారతీయ భావజాలాన్ని వ్యాప్తి చేసిన మహానీయుడు పండిట్ జి, నిరాడంబరుడు జాతీయవాది ఏకాత్మత మానవతవాదాన్ని బిజెపికి అందించిన సిద్ధార్థకర్త అని గుర్తుచేశారు. అయన ప్రవచించిన అభ్యుదయ సిద్ధాంతాన్ని గతంలో మాజీ ప్రధాని అటల్ బిహార్ వాజ్పేయి ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోడీ ఆచరిస్తూ దేశంలో ప్రతి పేదవానికి కూడా తిండిబట్టలు మెరుగైన వైద్యం సదుపాయాలు కల్పించాలనే లక్ష్యంతో అనేక పథకాలు తీసుకొచ్చారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మరణించిన తర్వాత కూడా జీవిస్తారు కొందరు మరణించే వరకు జీవిస్తారు మన పడిట్ జి అని అలాంటి వారే ఈయన అని అన్నారు. పడిటి జి భారతీయ జనతా పార్టీ కి సిద్ధాంతాలు లేవన్న వారి నోర్లు మూపించడానికి ఏకాత్మత మానవతవాదం అనే సిద్ధాంతాన్ని ప్రతిపాదించాడని, అట్టడుగును పడి ఉన్న మానవుడు నైతిక సుఖంతో వర్ధిల్లు ఆధ్యాత్మికత దృష్టితో మానవసేవ చేయడం సరైన జీవిత విధానమని వాదించిన గొప్ప వ్యక్తి మన పడిత్ జి అని వారి సేవలను గుర్తు చేసుకోవడం మనందరి బాద్యత అని పట్టణ అధ్యక్షుడు భాస్కర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గాజు భాస్కర్, మండల అధ్యక్షులు కుమ్మరి తిరుపతి, జిల్లా కార్యదర్శి పిల్లి శ్రీనివాస్, ఓబీసీ మోర్చ జిల్లా కార్యదర్శి ఆకుల శ్రీనివాస్, మాజీ పట్టణ అధ్యక్షులు బెజ్జరపు లవన్ కుమార్, తిరుమందాస్ సత్యనారాయణ, సంఘీ మాధవ్, మండలజి సూరజ్, అనందస్ నవీన్, స్తంభం కాడి శ్యామ్, బాకీ అనిల్, అప్పం మల్లేష్, అప్పం శ్రీనివాస్, సుంకు మధుసూదన్, కాశెట్టి హరీష్, సోమిశెట్టి శివ సాయి, నరసయ్య, గడ్డం శంకర్, సోగాల కిషన్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# పరీక్ష సామాగ్రి, నిత్యవసర వస్తువులు పంపిణీ



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** మీటి ఈవెంట్స్ హైదరాబాద్ సీఈఓ అత్కాపురం తిరుపతి సంధ్యారాణి పెళ్లి రోజు సందర్భంగా వారి సహకారంతో నెలకు వంద ఆపదలో అండ అనే స్ఫూర్తితో నిర్వహిస్తున్న సింగరేణి యువ బలగం గురించి తెలుసుకొని వారి కుటుంబంలో జరిగే శుభ సందర్భాన్ని తోటి వారికి సహాయం చేయాలనే గొప్ప ఆలోచనతో సింగరేణి యువ బలగంను సంప్రదించగా బేగంపేట్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో పరీక్ష సామాగ్రి మరియు కెరీర్ గైడెన్స్ సంబంధించిన వివరాలతో కూడిన చాట్ ను పంపిణీ చేయడం జరిగింది. సింగరేణి యువ బలగం ప్రతినిధి మాట్లాడుతూ మేకల మారుతి యాదవ్ మాట్లాడుతూ పరీక్షలకు చదవడానికి ముందే గోల్ సెట్ చేసుకోవడం వల్ల చదవాలని అనిపిస్తుంది. చదివేటప్పుడు చదువుతున్న అంశాన్ని ఒక బొమ్మలాగా మనసులో వేసుకొంటే దేని తరువాత ఏమి రాయలో బాగా గుర్తు ఉంటుంది. చదివేటప్పుడు జవాబుల్లో ముఖ్యమైన అంశాలను వాటిని ఒక దగ్గర రాసుకోవడం వల్ల రివిజన్ చేసేటప్పుడు చాలా ఉపయోగపడుతుంది. ఏదైన సబ్జెక్ట్ లో సందేహం వస్తే మొదట మీరు ప్రయత్నం చేయండి, అప్పటికి అర్థం కాకపోతే అప్పుడు టీచర్ లను తెలుసుకోవాలి. పరీక్షల సమయంలో చదువుకోవాలి కదా అని తిండిని నిద్రని నిర్లక్ష్యం చేయకూడదు.పరీక్షల సమయంలో కూడా ఆరు గంటలపాటు నిద్ర ఉండేట్టు చూసుకోవాలి. నిద్ర మేల్కొని చదివితే తీరా పరీక్షముందు ఆరోగ్యం మీద ప్రభావం చూపుతుంది. తిండి విషయంలో కూడా తగుజాగ్రత్తలు తీసుకోవాలి. ఇట్టి సమయంలో పిల్లలకు వారి తల్లిదండ్రుల మద్దతు చాలా అవసరం ఎంతో ఉందని తెలిపారు. అలాగే పన్నూర్ గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి మూడు వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులను అందజేయడం జరిగింది. యువ బలగం ప్రతినిధి బుడిగే క్రాంతి మాట్లాడుతూ పెళ్లి రోజుని పురస్కరించుకొని సింగరేణి యువ బలగం ద్వారా సేవ కార్యక్రమాలు చేసే అవకాశం ఇచ్చిన మీటి ఈవెంట్స్ హైదరాబాద్ సీఈఓ అత్కాపురం తిరుపతి సంధ్యారాణిలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ రామకృష్ణ , మల్కాల భారత్ భవ్య, విమల, మదాసీ శ్రీను, కోమకుల శ్రీనివాస్, గౌడ సత్తయ్య, మండ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ప్రేరణ తరగతులను పరిశీలించిన డీఈఓ జనార్ధన్ రావు




**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం అన్నారంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు రాష్ట్రవ్యాప్తంగా టీ సాట్ ద్వారా నిర్వహిస్తున్న ఆన్లైన్ ప్రేరణ తరగతులను జిల్లా విద్యాశాఖ అధికారి జనార్దన్ రావు మంగళవారం పరిశీలించారు. విద్యార్థులు చక్కటి క్రమశిక్షణ కలిగి విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు అందరూ తప్పకుండా హాజరుకావాలని సూచించారు. ప్రత్యేకంగా పదవ తరగతి విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్నాక్స్ వినియోగించుకోవాలని, పరిక్షలు సమీపిస్తున్న తరుణంలో ఈనెల రోజులు చాలా కీలకమని విద్యార్థులకు ఉద్బోధించారు.ఉపాధ్యాయులు విద్యార్థులందరినీ దత్తత తీసుకుని వేకప్ కాల్స్ చేస్తూ విద్యాశాఖ సెక్రటరీ యోగితా రానా సూచించినట్లు వెనుకబడ్డ విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారి జీవితాలకు బాట వేయాలని సూచించారు. విద్యార్థుల తల్లిదండ్రులు కూడా తమ పిల్లలు క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరై ప్రతిరోజు విద్యార్థులు రాస్తున్న టెస్టుల ప్రగతిని రికార్డు చేస్తూ ఉపాధ్యాయులతో చర్చిస్తూ పిల్లలు ఉత్తీర్ణత పొందే విధంగా చూడాలని సూచించారు.కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయురాలు కొండ శైలజ, ఉపాధ్యాయులు జయేంద్ర రెడ్డి, కూర శ్రీనివాస్, జైపాల్ రెడ్డి, మురళీకృష్ణ, శ్రీవాణి, శైలజ, వీరన్న మమత తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ వినియోగదారులకు లోకల్ కోర్టు

**వీణవంక ఫిబ్రవరి 11 (ది క్రైమ్ న్యూస్):** జమ్మికుంట సబ్ డివిజన్ లోని వీణవంక సెక్షన్ కార్యాలయం ఆవరణంలో విద్యుత్ వినియోగదారుల లోకల్ కోర్టు ఏర్పరిచినట్టు టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారుల ఫోరం చైర్పర్సన్ తెలిపారు. ఈ లోకల్ కోర్టులో విద్యుత్ పునరుద్ధరణ, కాలిపోయిన ట్రాన్స్ఫార్మర్లు మార్చుట, ఓల్టేజ్ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపుదల, లోపాలు ఉన్న మీటర్లు మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ, సర్వీసు పేరు మార్పు, వాడకానికన్నా హెచ్ మొత్తంలో గల బిల్లులు, కేటగిరీ మార్పు, సర్వీసు రద్దు మొదలగు వాటికి సంబంధించి విద్యుత్ వినియోగదారుల వ్రాతపూర్వకంగా తమ ఫిర్యాదులు అందించవచ్చునని తెలిపారు ఈ ఫిర్యాదులు ఉదయం 10:30 నుండి మధ్యాహ్నం గం1.00 వరకు స్వీకరించబడునని అన్నారు. కావున టి జి ఎన్ పి డి సి ఎల్ విద్యుత్ వినియోగదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఎన్ వి వేణుగోపాల చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్పర్సన్ ఎన్ వి వేణుగోపాల చారి, కే రమేష్ (మెంబర్ -టెక్నికల్), ఆర్ చరణ్ దాస్ (మెంబర్-ఫైనాన్స్), ఎం రమారావు(ఇండిపెండెంట్ మెంబర్) తదితరులు పాల్గొన్నారు.ద

# పాము కాటుతో గొర్రెల కాపరి మృతి..!



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)పిబ్రవరి 11:** కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామానికి చెందిన కొయ్యడ రాజయ్య (53) అనే గొర్రెల కాపరి సోమవారం రాత్రి పాము కాటుకు గురై మృతి చెందాడు. ఇందుకు సంబందించిన వివరాలు ఇలా ఉన్నాయి. రామగుండం మండలం లక్ష్మీపురం శివారులో గొర్లను మెపడం కోసం మంద ఏర్పాటు చేసుకున్నారు. ఈ క్రమంలో మంద ఏర్పాటు చేసుకున్న ప్రదేశం ప్రక్కన నేలపై సదరు గొర్ల కాపరి నిద్రించాడు. ఈ క్రమంలో విష పురుగు పాము కాటు వేయడంతో సదరు వ్యక్తి అదే నిద్ర మత్తులో ప్రాణాలు వదిలాడు. సదరు బాధిత కుటుంబ సభ్యులు ఎన్. టీ. పీ. సీ పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయడంతో మృతుని భౌతిక కాయానికి గోదావరి ఖని ప్రభుత్వ ఆసుపత్రిలో పోస్టు మార్టం నిర్వహించారు మృతుడికి భార్య స్వరూప, కుమాలు రమేష్, సంజీవ్ లు ఉన్నారు. బాధిత కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు ఎన్. టీ. పీ. సీ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# చికిత్స పొందుతున్న మహిళను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** కమాన్ పూర్ గ్రామంనికి చెందిన దయ్యలా లక్ష్మిని కాంగ్రెస్ నాయకులు సోమవారం కరీంనగర్ ఆసుపత్రిలో పరామర్శించారు. ఆదివారం లక్ష్మికి బ్రెయిన్ స్ట్రోక్ రావడం వల్ల కరీంనగర్ కీయ హాస్పిటల్‌లో చేర్పించారు. చికిత్స విషయం తెలుసుకున్న కమాన్ పూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆమెను కరీంనగర్ వెళ్లి పరామర్శించారు.యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. పరామర్శించిన వారిలో పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి రంగు సత్యనారాయణ గౌడ్, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ నాయకులు మహమ్మద్ యూసుఫ్, కమాన్ పూర్ మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మల్యాల మహేష్ గౌడ్, సాయిరాం గౌడ్ఉన్నారు.రోగియొక్క ఆరోగ్య పరిస్థితులు తెలుసుకొని మెరుగైన వైద్యం అందించాలని డాక్టర్ పుల్లెల రాజేంద్రప్రసాద్‌ని కోవడం జరిగింది.

# మానకొండూర్‌లో పర్యటించిన ఎమ్మెల్సీ అభ్యర్థి సతీమణి అంజిరెడ్డి



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలంలో బిజెపి మండలాధ్యక్షుడు కంది రాజి రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ అభ్యర్థి చిన్నమైల్ రెడ్డి సతీమణి అంజి రెడ్డి వివిధ ప్రవేట్ విద్యాసంస్థల్లో పట్టభద్రుల ఓటర్లను కలిసి ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు చిన్మైల్ రెడ్డికి వేసి గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి సంగప్ప,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట రెడ్డి, రంగు భాస్కర్ చారి, జిల్లా నాయకులు మియాపురం లక్ష్మణ చారి, మొగిలి శ్రీనివాస్, మండల నాయకులు ఆరెల్లి శ్రీహరి, భాషా బోయిన ప్రదీప్ యాదవ్, నాయకులు సింగిరెడ్డి రమణారెడ్డి,తంగళ్ ,అశ్విన్ తేజ ,ఆదిమూలం శ్రీనివాస్ ,నందగిరి బలరాం ,ఆరేపల్లి సునంద్, మాదాసు కుమార్, దొంగల శ్రీధర్ బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు

## • ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్







**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 11(ది క్రైమ్ న్యూస్):** ఇసుకసురూలపై కఠినంగా వ్యవహారించాలని, కేసులు నమోదు చేసి కట్టుదిట్టం చేయాలని అధికారులను అదేశించిన మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ జిల్లా పరిధిలో అనుమతులు లేకుండా ఇసుకను అక్రమంగా రవాణా చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం కఠిన చర్యలు తప్పవని ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఇసుక అక్రమ రవాణా పై పోలీసు శాఖ దాడులు నిర్వహిస్తున్నాయని తెలిపారు. ఎవరైనా ఇసుక రవాణా చేస్తే కఠిన మయిన సెక్షన్స్ కింద ( పి డి పి పి యాక్ట్ , మైన్స్ యాక్ట్ ) కేసులు పెట్టడం జరుగుతుంది అని అన్నారు. ఇసుక అక్రమ రవాణా, నిరోధించేందుకు 100 కు డయల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. జిల్లాలో ఎవరైనా, ఎక్కడైనా ఇసుకను అక్రమంగా తరలించినా, అధిక ధరలకు విక్రయించినా అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. జిల్లాలో ప్రభుత్వం కేటాయించిన ఇసుక రీచ్‌లు, స్టాక్ పాయింట్ల భద్రత చర్యలు చేపట్టనున్నట్టు సూచించారు. పోలీసు వారి సూచనలకు విరుద్ధంగా ఎవరైనా తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ అనుమతి పొందిన వారికి మాత్రమే రాష్ట్రంలో ఇసుక తరలించేందుకు, విక్రయించేందుకు అనుమతి ఉందన్నారు. ఇతరులు ఎవరైనా తాము ఇసుక సబ్ కాంట్రాక్టర్స్ అని, ఇతర పేర్లతో ఎటువంటి లావాదేవీలు జరిపినా అటువంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ హెచ్చరించారు.

# స్వదేశీ మేళాలో ప్రారంభమైన ఉద్యోగ మహోత్సవ్...

## • ఉద్యోగ స్టాల్స్‌ను ప్రారంభించిన స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు



కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి11(ది క్రైమ్ న్యూస్): స్వదేశీ మేళాలో భాగంగా ఏర్పాటుచేసిన ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం కరీంనగర్ పట్టణం అంబేద్కర్ స్టేడియంలో ప్రారంభమైంది. ఇట్టి ఉద్యోగ మహోత్సవ్ ప్రోగ్రామ్స్ సందర్భంగా స్టేడియంలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను స్వదేశీ జాగరణ మంచ్ కన్వీనర్ ముక్క హరీష్ బాబు ప్రారంభించారు. 110 కంపెనీలు, వివిధ సంస్థలు ఇక్కడ ఉద్యోగ స్టాల్స్ ఏర్పాటు చేసిన నేపథ్యంలో దాదాపు 6000 నిరుద్యోగ యువతీ యువకులు జాబ్స్ కోసం రిజిస్ట్రేషన్లు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో స్వదేశీ మేళ బాధ్యులు ముక్క హరీష్ బాబు మాట్లాడుతూ స్వదేశీ జాగరణ మంచ్ ఆధ్వర్యంలో ఈ నెల 11 నుండి 16 వరకు అంబేద్కర్ స్టేడియంలో తలపెట్టిన స్వదేశీ మేళా ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే లక్ష్యంతో స్వదేశీ మేళ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా 6 రోజుల పాటు జరిగే ఈ స్వదేశీ మేళాలో దాదాపు 2 లక్షల మంది పాల్గొనేలా పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ప్రధానంగా దేశీయ ఉత్పత్తులను సంబంధించి ఇక్కడి స్టాల్స్ ఏర్పాటు చేయనున్నారని, 210కి పైగా స్టాల్స్ బుధవారం నుండి పూర్తిస్థాయిలో ప్రారంభమవు తయన్నారు. ఉద్యోగాల కల్పన కోసం 110 కంపెనీలు స్వదేశీ మేళాలో స్టాల్స్ ఏర్పాటు చేశారని , దాదాపు 1000 మందికి ఉద్యోగ కల్పన లక్ష్యంగా ఉద్యోగ మహోత్సవ్ కార్యక్రమం ఇక్కడ జరుగుతుందన్నారు. స్వదేశీ మేళా కో కన్వీనర్ కళ్లెం వాసుదేవరెడ్డి మాట్లాడుతూ స్వదేశీ మేళా ప్రోగ్రాంలో భాగంగా బుధవారం రోజున పది గంటల నుండి ఒంటిగంట వరకు పాలిటెక్నిక్ , ఇంజనీరింగ్ విద్యార్థులకు వర్క్ షాప్ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. దీనికి ముఖ్యఅతిథిగా పిటిసి సూపరింటెంట్ శ్రీనివాస సుంకర , మాజీ డిఆర్డిఓ డైరెక్టర్ డాక్టర్ సతీష్ రెడ్డి. , విజయానంద్ , ఇంద్రసేనారెడ్డి లాంటి ప్రముఖులు హాజరవుతారని తెలిపారు. సాయంత్రం వేళ ప్రతిరోజు సాంస్కృతి కార్యక్రమాలు 6 నుండి 9.30 వరకు ఉంటాయని పేర్కొన్నారు. ఇట్టి కార్యక్రమంలో స్వదేశీ మేళా బాధ్యులు మాధవరావు, గంప వెంకట్,, ఉట్కూరి రాధాకృష్ణారెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# జల్లారం గ్రామామును సందర్శిన

## • మంథని డీ.ఎల్.పీ.ఓ కొమ్మెర.సతీష్ కుమార్










**రామగిరి(ది క్రైమ్ న్యూస్), ఫిబ్రవరి11:** రామగిరి మండలం జల్లారం గ్రామపంచాయతీలో మంగళవారం మంథని డివిజనల్ పంచాయతీ అధికారి(డీ. ఎల్.పీ.ఓ) కొమ్మెర. సతీష్ కుమార్ పర్యటించారు. జల్లారం గ్రామామును సందర్శించి గ్రామపంచాయతీ రికార్డులనీ, పారిశుధ్య పనులను పరిశీలించారు. తదానంతరం గ్రామములో జరుగుచున్న శానిటేషన్ పనులను పరిశీలించి పంచాయతీ కార్యదర్శిని ఆదేశించి, సిబ్బంది కి తగు సూచనలు జరిచేసినారు. అలాగే 100%ఇంటి పన్నులు తేది 15.02.2025 వరకు వసూలు చెయ్యాలని ఆదేశించినారు. సెగ్రేషన్ షెడ్ నిర్వహణ పై పంచాయతీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేసి సక్రమంగా నిర్వహించవలెనని ఆదేశించినారు. అలాగే జీపీ నర్సరీని సందర్శించి వాటరింగ్ సక్రమంగా చేయవలెనని 100 శాతం మొలకేతే విధంగా చూడాలని పలు సూచనలు చేయనైనది. నిరంతరం ఇంటింటా చెత్త సేకరణ జరగాలని సెగ్రేషన్ షెడ్ లో సెగ్రిగేష ను ప్రక్రియ జరిగి, వర్మీ కంపోస్ట్ తయారు చేయాలని అన్నారు. ప్లాస్టిక్ లేదా డ్రై వేస్ట్ ను అమ్మి అట్టి డబ్బులు గ్రామ పంచాయతీ ఖాతా లో జమ చేయవలని సూచించారు. ఇంటి పన్ను వసూలు 100% పూర్తిచేసి గ్రామపంచాయతీ ఖాతాలో జమ చేయవలసినదిగా ఆదేశించినారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండి పారిశుధ్య కార్యక్రమాలు అయిన ఫాగింగ్ చేయించడం, బ్లీచింగ్ చల్లించడం, క్లోరినేషన్ చేయించడం తదితర పనులను నిరంతరం జరగాలని ఆదేశించినారు. వారి వెంట సంబంధిత పంచాయతీ కార్యదర్శి నజుమా సిబ్బంది పాల్గొన్నారు.

# గడువులోపు అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

## - జిల్లా అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



**గోదావరి ఖని టౌన్ (ది క్రైమ్ న్యూస్):** ఒప్పందంలో పేర్కొన్న గడువులోపు పురోగతిలో ఉన్న అన్ని అభివృద్ధి పనులు పూర్తి చేయాలని పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ ( స్థానిక సంస్థలు ) , రామగుండం నగర పాలక సంస్థ కమిషనర్ జె. అరుణ శ్రీ ఆదేశించారు. రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో మంగళ వారం సాయంత్రం ఇంజనీరింగ్ అధికారులు , కాంట్రాక్టర్ లతో సమావేశం నిర్వహించి అభివృద్ధి పనుల పురోగతిని సమీక్షించారు. ఈ సంధర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ బిల్లులు రికార్డ్ చేయడంలో ఉద్దేశ్య పూర్వకంగా జాప్యం చేసి కాంట్రాక్టర్లను అధికారులు , సిబ్బంది ఇబ్బంది పెట్టినట్లయితే ప్రత్యేకాధికారి గా వ్యవహరిస్తున్న జిల్లా కలెక్టర్ కు లేదా తనకు నేరుగా ఫిర్యాదు చేయాలని అన్నారు. పూర్తయిన పనికి సంబందించి రికార్డులు సాధ్యమైనంత త్వరగా నమోదు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. పనిలో నాణ్యతా ప్రమాణాలు పాటించకపోయినా, నిర్ణీతగడువులోగా పూర్తి చేయకపోయినా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు సదరు కాంట్రాక్టర్ల పేర్లను బ్లాక్ లిస్ట్ లో చేర్చడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన తరువాత కొత్త పనులను ప్రారంభించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ ఎస్ ఇ శివానంద్ , ఇ ఇ రామన్ తదితర ఇంజనీరింగ్ అధికారులతో పాటు పలువురు కాంట్రాక్టర్లు పాల్గొన్నారు.

# హత్యకు యత్నించిన వ్యక్తి అరెస్ట్




**గోదావరిఖని క్రైమ్ (ది క్రైమ్ న్యూస్):** కన్న కొడుకు, భార్యపై హత్యకు యత్నించిన భర్తను గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. వన్‌టౌన్ పోలీస్ స్టేషన్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వన్‌టౌన్ ఇన్‌స్పెక్టర్ ఇంద్రసేనా రెడ్డి అరెస్ట్ వివరాలను వెల్లడిరచారు. గోదావరిఖని గంగా నగర్‌కు చెందిన మడిపల్లి ఉదయ్ 2022లో జిఎం కాలనీకి చెందిన అనూష అనే అమ్మాయిని ప్రేమ వివాహం చేసుకున్నాడని తెలిపారు. వీరిద్దరూ 8 నెలల తరువాత మనస్పర్థాలు వచ్చి అనూష తల్లిగారి ఇంటికి వెళ్లిపోయిందని, వీరికి18 నెలల ఒక బాబున్నాడని తెలిపారు. భర్త వేధింపులు భరించలేక అనూష గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కేసు పెట్టడంతో భార్యాభర్తల మధ్య కేసు నడుస్తున్న క్రమంలో ఈ నెల 9న సాయంత్రం ఉదయ్ తన బ్కెక్ తీసుకొని జిఎం కాలనీలోని తన భార్య వద్దకు వచ్చి బ్కెక్‌తో గుద్ది హత్య చేసేందుకు యత్నించాడని చుట్టుపక్కల వారు అడ్డుకోవడంతో తప్పించుకొని పారిపోయిన అనూష ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఉదయ్‌పై హత్యాయత్నం కేసు నమోదు చేసి విచారించి, అరెస్ట్ చేసినట్లు, అతని వద్దనున్న ఒక కారు, బ్కెక్‌ను సీజ్ చేసినట్లు తెలిపారు.

# ఎన్ఎంఎంఎస్ స్కాలర్షిప్‌కు ఆదర్శ పాఠశాల విద్యార్థిని ఎంపిక



**ముత్తారం.ఫిబ్రవరి.11.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని దర్యాపూర్ ఆదర్శ పాఠశాల నుంచి రౌతు రితిష అను విద్యార్థిని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన ఎన్ఎంఎంఎస్ జాతీయ స్థాయి స్కాలర్షిప్ కు ఎంపిక అయిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ఆర్థికంగా వెనుకబడి ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే ప్రతిభ గల విద్యార్థులకు మరింత ప్రోత్సహించే ఉద్దేశ్యంతో కేంద్ర ప్రభుత్వం పాఠశాల విద్య,అక్షరాస్యత విభాగం,కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వశాఖ వారు 2008 నుండి ఎంపికైన విద్యార్థులకు తొమ్మిదవ తరగతి నుండి ఇంటర్ ద్వితీయ సంవత్సరం వరకు ప్రతి సంవత్సరం 12 వేల ఉపకార వేతనం అందజేస్తారని తెలిపారు. 2024 నవంబర్ 24న జరిగిన పరీక్షల ఫలితాలు విడుదల కావడంతో తెలంగాణ ఆదర్శ పాఠశాల 8 వ తరగతి చదువుతున్న విద్యార్థిని రౌతు రితీష జాతీయ ఉపకార వేతన పరీక్షలలో ప్రతిభ కనబరిచి ఎంపిక అయినట్లు వివరించారు. విద్యార్థి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పాఠశాల ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు..

# రామగిరి తహశీల్దార్‌కు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** రామగిరి మండలానికి నూతనంగా బదిలీపై వచ్చిన తహశీల్దార్ పి.సుమన్‌ను ఐఎన్టీయూసీ సింగరేణి కోల్ మైన్స్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ యూనియన్ సెంట్రల్ సెక్రెటరీ ఆర్.జి–త్రీ ఏరియా ఇన్చార్జి ఉడుత శంకర్ యాదవ్, బ్రాంచ్ సెక్రటరీ మల్లూరి మల్లారెడ్డిలు మర్యాద పూర్వకంగాకలసిశాలువాతోసత్కరించి అభినందనలు తెలిపారు. ఐఎన్టీయూసీ సింగరేణి కోల్మెన్స్ కాంటాక్ట్ వర్కర్స్ అండ్ లేబర్ యూనియన్. సెంట్రల్ సెక్రెటరీ ఆర్ జి త్రీఏరియా ఇన్చార్జి ఉడుతశంకర్ యాదవ్, బ్రాంచ్ సెక్రటరీమల్లూరి మల్లారెడ్డిలు రామగిరిమండలంలోనిఅసంఘటిత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు ఇటుక బట్టీలలో పనిచేసే వలస కార్మికుల పైన శ్రద్ధ వహించి వారి యొక్క సమస్యలు పరిష్కరించాలని రామగిరి తహసిల్దార్‌ని కోరడం జరిగిందని అన్నారు.

# ఎరువులు దుకాణాలను తనిఖీ చేసిన ఏవో



**ముత్తారం.ఫిబ్రవరి.11.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని అడవి శ్రీరాంపూర్, ముత్తారం, మచ్చుపేట గ్రామాల్లోని ఎరువులు,విత్తన దుకాణాల్లో మండల వ్యవసాయాధికారి అనూష మంగళవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో భాగంగా దుకాణాల్లో నిల్వ ఉన్న ఎరువులు పరిశీలించారు. రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలను అందించాలని, రశీదులు ఇవ్వాలని సూచించారు. ఎంఆర్పిధరల ప్రకారమేఎరువులను,విత్తనాలను విక్రయించాలని, ఎవరైనా అధిక ధరలకు విక్రయిస్తే తగిన చర్యలుంటాయని అన్నారు.

# పట్టభద్రుల అభివృద్ధి నా ధ్యేయం

## • పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు





**కరీంనగర్ టౌన్, ఫిబ్రవరి11(ది క్రైమ్ న్యూస్):** ఎమ్మెల్సీ ఎలక్షన్స్ ప్రచారంలో భాగంగా కరీంనగర్ జిల్లాలో కొత్తపల్లి,గంగాధర మండలాలలో పట్టభద్రులను కలిసి ప్రచారం నిర్వహించారు అనంతరం జగిత్యాల జిల్లా కేంద్రంలోని కోర్టు బార్ అసోసియేషన్‌లో ప్రచారం నిర్వహించారు తమ సొంత గ్రామమైన జన్నారం మండలం కలమడుగులో శ్రీశ్రీశ్రీ నర నారాయణ స్వామివారిని దర్శించుకుని పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆలయ అర్చకులు నరేంద్ర శర్మ లోకేష్ శర్మ గారి తీర్థప్రసాదాలు స్వీకరించి వారి ఆశీస్సులు తీసుకున్నారు కలమడుగులో నిర్వహిస్తున్న వాలీబాల్ టోర్నమెంటును ప్రారంభించారు జన్నారం మంచిర్యాలలో పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అధిక మెజారిటీతో గెలిపించాలని ఓట్లను అభ్యర్థించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ స్వతంత్ర అభ్యర్థి యాదగిరి శేఖర్ రావు.

# దొంగ బాబాకు దేహశుద్ధి... పోలీసులకు అప్పగింత

**తిమ్మాపూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని గ్రామాల్లో హనుమాన్ మాలధారణ వేషంలో ప్రజలను మోసం చేస్తున్నారన్న అనుమానంతో గ్రామస్థులు నకిలీ స్వాములను పట్టుకుని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగించిన ఘటన మంగళవారం చోటుచేసుకుంది. మండలంలోని మల్లాపూర్, మన్నెంపల్లి గ్రామాల్లో సోమవారం ఆంజనేయ స్వామి వేషధారణలో నలుగురు నకిలీ స్వాములు మీకు మీ పిల్లలకు దోషం ఉందంటూ మహిళలకు మాయమాటలు చెప్పి దోష నివారణకు తాయిత్తులు కడతామని నమ్మబలికి పలువురి వద్ద నగదు,ఫోన్ పే రూపేనా వసూలు చేసుకుని పరారీ అయినారు. అదే విధంగా మంగళవారం మల్లాపూర్ గ్రామంలో ఇద్దరుదొంగ స్వాములు మాయ మాటలతో మోసం చేసేందుకు ప్రయత్నిస్తున్న తరుణంలో అనుమానం వచ్చిన గ్రామస్తులు వెంబడించి పట్టుకునే ప్రయత్నంలో ఇద్దరిలో ఒక్కరు పరారీ కాగా, పక్కం మల్లేష్ ఖమ్మం జిల్లాకు చెందిన వ్యక్తిని పట్టుకుని దేహశుద్ధి చేసి,ఎల్ఎండీ పోలీసులకు అప్పగించగా నిందితుడిని తిమ్మాపూర్ తహసిల్దార్ వద్ద పోలీసులు హాజరుపరచి బైండోవర్ చేశారు.



# ట్రాక్టర్లను అడ్డుకున్న గ్రామస్తులు



**ముత్తారం.ఫిబ్రవరి.11.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని మానేరు వాగు దారిలో మంగళవారం గ్రామస్తులు ఇసుక ట్రాక్టర్లను అడ్డుకున్నారు.ముత్తారం మండలంలో రెండు ఇసుక రీచ్ లలో ఉచితంగా ఇసుక రవాణా చేసుకోవచ్చని ప్రభుత్వం అనుమతులు ఇచ్చింది. ఇసుకను ట్రాక్టర్ల ద్వారా తరలించడం వల్ల గ్రామంలో ప్రమాదాలు జరుగుతున్నాయని,రోడ్లు పాడవు తున్నాయని, ముఖ్యంగా రహదారి వెంట ఉన్న పంట పొలాల్లో దుమ్ము, దూళి పడి పొలాలు దెబ్బతింటున్నాయని ఇసుక నడుస్తున్నన్ని రోజులు రోడ్డుకి నీరు పట్టించే వరకు ట్రాక్టర్లను ఆపుతామని ట్రాక్టర్ యజమానులతో గ్రామస్తులు అన్నారు.


# టిబిపై ప్రజలకు అవగాహన



**ముత్తారం.ఫిబ్రవరి.11.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని మచ్చుపేట సబ్ సెంటర్ పరిధిలోని మచ్చుపేట,లక్కారం గ్రామాల్లో మంగళవారం వంద రోజుల నిక్షయ్ శివిర్ టిబిపై ప్రజలకు అవగాహన కల్పించారు.టిబి వ్యాధి ఏ విధంగా వస్తుంది,దాన్ని ఎలా గుర్తించాలి,దాని నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పోస్టర్ల ద్వారా వివరించారు.ముఖ్యంగా 60 సంవత్సరాలు పైబడిన వారికి షుగర్,వెయిట్ లాస్, స్మోకర్స్, గుట్కా,డ్రింకింగ్ చేసే వారికి గత ఐదు సంవత్సరాల్లో టిబి పాజిటివ్ వచ్చి మందులు వాడిన వారు,వారితో కాంటాక్ట్ అయిన వారికి తెమడ కలెక్ట్ చేసి పెద్దపల్లి టీ హబ్ కు పంపిం చారు.2030లోపు టిబి వ్యాధిని పూర్తిగా నిర్మూలించే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో పబ్లిక్ హెల్త్ నర్స్ గ్రేస్ మణి, ఎంఎల్.హెచ్.పి బొల్లం దీప్తి,హెల్త్ అసిస్టెంట్ ఎం.శ్రీనివాస్, ఎఎన్ఎం పుష్పలత, వరలక్ష్మి, వైద్య సిబ్బంది, తదితరులున్నారు.

## ఓబులాపూర్‌లో పోలీసుల మీకోసం కార్యక్రమం

**ఇల్లంతకుంట (ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం ఓబుళాపూర్‌లో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ సూచన మేరకు మంగళవారం సాయంత్రం పోలీసులు "మీ కోసం " కార్యక్రమాన్ని నిర్వహించారు. సిరిసిల్ల రూరల్ సిఐ.ఆర్ మొగిలి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై సైబర్ నేరాలు, గంజాయి, ట్రాఫిక్ నిబంధనలు,ఆపదలో డయల్ 100, మూఢ నమ్మకాలపై యువతకు ప్రత్యేక అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో స్థానిక ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్, విపిఓ తిరుపతి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబానికి జక్కని సంజయ్ కుమార్ పరామర్శ



**శంకరపట్నం (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం కన్నాపూర్ కు చెందిన నర్సింగోజు మహేంద్రాచారి ఇటీవల గుండెపోటుతో మృతి చెందగా మృతుడి కుటుంబ సభ్యులను బీసీ ఆజాది ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ మంగళవారం పరామర్శించారు.చిన్నతనంలో తండ్రిని కోల్పోయిన నవీన్ కు ధైర్యం చెప్పి బీసీ కుల వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన మహేంద్రచారి చిన్న వయసులో మరణించడం భాదాకరమని వారి కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతూ బీసీ కులాల వారికి భరోసా వర్తింప చేసేందుకు పోరాటం చేస్తామని అన్నారు. కార్యక్రమంలో బహుజన నాయకులు దేవునూరి భాస్కర్, బీసీ ఆజాది ఫెడరేషన్ నాయకులు బొంగొని అభిలాష్, బొంగొని హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## జేఎన్టీయూహెచ్ కళాశాల ప్రిన్సిపాల్‌కు సన్మానం



**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** ఇటీవలి కాలంలో బదిలీపై మంథని జేఎన్టీయూహెచ్ కళాశాలకు ప్రిన్సిపాల్ గా వచ్చిన విష్ణువర్ధన్ ను ఐఎన్టీయూసీ సింగరేణి కోల్ మైన్స్ కాంట్రాక్ట్ వర్కర్స్ అండ్ అవుట్సోర్సింగ్ లేబర్ యూనియన్ సెంట్రల్ సెక్రటరీ ఉడుత శంకర్ యాదవ్,అర్జీ-త్రి ఏరియా బ్రాంచ్ సెక్రటరీ మల్లూరి మల్లారెడ్డి లు జేఎన్టీయూ మంథని కాలేజీలో మర్యాద పూర్వకముగా కలిసి శాలువాతో సత్కరించి స్వాగతం తెలియజేసినారు. నాయకులు మాట్లాడుతూ మంథని జేఎన్టీయూహెచ్ కళాశాలలో ఔట్సోర్సింగ్ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పైన చర్చించి జేఎన్టీయూ ప్రైవేట్ సెక్యూరిటీ ఎదుర్కొంటున్న సమస్యల పైన మాట్లాడడం జరిగిందని అన్నారు. సత్వరమే వారి యొక్క సమస్యలు పరిష్కరిస్తానని తెలియజేయడం జరిగిందని తెలిపారు.

# మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి పరామర్శ



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలం మద్దికుంటకు చెందిన నల్లగొండ అఖిల కుటుంబ సభ్యులను మంగళవారం ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ పరామర్శించారు. అఖిల మరణానికి దారితీసిన పరిస్థితుల గురించి కుటుంబ సభ్యలను అడిగి తెలుసుకని చిన్నవయసులోనే అఖిల మృతిచెందడంపై విచారం వ్యక్తం చేస్తూ అఖిల కుటుంబానికి ఎమ్మెల్యే కవ్వంపల్లి తన ప్రగాడ సానుభూతిని వ్యక్తంచేశారు.కాంగ్రెస్ మండలాద్యక్షుడు నందగిరి రవీంద్రచారి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, గ్రామశాఖ అధ్యక్షుడు కె.శ్రీనివాస్ ,పార్టీ నాయకులు బుర్ర శ్రీధర్, కెక్కెర్ల శ్రీనివాస్, హరీష్, రాజు, సతీష్, కూకట్ల బక్కయ్య, అచ్యుత్ తదితరులు ఎమ్మెల్యే వెంట పరామర్శలో పాల్గొన్నారు.

# అక్రమ ఇసుక ట్రాక్టర్ పట్టివేత

## - నిందితుల రిమాండ్

**ఇల్లంతకుంట(ది క్రైమ్ న్యూస్):** రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం కందికట్కూర్ వద్ద మంగళవారం సాయంత్రం అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పోలీసులు పట్టుకున్నారు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పోత్తూర్ గ్రామ శివారులో గల బిక్కవాగు నుండి ఇల్లంతకుంటకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను పట్టుకొని ఇసుకతో సహా ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కి తరలించి స్వాదీన పరుచుకుని ఇసుకను తరలిస్తున్న రంగు రజినీకాంత్ (36)మామిండ్ల పర్శరాములు(42)అనే నిందితులపై కేసు నమోదు చేసి రిమాండ్ చేసినట్లు ఇల్లంతకుంట ఎస్ఐ కదిరే శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.



# ఓటమి భయంతో లోకల్ బాడీ ఎన్నికలను వాయిదా వేస్తుంది కాంగ్రెస్

## - బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు జివి రామకృష్ణారావు



**మానకొండూర్ (ది క్రైమ్ న్యూస్):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండలకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షుడు జీవి రామకృష్ణారావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమంలో టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ బిఆర్ఎస్ పార్టీకి అభ్యర్థే లేదని, బిఆర్ఎస్ పార్టీ కథమైందని అనడం మహేష్ కుమార్ గౌడ్ కు రాజకీయంపై అవగాహన లేదని స్పష్టమైందన్నారు. కాంగ్రెస్ ఏడాది పాలనలో ప్రజాదరణ, నమ్మకం కోల్పోయి ప్రభుత్వం అట్టర్ ఫ్లాప్ అయిందేకాక బిఆర్ఎస్, బిజెపి ఒకటేనని అనడం మహేష్ కుమార్ అవివేకానికి నిదర్శనమని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఓటమి భయం పట్టుకొని లోకల్ బాడీ ఎన్నికలను వాయిదా వేస్తూ వస్తోందని, రానున్న లోకల్ బాడీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, లోకల్ బాడీ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మెజార్టీ స్థానాల్లో ఘన విజయం సాధించి తీరుతుందని జోష్యం చెప్పారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ అభ్యర్థి నామినేషన్ వేసే కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, నాయకులు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించారని ఆరోపించారు.కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి తాళ్లపల్లి శేఖర్ గౌడ్, నాయకులు గోపాల్ రెడ్డి, శాతరాజు యాదగిరి, పిట్టల మధు,గుర్రం కిరణ్ గౌడ్, నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌కు సంబంధించిన బెంచీలు ఎన్నికల కోడ్ ఉన్నదృష్ట తక్షణమే తొలగించాలి

## - రామగిరి ఎమ్మార్వో కి వినతి పత్రం

## - నాగేపెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య

**రామగిరి(ది క్రైమ్ న్యూస్)ఫిబ్రవరి 11:** రామగిరి మండలంలోని ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్నటువంటి బీఆర్ఎస్ కు సంబంధించిన బెంచీలు ఎన్నికల కోడ్ ఉన్నదృష్ట తక్షణమే తొలగించాలని నాగేపెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది.రామగిరి మండల కేంద్రంలో ఎన్నికల కోడ్ అమలు కావడం లేదని తెలంగాణలోని ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన ప్రధానంగా నిత్యం మండల అధికారులు ఉండే రామగిరి మండల కేంద్రంలోని తాసిల్దార్ కార్యాలయంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ కు సంబంధించిన బెంచీలు దర్శనమిస్తున్నాయి. రామగిరి మండలం లోని ఎమ్మార్వో కార్యాలయంలో ఉన్నటువంటి టిఆర్ఎస్ కు సంబంధించిన బెంచీలు ఎన్నికల కోడ్ ఉన్నదృష్ట తక్షణమే తొలగించాలని పక్కాగా ఎన్నికల నియమావళిని అమలు చేయాలని నాగేపెల్లి మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య కోరారు.



# నేడు ఇంగ్లాండ్‌తో మూడో వన్డే

స్పోర్ట్స్

### ప్రయోగాలు చేయనున్న టీమ్ ఇండియా

### తుది జట్టులో 3 మార్పులు చేసే అవకాశం

### రాహుల్ ప్లేస్‌లో పంత్ ఆడే చాన్స్

### క్లీన్?స్వీప్?పై టీమ్ఇండియా గురి!

2025 ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు ఇంగ్లాండ్‌తో జరుగుతున్న మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో భారత క్రికెట్ జట్టు అద్భుత విజయాలు సాధిస్తోంది. కటక్‌లోని బారాబతి స్టేడియంలో జరిగిన రెండో వన్డేలో ఇంగ్లాండ్‌పై భారత్ నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. సిరీస్‌లో చివరి, మూడో మ్యాచ్ నేడు అహ్మదాబాద్‌లో జరగనుంది. అయితే ఇప్పటికే 2-0 లీడ్‌తో సిరీస్ గెలవడంతో, టీమ్ ఇండియా మ్యాచ్‌లో కొన్ని ప్రయోగాలు చేయవచ్చు. ముఖ్యంగా తుది జట్టులో 3 మార్పులు చేసే అవకాశం ఉంది. ఇంగ్లాండ్‌పై వరుసగా 249, 305 పరుగుల లక్ష్యాలను భారత్ సులువుగానే ఛేదించింది. కొన్ని తడబాట్లు ఎదురైనా బలమైన బ్యాటింగ్ లైనప్ చివరికి పని పూర్తి చేసింది. ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫిబ్రవరి 19న ప్రారంభం కానుంది. దీంతో భారత్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగమైన ఆటగాళ్లను టెస్ట్ చేయడానికి చివరి వన్డేని ఉపయోగించుకోవచ్చు. అటాకింగ్ బ్యాటింగ్, అద్భుతమైన వికెట్ కీపింగ్ స్కిల్స్ ఉన్నా సరే రెండు వన్డేలలో రిషబ్ పంత్‌కి అవకాశం లభించలేదు. రెండు మ్యాచుల్లో వికెట్ కీపర్- బ్యాటర్ కేఎల్ రాహుల్‌కి ఛాన్స్ ఇచ్చారు.

అయితే ఈ సిరీస్‌లో రాహుల్ పెద్దగా ప్రభావం చూపలేకపోయాడు. పంత్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగంగా ఉన్నాడు. పెద్ద టోర్నమెంట్‌కు ముందు అతనికి అంతర్జాతీ మ్యాచ్ అవకాశం ఇవ్వాలని భారత్ భావించవచ్చు. దీంతో చివరి వన్డేలో రాహుల్ ప్లేస్‌లో పంత్ ఆడే అవకాశం ఉంది. ఫియర్‌లెస్ స్ట్రోక్ ప్లే, ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోగల సామర్థ్యం పంత్ సొంతం. అతడు ఒక మ్యాచ్-విన్నర్. కానీ ఛాంపియన్స్ ట్రోఫీలో సీనియారిటీకి ప్రాధాన్యం ఇస్తే, ట్రోఫీలో రాహుల్ ఆడుతాడు. అతనికి బ్యాకప్‌గా పంత్ వెళ్లే అవకాశం ఉంది. మ్యాచ్ పరిస్థితులు లేదా రాహుల్ గాయపడితే పంత్ బరిలో దిగవచ్చు. భారత లెఫ్ట్ ఆర్మ్ రిస్ట్ స్పిన్నర్ కుల్దీప్ యాదవ్ ఈ సిరీస్‌లో మొదటి వన్డే ఆడాడు. కానీ రెండో వన్డేలో వరుణ్ చక్రవర్తికి అవకాశం ఇచ్చారు. కుల్దీప్ గాయం కారణంగా చాలా కాలం క్రికెట్‌కి దూరంగా ఉన్నాడు. గత సంవత్సరం స్పోర్ట్స్ హెర్నియా సర్జరీ చేయించుకున్నాడు. కోలుకున్న తర్వాత మొదటి వన్డేలో అవకాశం లభించింది. కానీ ఆ మ్యాచ్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. అయితే కుల్దీప్ ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో భాగమైనందున, టోర్నమెంట్‌కు ముందు అతనికి మరొక అవకాశం ఇవ్వవచ్చు. ఛాంపియన్స్ ట్రోఫీ జట్టులో లేనప్పటికీ, మొదటి రెండు వన్డేలలో అర్ష్‌దీప్ సింగ్ కంటే హర్షిత్ రాణాకు ప్రాధాన్యత లభించింది. ఏదేమైనా భారత్‌కి వన్డేల్లో అర్ష్‌దీప్ సింగ్ కీలకమైన బౌలర్. టీ20లలో తన సత్తా ఏంటో నిరూపించుకున్నాడు. బంతిని స్వింగ్ చేయగలడు, డెత్ ఓవర్లలో పరుగులు కట్టడి చేయగలడు. అతని వేరియేషన్లు బ్యాటర్లకు సవాలు విసురుతాయి. అతనికి ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధం కావడానికి చివరి వన్డేలో ఛాన్స్ ఇవ్వవచ్చు. మొదటి వన్డేలో ఆడిన స్పిన్నర్ కుల్‌దీప్ యాదవ్ కూడా ఈ మూడో వన్డేలో ఆడొచ్చు. తొలి రెండు మ్యాచ్‌ల్లో ఆడిన అక్షర్ పటేల్, రవీంద్ర జడేజా స్థానాల్లో కుల్దీప్ యాదవ్, సుందర్‌ను తీసుకునే అవకాశం ఉంది. యశస్వి జైశ్వాల్ మళ్లీ బెంచ్ కే పరిమితం అవ్వొచ్చని సమాచారం. కటక్ వన్డేతో స్టార్ బ్యాటర్, కెప్టెన్ రోహిత్ శర్మ ఫామ్‌లోకి రావడం భారత్‌కు కలిసొచ్చే అంశం. 90 బంతుల్లోనే రోహిత్ 119 పరుగుల చేశాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో అత్యంత వేగంగా 11 వేల పరుగులు చేసిన రెండో ఆటగాడిగా రోహిత్ శర్మ రికార్డు సృష్టిస్తాడు. సచిన్, రికీ పాంటింగ్, సౌరభ్ గంగూలీ, జాక్వెస్ కలిస్ వంటి దిగ్గజాల కంటే వేగంగా 11 వేల పరుగులు పూర్తి చేసిన ఆటగాడిగా హిట్‌మ్యాన్ నిలుస్తాడు. ఈ అరుదైన జాబితాలో విరాట్ కోహ్లీ అగ్రస్థానంలో ఉన్నాడు. కోహ్లీ 222 ఇన్నింగ్స్‌ల్లోనే ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు రోహిత్ 259 ఇన్నింగ్స్‌ల్లో 10 వేల 987 పరుగులు చేశాడు.గత కొంతకాలంగా పేలవమైన ఫామ్‌తో సతమతమౌతున్న విరాట్ కోహ్లీ కూడా అహ్మదాబాద్ వన్డేతో ఫామ్ అందుకోవాలని అభిమానులు ఆశిస్తున్నారు. వన్డేల్లో 14 వేల పరుగుల మైలురాయికి కోహ్లీ 89 పరుగుల దూరంలో ఉన్నాడు. మరోవైపు చివరి మ్యాచ్‌లోనైనా నెగ్గి ఛాంపియన్స్ ట్రోఫీకి ఆత్మవిశ్వాసం కూడగట్టుకోవాలని ఇంగ్లాండ్ జట్టు భావిస్తోంది. నరేంద్రమోదీ స్టేడియంలో భారత్ చివరి వన్డే మ్యాచ్ 2023 నవంబర్ 19న ఆడింది. ఆస్ట్రేలియాతో జరిగిన వన్డే ప్రపంచకప్ ఫైనల్‌లో భారత్ 6 వికెట్ల తేడాతో ఓటమిపాలై మూడోసారి విశ్వవిజేతగా నిలిచే అవకాశాన్ని చేజార్చుకుంది. బుధవారం మధ్యాహ్నం ఒంటి గంటన్నరకు మ్యాచ్ ఆరంభం కానుంది.



## భారీ రికార్డుపై రోహిత్ కన్ను

11,000 పరుగులకు అడుగు దూరంలో రోహిత్

ఇంగ్లాండ్?తో రెండో వన్డేలో టచ్?లోకి వచ్చిన టీమ్ఇండియా రోహిత్ శర్మ మరో భారీ రికార్డ్?పై కన్నేశాడు. వన్డేల్లో ఓ అరుదైన రికార్డుకు హిట్?మ్యాన్? అతి చేరువలో ఉన్నాడు. మరో 13 పరుగులు చేస్తే వన్డేల్లో వేగంగా 11,000 పరుగులు చేసిన రెండో ఆటగాడిగా నిలుస్తాడు. అయితే రోహిత్ శర్మ ఇప్పటివరకు 267 వన్డేల్లో 49.27 సగటుతో 10,987 పరుగులు చేశాడు. ఇందులో 32 సెంచరీలు, 57 హాఫ్ సెంచరీలు ఉండటం విశేషం. కాగా, వన్డేల్లో అత్యంత వేగంగా 11వేల పరుగులు చేసిన జాబితాలో స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ ముందున్నాడు. అతడు 222 మ్యాచ్?ల్లోనే ఈ మైలురాయి అందుకున్నాడు. ఆ తర్వాతి స్థానాల్లో సచిన్, పాంటింగ్ వరుసగా ఉన్నారు. రోహిత్ శర్మ తాజా శతకంలో పలు రికార్డులను బద్దలు కొట్టాడు. వన్డే క్రికెట్?లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో టాప్-10లోకి దూసుకొచ్చాడు. రాహుల్ ద్రవిడ్ (10,889 పరుగులు, 318 ఇన్నింగ్స్ లు)ను అధిగమించి హిట్ మ్యాన్ పదో స్థానంలో నిలిచాడు. ప్రస్తుతం రోహిత్ 10,964 పరుగులు (264 ఇన్నింగ్స్ లు)చేశాడు.ఇక భారత్- ఇంగ్లాండ్ మధ్య మూడో వన్డే బుధవారం జరగనుంది. హిట్?మ్యాన్ మరోసారి విజృంభిస్తే, ఈ మ్యాచ్?లోనే అతడు ఈజీగా ఈ మైలురాయి అందుకునే ఛాన్స్ ఉంది. మూడో మ్యాచ్?కు అహ్మదాబాద్ నరేంద్ర మోదీ స్టేడియం వేదిక కానుంది.



## విరాట్ కోహ్లీ రికార్డును బద్దలు

### వన్డేల్లో 7000 పరుగులు చేసిన కేన్ విలియమ్సన్



ఛాంపియన్స్ ట్రోఫీ-2025కు ముందు న్యూజిలాండ్ స్టార్ ప్లేయర్ కేన్ విలియమ్సన్ అద్భుతమైన ఫామ్ కనబరుస్తున్నాడు. ప్రస్తుతం పాకిస్తాన్‌లో సౌతాఫ్రికా, న్యూజిలాండ్, పాక్ ట్రై సిరీస్ జరుగుతోంది. ఈ సిరీస్‌లో భాగంగా పాక్‌తో జరిగిన తొలి మ్యాచ్‌లో హాఫ్ సెంచరీతో సత్తాచాటిన కేన్.. నిన్న (ఫిబ్రవరి 10) సౌతాఫ్రికాతో జరిగిన రెండో మ్యాచ్‌లోనూ అద్భుత ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 72 బాల్స్‌లో సెంచరీ సాధించాడు. ఆడుతుంది వన్డే మ్యాచ్ అయినప్పటికీ.. టీ20 రేంజ్‌లో బ్యాటింగ్ చేశాడు కేన్. దీంతో ఐదేళ్ల తర్వాత వన్డేలో కేన్ సెంచరీ సాధించడం విశేషం. మొత్తంగా ఈ ఇన్నింగ్స్‌లో 113 ఆడి.. 13 ఫోర్లు, 2 సిక్స్‌లతో 133 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచాడు. అతడితో పాటు డెవాన్ కాన్వే(97) కీలక ఇన్నింగ్స్ ఆడారు. దీంతో సౌతాఫ్రికా సెట్ చేసిన 305 పరుగుల లక్ష్యాన్ని కివీస్ కేవలం 4 వికెట్లు మాత్రమే కోల్పోయి 48.4 ఓవర్లలో చేధించింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 304 పరుగులు చేసింది. దక్షిణాఫ్రికా బ్యాటర్లలో డెబ్యూ ప్లేయర్ మాథ్యూ బ్రీట్జ్‌కే విధ్వంసకర సెంచరీతో చెలరేగాడు.148 బంతుల్లో.. 11 ఫోర్లు, 5 సిక్సర్లతో 150 పరుగులు చేశాడు. అతడితో పాటు వియాన్ ముల్డర్ (64), జాసన్ స్మిత్ (41) కూడా రాణించారు. కివీస్ బౌలర్లలో మాట్ హెన్రీ , ఓ రూర్కే తలా రెండు వికెట్లు పడగొట్టగా..బ్రాస్‌వెల్ ఓ వికెట్ సాధించాడు. ఇక ఈ మ్యాచ్‌లో అద్భుత ఇన్నింగ్స్ ఆడిన విలియమ్సన్ ఓ అరుదైన రికార్డును తన సొంతం చేసుకున్నాడు. వన్డేల్లో అత్యంత వేగంగా 7000 పరుగులు చేసిన రెండో బ్యాటర్‌గా విలియమ్సన్ రికార్డు సృష్టించాడు. 159 ఇన్నింగ్స్‌లలో కేన్ ఈ ఫీట్ సాధించాడు. ఇప్పటివరకు ఈ రి?కార్డు విరాట్ కోహ్లి(161 ఇన్నింగ్స్‌లు) పేరిట ఉండేది. తాజా ఈ మ్యాచ్‌తో కోహ్లి రికార్డును విలియమ్సన్ బ్రేక్ చేశాడు. అయితే కివీస్ తరపున ఈ ఫీట్ సాధించిన తొలి క్రికెటర్ మాత్రం కేన్ మామనే కావడం విశేషం.

## సెంచరీతో చెలరేగిన రహానె

రంజీలో ముంబయి కెప్టెన్ అజింక్య రహానె అదరగొట్టాడు. తాజాగా 200వ మ్యాచ్ ఆడుతోన్న అతడు మరో అద్భుతమైన సెంచరీతో మెరిశాడు. 12 ఫోర్ల సాయంతో 160 బంతుల్లో దీన్ని పూర్తి చేశాడు. దీంతో క్రికెట్ అభిమానులు అతడి ప్రదర్శన తీరుపై సోషల్ మీడియా వేదికగా ప్రశంసలు కురిపిస్తున్నారు. ప్రస్తుతం హరియాణా - ముంబయి మధ్య రంజీ ట్రోఫీ క్వార్టర్ ఫైనల్ మ్యాచ్ జరుగుతోంది. ఈ మ్యాచ్ లోనే రహానె అద్భుత శతకంతో ఆకట్టుకున్నాడు. ఫస్ట్ క్లాస్ కెరీర్‌లో అతడికిది 200వ మ్యాచ్. అలానే ఇది 41వ సెంచరీ కావడం విశేషం. ఈ శతకం బాదిన తర్వాత అతడు ఇంకొంత సేపులో క్రీజులో ఉండి 108 పరుగుల వద్ద ఔట్ అయ్యాడు. రహానె శతకం తోడవ్వడంతో.. తొలి ఇన్నింగ్స్ లో లభించిన 14 పరుగుల లీడ్ కలిపి హరియాణా ముందు 354 పరుగుల భారీ లక్ష్యాన్ని ఉంచింది ముంబయి. సెకెండ్ ఇన్నింగ్స్‌లో 339 పరుగులకు ఆలౌట్ అయింది. రహానె.. సూర్యకుమార్ యాదవ్‌తో (70) కలిసి నాలుగో వికెట్‌కు 129 పరుగులు, శివమ్ దూబేతో (48) కలిసి ఐదో వికెట్‌కు 85 పరుగులు నమోదు చేశాడు. అంతకుముందు హరియాణా తొలి ఇన్నింగ్స్‌లో 301 పరుగులు చేసి ఆలౌట్ అయింది. కెప్టెన్ అంకిత్ కుమార్ (136) సెంచరీతో మెరిశాడు. ముంబయి తొలి ఇన్నింగ్స్ లో 315 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ ఇన్నింగ్స్ లో రహానెతో పాటు చివర్లో వచ్చిన షమ్స్ ములానీ (91), తనుశ్ కోటియన్ (97) మంచిగా రాణించి తృటిలో సెంచరీ మిస్ చేసుకున్నారు.



## భారత్, పాకిస్థాన్ మ్యాచ్‌లకు అంపైర్లుగా పాల్ రిఫీల్, ఇల్లింగ్ వర్త్

### థర్డ్ అంపైర్ గా మైకేల్ గాఫ్

### ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ లీగ్ మ్యాచ్ ల అంపైర్ల వివరాల ప్రకటన

చిరకాల ప్రత్యర్థులు ఇండియా, పాకిస్థాన్ మధ్య వన్డే మ్యాచ్ ఈనెలలోనే జరుగనుంది. దుబాయ్ స్టేడియంలో ఈనెల 20న ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీలో భాగంగా లీగ్ మ్యాచ్ లో ఇరుజట్లు తలపడనున్నాయి. ఇరుజట్ల మధ్య మ్యాచ్ అంటే ఎంత హై ఓల్టేజ్ ఉంటుందో చెప్పడానికి వీలు లేకుండా ఉంటుంది. పైగా, గత ఎడిషన్ ఫైనల్లో తనను ఓడించి కప్పు సాధించిన పాక్ పై ప్రతీకారం తీర్చుకోవాలని భారత్ పట్టుదలగా ఉంది. ఇక తాజాగా ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీకి సంబంధించి లీగ్ మ్యాచ్ ల అంపైర్ల వివరాలను ప్రకటించింది. భారత్, పాకిస్థాన్ మధ్య మ్యాచ్ కు ఆన్ ఫీల్డ్ అంపైర్లుగా పాల్ రిఫీల్, రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ వ్యవహరించనున్నారు. థర్డ్ అంపైర్ గా మైకేల్ గాఫ్, ఫోర్త్ అంపైర్ గా అడ్రియన్ హోల్డ్ స్టాక్, మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఇక, మెగాటోర్నీకిం ఎంపికైన భారత రిఫరీ జవగళ్ శ్రీనాథ్, అంపైర్ నితిన్ మీనన్ వ్యక్తిగత కారణాలతో తప్పుకున్నారు. ఈనెల 19 నుంచి న్యూజిలాండ్, పాక్ జట్ల మధ్య జరిగే లీగ్ మ్యాచ్ తో మెగటోర్నీ ఆరంభమవుతుంది. ఈ మ్యాచ్ ద్వారా దాదాపు 8 ఏళ్ల తర్వాత టోర్నీ మళ్లీ జరుగనుంది. ఇక తొలి మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా షర్ఫుద్దౌలా ఇబ్నే షాషిద్, రిచర్డ్ కెటిల్ బ్రూ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా జొయెల్ విల్సన్, ఫోర్త్ అంపైర్ గా అలెక్స్ వార్ఫ్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా అండ్రూ పైక్రాఫ్ట వ్యవహరిస్తారు. ఇక ఈనెల 23న బంగ్లాదేశ్ తో భారత్ అమీతుమీ తేల్చుకోనుంది. ఈ మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా అడ్రియన్ హోల్డ్ స్టాక్, పాల్ రిఫీల్ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా రిచర్డ్ ఇల్లింగ్ వర్త్, ఫోర్త్ అంపైర్ గా మైకేల్ గాఫ్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ వ్యవహరిస్తారు. మర్చి 2న న్యూజిలాండ్ తో భారత్ చివరి లీగ్ మ్యాచ్ ఆడనుంది. ఈ మ్యాచ్ కు ఆన్ ఫీల్డు అంపైర్లుగా మైకేల్ గాఫ్, రిచర్డ్ ఇల్లింగ్ వర్త్ వ్యవహరించనున్నారు. టీవీ అంపైర్ గా అడ్రియన్ హోల్డ్ స్టాక్, ఫోర్త్ అంపైర్ గా పాల్ రిఫీల్ బాధ్యతలు నిర్వర్తిస్తారు. మ్యాచ్ రిఫరీగా డేవిడ్ బూన్ నియమితులయ్యారు. టోర్నీలో పాల్గొంటున్న ఎనిమిది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి ఆడుతున్నాయి. గ్రూప్ -ఏలో ఇండియా, పాకిస్థాన్, న్యూజిలాండ్, బంగ్లాదేశ్, గ్రూప్-బిలో ఆస్ట్రేలియా, ఇంగ్లాండ్, సౌతాఫ్రికా, ఆఫ్ఘనిస్తాన్ ఆడుతున్నాయి. లీగ్ దశలో టాప్ -2లో నిలిచిన జట్లు సెమీస్ కు అర్హత సాధిస్తాయి. ఇక టోర్నీలో భారత్ తన లీగ్ మ్యాచ్ లను దుబాయ్ లో ఆడుతుంది. ఒకవేళ నాకౌట్ కు అర్హత సాధిస్తే ఆ మ్యాచ్ లు కూడా దుబాయ్ లోనే నిర్వహిస్తారు. ఈ టోర్నీని రెండుసార్లు గెలిచి భారత్, ఆసీస్ అత్యంత విజయ వంతమైన జట్లుగా నిలిచాయి. 2017లో చివరిసారిగా ఫైనల్ చేరిన భారత్, పాక్ చేతిలో ఘోరంగా ఓడిపోయింది. ఈసారి గెలిచి టోర్నీలో హ్యాట్రిక్ సాధించాలని పట్టుదలగా ఉంది.

## జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్లు ప్రదర్శన

### తెలంగాణ ఖాతాలో పదో పతకం

38వ జాతీయ క్రీడల్లో తెలుగు అథ్లెట్లు మంచి ప్రదర్శన చేస్తున్నారు. ఈ క్రమంలోనే తెలంగాణ ఖాతాలో పదో పతకం వచ్చి చేరింది. ఈ క్రీడల్లో మంచిగానే రాణించిన తెలంగాణ టేబుల్ టెన్నిస్ (టీటీ) టీమ్ కు కంచు పతకం దక్కింది. పురుషుల జట్టు ఈ కాంస్య పతకాన్ని అందుకుంది. క్వార్టర్స్‌లో 3-2 తేడాతో ఉత్తర్ ప్రదేశ్‌పై విజయం సాధించిన తెలంగాణ జట్టు.. సెమీస్ లో మాత్రం ఓడిపోయింది. ఈ సెమీ ఫైనల్ లో మహారాష్ట్రపై 0-3 తేడాతో పరాజయం పాలవ్వడంతో కాంస్యంతో సరిపెట్టుకుంది. ఈ బ్రాంజ్ మెడల్ అందుకున్న టీమ్ లో అలీ మొహమ్మద్, సూరావజ్జుల స్నేహిత్, స్వర్ణేందు చౌధురీ, మొహమ్మద్ అలీ, సంతోష్ రమేశ్ కుమార్ ఉన్నారు. తొలి రౌండ్ లో 6-11, 7-11, 9-11 తేడాతో జశ్ మోదీపై స్నేహిత్ ఓడిపోగా... రెండో మ్యాచ్‌లో 9-11, 9-11, 6-11 తేడాతో రీగన్ చేతిపై మొహమ్మద్ అలీ ... మూడో రౌండ్ లో 12-10, 1-11, 9-11, 3-11 తేడాతో చిన్మయ సోమయ్యపై స్వర్ణేందు చౌధురీ పరాజయం చెందారు. మరో సెమీస్ లో తమిళనాడు జట్టు కూడా 2-3 తేడాతో వెస్ట్ బంగాల్ చేతిలో ఓడిపోయి కాంస్యాన్ని దక్కించుకుంది. సరిపెట్టుకుంది. ఇక తుది పోరులో వెస్ట్ బంగాల్ 3-0 తేడాతో మహారాష్ట్రపై విజయం సాధించి గోల్డ్ మెడల్ సొంతం చేసుకుంది. మహిళల ఈవెంట్ లోనూ పశ్చిమ బంగాల్ జట్టే పసిడిని ముద్దాడింది.

# కేవలం 49 బంతుల్లో 160 పరుగులు

### మార్టిన్ గుప్టిల్ అద్భుతమైన ఇన్నింగ్స్



రాయ్‌పూర్‌లోని షహీద్ వీర్ నారాయణ్ సింగ్ అంతర్జాతీయ స్టేడియంలో 38 ఏళ్ల బ్యాట్స్‌మన్ అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. ఈ బ్యాట్స్‌మన్ కేవలం 49 బంతుల్లోనే ఫోర్లు, సిక్సర్లతో అజేయంగా 160 పరుగులు చేశాడు. బౌలర్లు తమ శాయశక్తులా ప్రయత్నించారు. కానీ, ఈ బ్యాట్స్‌మన్ తుఫాన్ ఇన్నింగ్స్‌ను శాంతింపజేయలేకపోయారు. ఇక మ్యాచ్ పరిస్థితి ఎలా ఉందంటే, ప్రత్యర్థి జట్టు కలిసి ఈ బ్యాట్స్‌మెన్ చేసినంత స్కోర్ కూడా చేయలేకపోయారు. నిజానికి, లెజెండ్ 90 లీగ్ 8వ మ్యాచ్ ఛత్తీస్‌గఢ్ వారియర్స్ వర్సెస్ బిగ్ బాయ్స్ యునికారి మధ్య జరిగింది. అదే మ్యాచ్‌లో, ఒక బ్యాట్స్‌మన్ ఫోర్లు, సిక్సర్లు కొట్టడం ద్వారా తుఫాను ఇన్నింగ్స్ ఆడాడు. నిజానికి, ఈ పరుగుల బాణసంచా లెజెండ్ 90 లీగ్ మ్యాచ్‌లో అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్ అయిన న్యూజిలాండ్ మాజీ బ్యాట్స్‌మన్ మార్టిన్ గుప్టిల్ బ్యాట్ నుంచి కనిపించింది. గుప్టిల్ బౌలర్లను ఏమాత్రం కనికరం లేకుండా చిత్తు చేశాడు. ఛత్తీస్‌గఢ్ వారియర్స్ తరపున ఆడుతున్న మార్టిన్ గుప్టిల్ కేవలం 49 బంతుల్లో 12 ఫోర్లు, 16 సిక్సర్లతో 160 పరుగులు చేశాడు. ప్రత్యర్థి జట్టు ఈ ఇన్నింగ్స్‌కు సమానమైన స్కోరు కూడా చేయలేకపోయింది. ప్రత్యర్థి జట్టు 15 ఓవర్లలో 151 పరుగులు మాత్రమే చేసి 89 పరుగుల తేడాతో మ్యాచ్‌ను కోల్పోయింది. ఈ తుఫాన్ ఇన్నింగ్స్‌తో, గుప్టిల్ అంతర్జాతీయ క్రికెట్‌లో కూడా ఇలాంటి బౌలర్లపై ఆధిపత్యం చెలాయించిన రోజులను ఫ్యాన్స్ గుర్తు చేశాడు. వారియర్స్ ముందుగా బ్యాటింగ్ ఎంచుకున్న తర్వాత న్యూజిలాండ్ మాజీ లెజెండ్ స్టేడియంలో సంచలనం సృష్టించాడు. ఆరంభం బాగాలేదు. కానీ, ఈ అనుభవజ్ఞుడైన ఓపెనర్ కేవలం 21 బంతుల్లోనే తన అర్ధ సెంచరీని సాధించాడు. ఇక 12వ ఓవర్‌లో బీభత్సం చేశాడు. ఇషాన్ మల్హోత్రా ఓవర్‌లో 29 పరుగులు చేసి కేవలం 34 బంతుల్లోనే సెంచరీ పూర్తి చేశాడు. దీనితో, అతను లెజెండ్ 90 లీగ్‌లో సెంచరీ చేసిన తొలి ఆటగాడిగా కూడా నిలిచాడు. అతని తదుపరి అర్ధ సెంచరీ కేవలం 13 బంతుల్లోనే వచ్చింది. అతను చేసిన 160 నాటౌట్ ఇన్నింగ్స్ ఈ టోర్నమెంట్‌లో అత్యధిక వ్యక్తిగత స్కోరుగా నిలిచింది. గుప్టిల్ 326.53 అసాధారణ స్ట్రైక్ రేట్‌తో బ్యాటింగ్ చేశాడు. అతనికి రిషి ధావన్ మద్దతు ఇచ్చాడు. అతను 42 బంతుల్లో 76 పరుగులతో నాటౌట్‌గా నిలిచి అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడాడు. వీరిద్దరూ కలిసి 240 పరుగుల అజేయ భాగస్వామ్యాన్ని నెలకొల్పారు. ఇది టోర్నమెంట్‌లో అత్యధికంగా నిలిచింది. దీంతో, వారియర్స్ జట్టు నిర్ణీత 15 ఓవర్లలో వికెట్ నష్టపోకుండా 240 పరుగులు చేసి రికార్డు సృష్టించింది. ఈ టోర్నమెంట్ చరిత్రలో ఇదే తొలి 200ం స్కోరు కావడం గమనార్హం. భారీ లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో బిగ్ బాయ్స్ యునికార్న్ కఠినమైన సవాలును ఎదుర్కొంది. ప్రత్యర్థి బ్యాట్స్‌మెన్స్ స్కోరు బోర్డు ఒత్తిడిలో విఫలమయ్యారు. జతిన్ సక్సేనా వికెట్ కోల్పోవడంతో వారికి చాలా పేలవమైన ఆరంభం లభించింది. ఆ తర్వాత వెంటనే, కెప్టెన్ ఇషాన్ మల్హోత్రా కూడా అభిమన్యు మిథున్ బంతికి ఔటయ్యాడు. సౌరభ్ తివారీ (37), రాబిన్ బిష్ట్ (55 నాటౌట్) ప్రయత్నించినా, జట్టు 151/4 మాత్రమే చేరుకోగలిగింది. 89 పరుగుల తేడాతో ఈ అద్భుతమైన విజయంతో, ఛత్తీస్‌గఢ్ వారియర్స్ వరుసగా మూడో విజయాన్ని సాధించి పట్టికలో అగ్రస్థానానికి చేరుకుంది.

# విశ్వేజ

# సవాళ్లే బీజాలై.. సరికొత్త యంత్రాలై!



కాలేజీల్లో హ్యాపీడేస్ ఎంజాయ్ చేసే సాదాసీదా విద్యార్థులు కాదు వాళ్లు..తమ చుట్టూ ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలను వెదుకుతూ ఆంత్రప్రెన్యూర్లుగా ఎదగాలని కలలు కంటున్నారు. ఆ కలలను సాకారం చేసుకునే దిశగా అడుగులు వేస్తున్నారు. దైనందిన జీవితంలో ఎదురయ్యే సవాళ్లనే తమ ప్రయోగాలకు బీజాలుగా చేసుకుని అధునాతన పరికరాలు, యంత్రాలకు రూపమిస్తున్నారు. తాజాగా యంగ్-కాన్ఫెడరేషన్ ఆఫ్ ఉమెన్ ఆంత్రప్రెన్యూర్ ప్రకటించే నగదు బహుమతిని గెలుచుకోవడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించిన అంకుర సంస్థలపై ఈ వారం స్టార్టప్ స్టోరీ. అధ్యాపకులిచ్చిన ప్రాక్టికల్స్ అసైన్‌మెంట్ రిపోర్టులు రాయడానికే పరిమితం కాకుండా ప్రయోగాలను ఆచరణలోకి తీసుకువచ్చి సర్వీస్ ప్రొవైడర్లుగా మారుతున్నారు కొందరు విద్యార్థులు. గర్భిణులకు వైద్యసేవలను ఒకేచోట అందించాలని 'బద్రుకా' విద్యార్థుల బృందం ప్రెగాకేర్ ప్రాజెక్టును ఆవిష్కరిస్తే.. ధాన్యం ఆరబెట్టడానికి అధునాతన పరికరాన్ని తయారుచేశారు 'సీబీఐటీ' విద్యార్థులు.

ప్రెగాకేర్‌తో గర్భిణులు సురక్షితం.. బద్రుకా కాలేజీలో బీబీఏ చదువుతున్న మిర్యానం రిషిత, మాళవిక పడవ, మిథాలీ సిన్హా, వొర్రే అభిషేక్ శెట్టి బృందం గర్భిణులకు సేవలు అందించడంలో దాగి ఉన్న బిజినెస్ కాన్సెప్ట్‌ను అభివృద్ధి చేశారు. నెలలు నిండుతున్నవారికి మెడికేషన్, డాక్టర్ కన్సల్టేషన్, వైద్యపరీక్షలు, న్యూట్రిషన్, మెంటల్ వెల్‌బీయింగ్, డెలివరీ, పోస్ట్ డెలివరీ సేవలను కలిపి అందించే ప్రాజెక్టును తీర్చిదిద్దారు. అందుకు కావాల్సిన టెక్నాలజీ, నెట్‌వర్క్‌తోపాటు మ్యాన్‌పవర్, స్కిల్స్‌తో సమగ్ర ప్రాజెక్టుగా 'ప్రెగాకేర్'ను మెంటార్ మిథేశ్ సాయంతో డిజైన్ చేశారు. హైదరాబాద్ లాంటి నగరాల్లో ఈ సేవలను పూర్తిస్థాయిలో అందుబాటులోకి తీసుకువచ్చేందుకు స్టార్టప్‌ను ప్రారంభించారు. వైద్యరంగంలో ఇలాంటి సేవలు అందించే అప్లికేషన్లు, సంస్థలు ఇప్పటికే ఉన్నప్పటికీ గర్భిణులకు మాత్రమే ఈ తరహా సేవలు అందించే సంస్థలు లేవని చెబుతున్నది 'ప్రెగాకేర్' ఫౌండర్ బృందం. ముఖ్యంగా గర్భిణులకు అందించే వైద్యసేవల్లో ఎదురయ్యే ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని దీనిని డిజైన్ చేశామని బృంద సభ్యురాలు రిషిత చెబుతున్నది. 'ప్రస్తుతం ఇంక్యుబేషన్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసుకున్నాం. ప్రాజెక్టు కాన్సెప్ట్‌పై పేటెంట్ కోసం కూడా దరఖాస్తు చేశాం. ప్రెగాకేర్ ద్వారా ఎలాంటి ఇబ్బందులు లేకుండా డెలివరీకి అవసరమైన సేవలను పొందే వీలు ఉంటుంది. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన తర్వాత మా సేవలను విస్తరిస్తాం' అంటున్నది రిషిత. 'సామాన్యులకు అందుబాటులో ఉండే ధరల్లోనే సేవలు అందిస్తాం!' అంటున్నారు ప్రెగాకేర్ ఫ్రెండ్స్. ధాన్యం ఎండబెట్టే ఆధునిక యంత్రం... ఆరుగాలం కష్టపడి ధాన్యం పండించే రైతులకు అడుగడుగునా గండాలే. పంటను విక్రయించే సమయంలో అన్నదాతలకు అత్యంత కీలకమైనది సానుకూల వాతావరణం. పంట కోసిన తర్వాత రోడ్లకు ఇరువైపులా ధాన్యాన్ని పోసి ఆరబెట్టడం మనం చూస్తుంటాం. ఆ దారిన పరచిన వరికుప్పలు, మక్కజొన్న గుట్టలు చూసిన బీటెక్ విద్యార్థినికి అధునాత ఎయిర్ డ్రయర్‌ను తయారుచేయాలనే ఆలోచన కలిగింది. గింజలను శాస్త్రీయంగా స్కాన్ చేసి, అమ్మకానికి సరిపడా తేమశాతంతో ఆరబెట్టేలా 'ధాన్యగుణ' పరికరాన్ని తోటి విద్యార్థులతో కలిసి డిజైన్ చేసింది. సీబీఐటీలో బీటెక్ చదువుతున్న శృతిలయ, భవ్యశ్రీ, వర్షితతోపాటు మరికొందరు ఇంక్యుబేషన్ సెంటర్ మెంటార్ల సహకారంతో 'ధాన్యగుణ'ను డెవలప్ చేశారు. గంటల వ్యవధిలోనే వేగంగా ధాన్యాన్ని ఆరబెట్టడంతోపాటు, గింజల్లోని టాక్సిన్లను తొలగించడం ధాన్యగుణ ప్రత్యేకత. నీట మునిగిన ధాన్యం గింజలను సైతం ఆరబెట్టడానికి వీలు ఉండేలా దీన్ని తీర్చిదిద్దారు. తక్కువ నిర్వహణ వ్యయంతో ఎక్కడికైనా తీసుకెళ్లేలా డెవలప్ చేసిన ఈ ఎయిర్ డ్రయర్%ూ% రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని చెబుతున్నది 'ధాన్యగుణ' బృందం. ప్రస్తుతం ఈ తరహా యంత్రాలు మార్కెట్లో ఉన్నప్పటికీ అవన్నీ పోర్టబుల్, మూవబుల్ ఎయిర్ డ్రయర్స్ కాదని చెబుతున్నారు. వాటితో పోల్చితే దీని ధర తక్కువ అని.. రూ.50 వేల లోపే ఉంటుందని, రవాణా ఖర్చులతో కలిపి రూ.60 వేలు ఖరీదు చేస్తుందని తెలిపారు. రైతులకు తక్కువ ఖర్చుతో సేవలను అందించేందుకు సిద్ధమవుతున్నట్టు ధాన్యగుణ కో ఫౌండర్ శృతిలయ వివరించింది. యంగ్-కోవే అండతో.. ఆంత్రప్రెన్యూర్‌షిప్ వైపు అడుగులు వేస్తున్న ఈ విద్యార్థులకు యంగ్-కోవే అండగా నిలుస్తున్నది. తెలంగాణవ్యాప్తంగా ఉన్న 100కు పైగా కాలేజీలతో ఈ సంస్థ నెట్‌వర్క్ కలిగి ఉన్నది. విద్యార్థుల్లో స్టార్టప్ ఆలోచనలను గుర్తించి, వారు పారిశ్రామిక నైపుణ్యాలను పెంపొందించుకునేలా కృషి చేస్తున్నది. ఏటా ఫెమ్‌ప్రెన్యూర్ పేరిట ప్రత్యేక పోటీలను నిర్వహించి ఉత్తమ ఆలోచనలకు నగదు పురస్కారంతోపాటు నేరుగా తమ వద్దే ఇంక్యుబేట్ అయ్యేందుకు అవసరమైన ఆర్థిక, వ్యాపార మెలకువలు నేర్పుతున్నది. ఈ రెండే అత్యున్నతం.. యంగ్-కోవే ఈ ఏడాది నిర్వహించిన ఫెమ్‌ప్రెన్యూర్ పోటీలకు వచ్చిన 33 స్టార్టప్ ఆలోచనల్లో ప్రెగాకేర్, ధాన్యగుణ ఉత్తమమైనవిగా నిలిచాయి. పోటీకి వచ్చిన అన్ని ఆలోచనలను పలు దఫాలుగా వడబోసి ఆరింటిని ఎంపిక చేశారు. అందులోంచి బెస్ట్ ఆఫ్ త్రీ ఎంపిక చేయగా 'ప్రెగాకేర్' మొదటి స్థానంలో, 'ధాన్యగుణ' రెండో స్థానంలో నిలిచాయి. భవిష్యత్తులో పూర్తిస్థాయిలో వాణిజ్య కార్యకలాపాలను ప్రారంభించేందుకు అవసరమైన సహకారం యంగ్-కోవే ఇస్తుందని, సుస్థిర వాణిజ్య, వ్యాపార కార్యకలాపాలు నిర్వహించే స్థాయికి విద్యార్థులను తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్టు యంగ్-కోవే చైర్మన్ శ్రీనిత్య వెల్లడించారు.



## ప్రతీరోజూ 7గంటల కంటే తక్కువ సమయం నిద్రపోవటం వలన ఏం జరుగుతుంది?

నిద్ర... మానవ జీవితంలో అతి ముఖ్యమైన భాగం. ప్రతిరోజు ఎనిమిది గంటలు నిద్ర లేకపోతే మనిషి ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతిరోజు అవసరమైనంత నిద్రపోయిన వారు ఆరోగ్యంగా ఉంటారు. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చాలామంది అర్థరాత్రి వరకు మెలకువగా ఉండి ఎప్పుడో పడుకుంటారు. వారు కనీసం 7గంటల పాటు కూడా నిద్రపోరు. అయితే దాని ప్రభావం వారి శరీరం పైన పడుతుందనే విషయాన్ని వారు గమనించరు. కానీ ఇది నిజం. 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే జరిగేదిదే ప్రతిరోజు ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోయిన వారిలో రకరకాల సమస్యలు వస్తాయి. శారీరక, మానసిక సమస్యలతో వారు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో కూడా సమయం దొరకడం లేదు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తి 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే అతనికి అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు దానం, కడియంకు బిగ్ షాక్ ఇచ్చిన రేవంత్ రెడ్డి తక్కువ సమయం నిద్రపోతే ఆరోగ్యానికి హాని ఏడు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోతే అది మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం 7 గంటల సమయం కంటే తక్కువ నిద్రపోయే వ్యక్తి వేగంగా బరువు పెరుగుతారు. నిద్ర చక్రంలో ఆటంకాలు ఏర్పడతాయి. ఇవి మానసిక రుగ్మతలకు కూడా కారణమవుతాయి. ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల వారిలో ఒత్తిడి, టెన్షన్ పెరుగుతుంది. డిప్రెషన్ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. సరిపోను నిద్రపోతే శరీరం రిపేర్ 7 గంటలకంటే తక్కువ నిద్రపోయే వ్యక్తులు ఉదయం తాజా అనుభూతిని చెందరు. శరీరంలో అలసట అలాగే ఉంటుంది. రాత్రి సమయంలో నిద్ర పోయినప్పుడు మన శరీరంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు రిపేర్ చేయబడతాయి. సరిగ్గా నిద్రపోని వారిలో శరీరం రిపేర్ కాదు. ఫలితంగా అనారోగ్యం వస్తుంది. శరీరం నుంచి టాక్సిన్స్ బయటకు పోవు. నిద్రలేమితో వచ్చే రోగాలివే శరీరంలో విషపదార్థాలు చేరడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతోపాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఫలితంగా ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఉరుకుల పరుగుల జీవితంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఈరోజు ఏడు నుంచి ఎనిమిది గంటలసేపు కచ్చితంగా నిద్ర పోవాలి.

# 'సామాన్య శాస్త్రానికి' తను ఒక మారుపేరు!



సైన్స్‌ను సామాన్యుల దగ్గరికి తీసుకుపోవడానికి 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి ఫాల్కీ. 'సైంటిఫిక్ స్టోరీ టెల్లర్'గా దేశవిదేశాల్లో పేరు తెచ్చుకున్న జాహ్నవి సైన్స్‌కు సంబంధించిన డాక్యుమెంటరీలు తీసింది. పుస్తకాలు రాసింది. 'అడగడం' 'తెలుసుకోవడం' అనే ప్రక్రియ జాహ్నవికి ఎంతో ఇష్టమైనది. ఆమెకు బాగా నచ్చే మాట.. రైట్ క్వశ్చన్. రిసర్చ్ వర్క్ నుంచి కెరీర్‌కు సంబంధించి డైరెక్షన్‌ను మార్చుకోవడం వరకు 'రైట్ క్వశ్చన్' అనేది ఆమెకు ఎంతో ఉపయోగపడింది. అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరకు తీసుకెళ్లింది. అక్కడ భారతదేశ శాస్త్ర సాంకేతిక చరిత్రను అధ్యయనం చేసింది. ఆ చరిత్రపై బాగా ఇష్టాన్ని పెంచుకుంది. తాను తెలుసుకున్న విషయాలను, తన అభిప్రాయాలను నలుగురితో పంచుకోవడానికి వివిధ మాధ్యమాలను ఎంచుకుంది. 'బాంబే యూనివర్శిటీ'లో సివిక్స్ అండ్ పాలిటిక్స్ చదువుకున్న జాహ్నవి 'జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీస్'లో సైన్స్ అండ్ టెక్నాలజీ హిస్టరీలో డాక్టరేట్ చేసింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం ద్వారా సామాజిక కోణంలో సైన్స్‌ను అర్థం చేసుకుంది. ఆమె మాటల్లోనే చెప్పాలంటే 'సైన్స్ అనేది ఒంటరి కాదు' సైన్స్‌ను ప్రభావితం చేసే అంశాలు సమాజంలో ఎన్నో ఉంటాయి. ఆ అంశాలకు సైన్స్‌కు మధ్య ఉండే అంతః సంబంధాన్ని లోతుగా అధ్యయనం చేసింది. 'అటోమిక్ స్టేట్ బిగ్ సైన్స్ ఇన్ ట్వంటీయత్ సెంచరీ ఇండియా' పుస్తకం జాహ్నవికి ఎంతో పేరు తెచ్చింది. 'కీ కాన్సెప్ట్స్ ఇన్ మోడ్రన్ ఇండియన్ స్టడీస్'కు కో ఎడిటర్‌గా వ్యవహరించింది. 'సైక్లోట్రాన్' పేరుతో సైన్స్ డాక్యుమెంటరీ తీసింది. సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా కథలు చెప్పడం తనకు ఇష్టమైన పని. 'మెను' గురించి తెలుసుకోవాలంటే మనం మొదట ఉండాల్సింది టేబుల్ దగ్గర' అంటున్న జాహ్నవి 'సైన్స్' అనే మెనూ గురించి తెలుసుకోవడానికి 'సైన్స్ గ్యాలరీ' అనే టేబుల్ దగ్గరికి ప్రజలను తీసుకువస్తుంది. లండన్‌లోని కింగ్స్ కాలేజ్ ఫ్యాకల్టీగా పనిచేసిన జాహ్నవి 2018లో 'బెంగళూరు సైన్స్ గ్యాలరీ' ఫౌండింగ్ మెంబర్‌గా నియమితురాలైంది. ఉరుకుల పరుగుల పోటీ ప్రపంచానికి కాస్త దూరంగా.. సృజనాత్మకంగా ఆలోచించేలా, ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. 'మ్యూజియం' వాతావరణం ఆమెకు కొత్త కాదు. 'సైన్స్ మ్యూజియం లండన్' ఎక్స్‌టర్నల్ క్యురేటర్‌గా పనిచేసిన ఎన్నో అనుభవాలను సొంతం చేసుకుంది. 'మా టార్గెట్ ఆడియన్స్ పదిహేనేళ్ల పైబడిన వారు అయినప్పటికీ అండర్ గ్రాడ్యుయేట్లు, పోస్ట్ గ్రాడ్యుయేట్లపై కూడా దృష్టి సారిస్తాం. అంతరిక్షానికి సంబంధించి సమకాలీన, భవిష్యత్ విషయాలపై దృష్టి పెట్టేలా గ్యాలరీ తోడ్పడుతుంది' అంటుంది జాహ్నవి. శాస్త్రీయ విషయాలతో యువత మమేకం కావడానికి డిజిటల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. 'బ్లీడింగ్ ది వాల్స్ బిట్వీన్ సైన్స్ అండ్ కల్చర్' శీర్షికతో నిర్వహించిన ఆన్‌లైన్ సైన్స్ గ్యాలరీకి కూడా మంచి స్పందన వచ్చింది. ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ జాహ్నవిని హ్యుమానిటీస్ విభాగంలో 'ఇన్ఫోసిస్ ప్రైజ్'తో సత్కరించింది. సైన్స్‌ను జాహ్నవి అర్థం చేసుకున్న కోణాన్ని, చేపడుతున్న కార్యక్రమాలను ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ప్రశంసించింది.

# మార్కెట్

## హైదరాబాదీలకు యాక్సెంచర్ శుభవార్త..

### ఏడాది ఎక్స్‌పీరియన్స్ ఉన్నా చాలు, జాబ్ రెడీ!

అమెరికా టెక్ దిగ్గజం యాక్సెంచర్ భారతదేశంలో ఎక్కువ మొత్తంలో ఉద్యోగులను కలిగి ఉంది. ప్రపంచ వ్యాప్తంగా వ్యాపారం చేస్తూ అనేక కంపెనీలకు సేవలను అందిస్తున్నప్పటికీ మెజారిటీ వర్క్ ఫోర్స్ ఇండియాలోనే ఉండటం గమనార్హం. వాస్తవానికి కంపెనీ చెప్పె కేంద్రంగా వ్యాపారాన్ని ప్రారంభించినప్పటికీ తర్వాతి కాలంలో కార్యకలాపాలను అమెరికా కేంద్రంగా చేసింది. తాజాగా కంపెనీ హైదరాబాదులో ఫుల్ టైం ఉద్యోగం కోసం లింక్డిన్ పోస్ట్ విడుదల చేసింది. ఇది పూర్తిగా ఆఫీసు నుంచి చేసే ఉద్యోగంగా కంపెనీ పేర్కొంది. అయితే ఉద్యోగి వేతనానికి సంబంధించిన వివరాలను మాత్రం కంపెనీ బహిర్గతం చేయలేదు. ప్రస్తుతం ఓపెనింగ్ %ఓఖిబర్ ఒ ఞఋఓఊ చీమ్షూూంఒజిఖ్షవ% పొజిషన్ కోసం పడింది. అప్లై చేసుకునేవారికి కంటెంట్ మోడరేషన్ స్కిల్స్ అవసరమని వెల్లడించింది. ఈ పొజిషన్ కోసం ఏదైనా గ్రాడ్యుయేషన్ చేసిన వ్యక్తులు అర్హులుగా పేర్కొంది. ఇక పని అనుభవం విషయానికి వస్తే కనీసం ఏడాది లేదా అంతకంటే తక్కువ అనుభవం ఉన్నప్పటికీ సరిపోతుందని కంపెనీ వెల్లడించింది. %ఆఞఖ్షజఋ చీఖేఖు%: గౌతమ్ అదానీకి ట్రంప్ నుంచి శుభవార్త.. అదానీ స్టాక్స్ ఇన్వెస్టర్లకు రిలీఫ్.. ఎంపికైన ఉద్యోగి రోల్ కింద ఏమి చేయాల్సి ఉంటుందనే విషయాన్ని పరిశీలిస్తే.. మారుతున్న క్లయింట్ విధానాలు, మార్గదర్శకాలను అర్థం చేసుకుని అప్డేటెడ్‌గా ఉండాలని పేర్కొంది. సంక్లిష్ట కంటెంట్ సమస్యలను విస్తృత ట్రస్ట్ అండ్ సేఫ్టీ పరిష్కరించాల్సి ఉంటుందని కంపెనీ వెల్లడించింది. పాత్రలో సరైన అభివృద్ధి కోసం నిరంతర శిక్షణ కార్యక్రమాలు, వర్క్‌గ్రూప్ చర్చలలో పాల్గొనాల్సి ఉంటుందని పేర్కొంది. దీనికోసం అనేక మార్గాలు లేదా సోర్సెస్ నుంచి సమాచారాన్ని విశ్లేషించే సామర్థ్యం కలిగి ఉండాలని కంపెనీ పేర్కొంది. అలాగే సమయానుకూలంగా నిర్ణయాలు తీసుకునే సామర్థ్యం తప్పనిసరిగా పేర్కొంది.




## అంతర్జాతీయ ప్రభావంతో

# తీవ్ర ఒడిదుడుకులు



### భారీ నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోమారు నేలచూపులు చూడడంతో భారీ నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాల నేపథ్యంలో వరుసగా ఐదో రోజూ సూచీలు భారీ నష్టాలు ఎదుర్కొన్నాయి. స్టీల్, అల్యూమినియం దిగుమతులపై 25 శాతం టారిఫ్ విధిస్తానని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ పేర్కొనడం, ఈ విషయంలో ఎలాంటి మినహాయింపులు ఉండవన్న ప్రకటనలు వాణిజ్య యుద్ధ భయాలను తీవ్రతరం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మార్కెట్లతో పాటు మన మార్కెట్లూ అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. స్మాల్, మిడ్‌క్యాప్ స్టాక్స్‌లో సైతం అమ్మకాలు వెల్లువెత్తాయి. ఓ దశలో సెన్సెక్స్ 1200 పాయింట్ల మేర నష్టపోగా.. నిఫ్టీ 23వేల దిగువకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 77,384.98 పాయింట్ల వద్ద స్వల్ప లాభాల్తో ప్రారంభమైంది. తర్వాత నష్టాల్లోకి వెళ్లింది. ఉదయం ఓ మోస్తరు నష్టాల్లో ట్రేడయిన సెన్సెక్స్.. మధ్యాహ్నం తర్వాత భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 76,030.59 పాయింట్ల వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 1018.20 పాయింట్ల నష్టంతో 76,293.60 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం ఇంట్రాడేలో 22,986.65 వద్ద కనిష్ఠాన్ని తాకింది. చివరికి 309.80 పాయింట్ల నష్టంతో 23,071.80 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 60 పైసలు మేర బలపడి 86.85 వద్ద ముగిసింది. సెన్సెక్స్ 30 సూచీలో ఒక్క భారతీ ఎయిర్‌టెల్ మినహా మిగిలిన అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. జొమాటో, టాటా స్టీల్, టాటా మోటార్స్, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్‌అండ్‌టీ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. మదుపర్ల సంపదగా భావించే బీఎస్‌ఈలో నమోదిత కంపెనీల మొత్తం విలువ దాదాపు రూ.9 లక్షల కోట్లు ఆవిరై రూ.408 లక్షల కోట్లకు చేరింది. అంతర్జాతీయంగా బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 76 డాలర్ల వద్ద ట్రేడవుతోంది.. బంగారం ఔన్సు 2932 డాలర్ల వద్ద కొనసాగుతోంది. స్టీల్, అల్యూమినియంపై టారిఫ్ విధించడంతో పాటు రానున్న రెండ్రోజుల్లో తమపై సుంకాలు వేస్తున్న వారిపై ప్రతీకార సుంకాలు విధిస్తానంటూ ట్రంప్ చేస్తున్న వ్యాఖ్యలు వాణిజ్య భయాలను పెంచుతున్నాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లో విదేశీ సంస్థాగత మదుపర్ల అమ్మకాలు కొనసాగుతున్నాయి. ఫిబ్రవరి 10న కూడా రూ.2,463 వేల కోట్ల విలువైన షేర్లను విక్రయించారు. దేశీయంగా రూపాయి మరింత బలహీన పడుతుండడం కూడా విదేశీ మదుపర్ల అమ్మకాలకు ప్రధాన కారణంగా నిలుస్తోందని విశ్లేషకులు చెబుతున్నారు. క్యూ3 ఫలితాలు సైతం మెప్పించకపోవడం ఇంకో కారణమని విశ్లేషిస్తున్నారు.

## బ్యాంకుల చార్జీల మోత: తెలియకపోతే మీ జేబుకు చిల్లే.. ఈ రూల్స్ చేంజ్..

ఇండియాలోని బ్యాంకులు ఎప్పటికప్పుడు రూల్స్ అప్ డేట్ చేస్తూ ఉంటాయి. ఈ నెలలో కూడా కొన్ని మార్పులు చేసాయి. వాటి గురించి ప్రతి ఒక్క కస్టమర్ తెలుసుకోవాలి. ఎందుకంటే రూల్స్ మార్పుల గురించి తెలియకపోవడం వల్ల మీకు ఆర్థికంగా నష్టాన్ని కలిగించవచ్చు. %ూఎఔ% ట్రాన్సక్షన్ లిమిట్ నుండి అకౌంట్ మినిమం బ్యాలెన్స్ వరకు ఈ నెల నుండి కొన్ని కొత్త మార్పులు అమలులోకి వచ్చాయి. కొత్తగా మినిమమ్ బ్యాలెన్స్ లిమిట్ కొన్ని బ్యాంకులు అకౌంట్లో కనీస బ్యాలెన్స్ సంబంధించి రూల్స్ మార్చాయి. ఎస్‌బీఐ కస్టమర్లు ఇకపై కనీసం రూ.5000 అకౌంట్లో ఉంచుకోవాలి. గతంలో ఈ పరిమితి రూ.3000 ఉండేది. అదేవిధంగా పంజాబ్ నేషనల్ బ్యాంక్ ఈ లిమిట్ రూ.1000 నుండి రూ.3500కి పెంచింది. కెనరా బ్యాంకులో కనీస మొత్తాన్ని రూ.1,000 నుండి రూ.2,500కి పెంచారు. కనీస మొత్తం కంటే తక్కువ బ్యాలెన్స్ ఉన్న కస్టమర్ల నుండి జరిమానా వసూలు చేస్తారు. ఏటీఎం ట్రాన్సక్షన్ కొత్త పరిమితి ఈ నెల నుండి %ూఎఔ% నుండి డబ్బు తీసుకోవడానికి రూల్స్ కూడా మారాయి. అప్ డేట్ చేసిన నిబంధనల ప్రకారం, మెట్రో నగరాల్లోని ప్రజలు నెలకు 3 సార్లు %ూఎఔ%ల నుండి ఉచితంగా డబ్బు విత్ డ్రా చేసుకోవచ్చు. దీని తరువాత ప్రతి ట్రాన్సక్షన్‌కి రూ.25 ఛార్జీ విధించబడుతుంది, ఇంతకుముందు చార్జీ రూ.20గా ఉండేవి. మీరు వేరే బ్యాంకు ఏటీఎం నుండి డబ్బు తీసుకుంటుంటే రూ.30 చార్జీలు వసూలు చేస్తుంది.

# బడ్జెట్ కసరత్తులో ఆర్థికమంత్రి కేశవ్ బిజీ

**కొత్త అయినా రాజకీయ అనుభవంతో కసరత్తు**
**గత ప్రభుత్వ తప్పులపై కన్నేసి అడుగులు**

అమరావతి : కొత్తగా ఎపిలో ఏర్పడ్డ కూటమి ప్రభుత్వం 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ ప్రవేశ పెట్టేందుకు సిద్దం అవుతోంది. ఆర్థికమంత్రిగా పయ్యావుల కేశవ్‌కు ఇది తొలి సవాల్ కానుంది. గతంలో మంత్రిగా పనిచేసిన అనుభవం లేకున్నా..రాజకీయంగా సుదీర్ఘకాలం ఉన్న అనుభవం ఉంది. అప్పులకుప్పగా ఉన్న ఎపిని గట్టెక్కించడంతో పాటు, అనేక రంగాలను గాడిలో పెడుతున్న తరుణంలో బడ్జెట్ రూపకల్పనపై కసరత్తు ముమ్మరంగా జరుగుతోంది. వివిధ శాఖలకు చెందిన మంత్రులు, ఆయా శాఖల ఉన్నతాధికారులతో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ వరుస సమావేశాలు నిర్వహిస్తున్నారు. చంద్రబాబు నాయకత్వంలో ప్రభుత్వంకనుక ఆయన తన విశేష అనుభవంతో సూచనలు సలహాలు ఇస్తున్నారు. ప్రధానంగా అభివృద్ధి పక్కకు పోకుండా, సంక్షేమం జారిపోకుండా కత్తిమీద సాములా ఇప్పుడు మంత్రి కేశవ్ కసరత్తు చేస్తున్నారు. ఆయా శాఖల కార్యదర్శులతో మంత్రి పయ్యావుల ప్రీ-బ్జడెటరీ సమావేశాలు నిర్వహిస్తున్నారు. తమ శాఖలకు కావాల్సిన నిధులను.. ప్రవేశపెట్టేబోయే పథకాలను సమీక్షల్లో మంత్రి పయ్యావులకు ఆయా శాఖల మంత్రులు వివరించారు. పెండింగ్ ప్రాజెక్టులకు నిధులను కేటాయించాల్సిందిగా ఇరిగేషన్ మంత్రి నిమ్మల



రామానాయుడు.. పయ్యావులను కోరారు. ప్రాధాన్యతల వారీగా ప్రాజెక్టులకు నిధుల విడుదల చేసే దిశగా ఆలోచన చేస్తున్నారు. ఏయే ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలోననే అంశంపై ఓ స్పష్టమైన అవగాహనతో ప్రభుత్వం ఉంది. నీటి ప్రాజెక్టులకు రూ.32 వేల కోట్లు కేటాయించాలని జల వనరుల శాఖ ప్రతిపాదించగా.. అంత పెద్దమొత్తంలో కేటాయింపులు అసాధ్యమని.. ఈ ఏడాదికి రూ.21 వేల కోట్లతో సర్దుకోవాలని నిమ్మలకు పయ్యావుల సూచించారు. ఇందులో పోలవరం ప్రాజెక్టుకు రూ.9,000 కోట్లు, గాలేరు-నగరి, హంద్రీ-నీవాకు చెరో రూ.4,500 కోట్లు, వెలిగొండకు రూ.1,800 కోట్లు ఇస్తామన్నారు. అయితే ఈ కేటాయింపులతో ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, ఇతర చిన్న, మధ్యతరహా నీటిపారుదల ప్రాజెక్టులను ఎలా చేపడతామని నిమ్మల ప్రశ్నించారు. చాలా ప్రాజెక్టుల పనులు ముందుకు సాగవన్నారు. ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆర్థిక మంత్రిని కోరారు. గతంలో ఏయే రంగాలను విస్మరించారు, ఎక్కడెక్కడ దుబారా చేశారన్నది గమనించి ముందుకు సాగేలా చర్చలు చేస్తున్నారు. ఇరిగేషన్ ప్రాజెక్టుల నిర్మాణం, నిర్వహణ బడ్జెట్‌లో అతిపెద్ద సవాల్‌గా ఉండనుంది. అలాగే వివిధ సంక్షేమ శాఖల్లో అమలు చేయాల్సిన పథకాలు వాటికి అవసరమైన డ్జెట్ కేటాయింపులు చూసుకోవాలి. ఆయా శాఖల మంత్రులు సవిత, డోలా బాల వీరాంజనేయ స్వామి, గుమ్మడి సంధ్యారాణి, ఎన్ఎండీ ఫరూక్ ఇప్పటికే ప్రతిపాదనలు ఇచ్చారు. కాగా మైనింగ్ శాఖకు అవసరమైన నిధులను కేటాయించాలని ఆ శాఖ ఉన్నతాధికారులు మంత్రి పయ్యావులను కోరారు. మైనింగ్ శాఖ నుంచి ఆదాయాన్ని కూడా అదే స్థాయిలో తీసుకురావాలని అధికారులకు మంత్రి సూచించారు. గనుల శాఖ నుంచి వీలైనంత నిధులు వచ్చేలా చూడాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే ఆదేశించారు. ప్రాధాన్యతల వారీగా బ్జడెట్ ప్రతిపాదనలు పెట్టాలని మంత్రి కసరత్తు చేస్తున్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకుని బడ్జెట్ ప్రతిపాదనలు పెట్టాల్సి ఉంటుంది.

## రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే ఊరుకోం

**ఆలయం వద్ద బందోబస్తు ఏర్పాటు చేయాలని మంత్రి శ్రీధర్‌బాబు ఆదేశం**

అమరావతి : దేవుడు పేరు చెప్పుకొని మంచి పనులు చేయాలని కానీ దాడులు చేయడం సరికాదని మంత్రి శ్రీధర్‌బాబు అన్నారు. రామరాజ్యం పేరా అరాచకాలు సాగిస్తే సహించేది లేదని ఆయన హ్చెరించారు.. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడి అమానవీయ చర్య, తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. మంగళవారం చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌ను జిల్లా ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్ బాబు, ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే కాలే యాదయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు పరామర్శించారు. సౌందర్య రాజన్‌ను కలిసి ఆరోగ్య పరిస్థితిపై శ్రీధర్ బాబు, మహేందర్ రెడ్డి ఆరా తీశారు. దాడి ఘటనను అడిగి నేతలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మీడియాతో మాట్లాడారు. చిలుకూరు బాలాజీ దేవాలయం వద్ద భద్రత పెంచాలని పోలీసులను ఆదేశించారు. రాముని పేరుపై దాడులు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. రంగరాజన్‌పై దాడి చేసిన నిందితుల్లో ఇప్పటికే కొందరిని పోలీసులు అరెస్టు చేశారని శ్రీధర్ బాబు గుర్తుచేశారు. రాముడు పేరు మీద దాడులు చేయడం దురదృష్టకరమని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. చిలుకూరు బాలాజీ ప్రధాన అర్చకుడు రంగరాజన్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. నిందితులను ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందని మహేందర్ రెడ్డి చెప్పారు.

## ఏపీలో వీఐపీల భద్రతకు చర్యలు..

**బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలు**

అమరావతి : రాష్ట్రంలో వీఐపీల భద్రత కోసం ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా వారి కోసం బుల్లెట్ ప్రూఫ్ వాహనాలు కొనుగోలు చేయాలని నిర్ణయించింది. ఆ క్రమంలో 10 బుల్లెట్ ప్రూఫ్ వాహనాల కొనుగోలుకు రాష్ట్ర హోం శాఖ మంగళవారం ఆదేశాలు జారీ చేసింది. అయితే 10 టయోటా ఫార్చునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్‌గా మార్చాలని ఆ ఆదేశాల్లో స్పష్టం చేసింది. 10 టయోటా ఫార్యునర్ వాహనాలు కొనుగోలు చేసి.. వాటిని బుల్లెట్ ప్రూఫ్ ఫ్యాబ్రికేషన్ కోసం రూ. 9.20 కోట్లు కేటాయించాలని ఆ ఆదేశాల్లో పేర్కొంది. ఆంధ్రప్రదేశ్‌లోని కొందరు ముఖ్యులతోపాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే వీఐపీలకు రక్షణగా ఈ వాహనాలు వినియోగించాలని రాష్ట్ర ప్రభుత్వం పేర్కొంది. రాష్ట్రంలో నిత్యం ఎక్కడో అక్కడ.. ఎప్పుడో అప్పుడు వీఐపీలు పర్యటిస్తున్నారు. అదీకాక.. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు వివిధ దేశాలకు చెందిన ప్రముఖులు రాష్ట్రానికి తరలి వస్తున్నారు. వారికి భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అలాగే ప్రభుత్వంలోని పెద్దలు సైతం తరచు వివిధ ప్రాంతాల్లో పర్యటిస్తున్నారు. వీరిని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.

## అసెంబ్లీకి రావాలంటే జంకుతున్న జగన్

**ఇంటి దగ్గర ఉంచి ప్రశ్నించడం సిగ్గుచేటు : అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు**

అమరావతి : వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డికి ఏపీ అసెంబ్లీ అంటే భయమని అసెంబ్లీ చీఫ్ విప్ జీవీ ఆంజనేయులు అన్నారు. ప్రతిపక్ష నాయకుడు హోదా ఇస్తేనే వస్తానని జగన్ అంటున్నారన్నారు. మంగళవారం జీవీ ఆంజనేయులు మీడియాతో మాట్లాడారు. 22, 23 తేదీల్లో ఈ నెలలో శాసన సభ్యులకు ప్రత్యేక అవగాహన తరగతులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22వ తేదీన ఓం బిర్లా లోక్‌సభ స్పీకర్, 23వ తేదీన మాజీ ఉపరాష్ట్రపతి ఈ కార్యక్రమాల్లో పాల్గొంటారని చెప్పారు. ఎమ్మెల్యేలకు ఓరియంటేషన్ ఏర్పాటు చేసినందుకు అసెంబ్లీ స్పీకర్ అయ్యన్న పాత్రుడు, సీఎం చంద్రబాబులకు దన్యవాదాలు తెలిపారు. అటెండెన్స్ విషయంలో విప్‌లు పూర్తి స్థాయి శ్రద్ధ పెట్టాలని నిర్ణయించామన్నారు. ప్రతిపక్ష నాయకుడు ప్రతిపక్షంలోకి రాలేకపోయారని చెప్పారు. అసెంబ్లీకి కూడా జగన్ రాలేదని చెప్పారు. అందుకే ప్రతిపక్ష, అధికార పార్టీ బాధ్యతలు రెండు విజయవంతంగా తామే నిర్వహిస్తామన్నారు. ఇంటిదగ్గర ఉండే ప్రశ్నలు వేస్తానని జగన్ అంటున్నారని...ఇలాంటి విధానం గతంలో ఎన్నడూ లేదని చెప్పారు. సభకు వస్తే సమాధానం చెప్పడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని అన్నారు. ప్రతిపక్ష నాయకుడికి ఇంగితం లేదని విమర్శించారు. గతంలో జగన్ టీడీపీ నుంచి ఒకరిద్దరిని వైసీపీలోకి తీసుకుంటే ప్రతిపక్ష హోదా పోతుందని అనలేదా అని నిలదీశారు. ఆయనకు ప్రజలే బుద్ధి చెప్పారని. సభకు రాని జగన్‌కు ప్రజలపై బాధ్యత లేదని మండిపడ్డారు. ఎమ్మెల్యేలు తమ ప్రశ్నలు 14వ తేదీలోగా పంపాలని కోరారు. శాసనసభకు రాకుండా ప్రజల సొమ్మును జీతాలుగా ఎలా తీసుకుంటారని ప్రశ్నించారు. జగన్, వైసీపీ నేతలకు ఆత్మాభిమానం లేదని విమర్శించారు. గౌరవ సభ మరింత గౌరవం పెంచేలా సభను నడిపిస్తామని జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు.

## గోదావరి జిల్లాల్లో బర్డ్‌ఫ్లూ కలకలం

**అధికారులను అప్రమత్తం చేసిన కలెక్టర్**

ఏలూరు : ఉభయ గోదావరి జిల్లాల్లో బర్డ్ ఫ్లూ కలకలం సృష్టిస్తుంది. కానూరులోని ఓ పౌల్ట్రీలో బర్డ్ ఫ్లూ నిర్ధారణ కావడంతో జిల్లా అధికారులు అప్రమత్తం కావడంతో పాటు కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. నెల రోజులుగా పౌల్ట్రీలో కోళ్ల మృత్యువాత పడుతున్నాయని అధికారులు గుర్తించారు. వెంటనే చికెన్ అమ్మకాలు నిలిపివేయాలని కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. పౌల్ట్రీల పరిధిలో సెక్షన్ 144 అమలులోకి వచ్చింది. వెంటనే అధికారులతో కలెక్టర్ నాగరాణి సమావేశమయ్యారు. వేల్పూరులోని పౌల్ట్రీలో బర్డ్‌ఫ్లూ నిర్ధారణ కావడంతో మాంసం దుకాణాలకు అధికారులు నోటీసులు జారీ చేశారు. మరో రెండు రోజుల్లో శాంపిల్స్ ఫలితాలు రానున్నాయి. బర్డ్‌ఫ్లూపై ఎలాంటి ఆందోళన చెందవద్దు పశు సంవర్ధక శాఖ డైరెక్టర్ దామోదర్‌నాయుడు తెలిపారు. వలస పక్షుల కారణంగా బర్డ్‌ఎ÷-లో సోకి ఉండవచ్చని పేర్కొన్నారు. బర్డ్‌ఫ్లూ సాధారణంగా ఎక్కడో ఒక చోట వస్తూనే ఉంటుందని వివరించారు. కేంద్రం ఆదేశాల మేరకు నిషేధాజ్ఞలు అమలు చేస్తున్నామన్నారు. నష్టపోయిన పౌల్ట్రీ రైతులకు పరిహారం అందిస్తామని దామోదర్‌నాయుడు స్పష్టం చేశారు.

## రాజ్యాంగాన్ని ఉల్లంగించిన గవర్నర్ భల్లా

న్యూఢిల్లీ : మణిపూర్ గవర్నర్ అజరుకుమార్ భల్లా రాజ్యాంగాన్ని ఉల్లంఘించారని కాంగ్రెస్ సీనియర్ నేత, ఆ పార్టీ ఎంపి జైరాం రమేష్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. నిర్దేశిత సమయంలో అసెంబ్లీ నిర్వహించడంలో గవర్నర్ నిర్లక్ష్యం చేశారని అన్నారు. వరుసగా రెండు శాసనసభ సమావేశాల మధ్య ఆరు నెలల కంటే ఎక్కువ గ్యాప్ ఉండకూడదని ఆదేశించే భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 174 (1)ని మణిపూర్ గవర్నర్ ఉల్లంఘించారని జైరాం రమేష్ ఆరోపించారు. ఫిబ్రవరి 10న ప్రారంభం కావాల్సిన 12వ మణిపూర్ శాసనసభ 7వ సెషన్‌ను రద్దు చేస్తున్నట్లు అసెంబ్లీ కార్యదర్శి కె. మేఘజిత్ సింగ్ ఆదివారం విడుదల చేసిన నోటీసు పేర్కొంది. ఈ నోటీసు గవర్నర్ వైఫల్యం కనిపిస్తుందని జైరాం రమేష్ ఎక్స్‌పోస్టులో మండిపడ్డారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'రెండు అసెంబ్లీ సమావేశాల మధ్య గడువు ఆరు నెలల కంటే ఎక్కువ ఉండకూడదని రాజ్యాంగంలోని ఆర్టికల్ 174(1) పేర్కొంది. అయితే 12వ శాసనసభ 7వ సెషన్ జరగదని గవర్నర్ ప్రకటించారు. ఇది రాజ్యాంగ విరుద్ధం. సోమవారం ఉదయం అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాల్సి ఉంది. కానీ కొన్ని గంటల ముందు ఆదివారం రాత్రి సిఎం బీరెన్ సింగ్ తన పదవికి రాజీనామా చేశారు. కొత్త సిఎం ఎవరో బిజెపికి తెలియదు. అందుకే ఈ సమావేశాన్ని రద్దు చేస్తూ గవర్నర్ ఆదేశాలు జారీ చేశారు' అని రమేష్ అన్నారు.

## సుప్రీం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు : ప్రతిపాటి పుల్లారావు

అమరావతి : నేరచరిత్ర ఉన్న నాయకులు ఎప్పుడు మంచి పాలన అందించలేరని, నేరమయ రాజకీయాలపై దేశ అత్యున్నత న్యాయస్థానం వ్యాఖ్యలు వైసీపీకి చెంపపెట్టు అని చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. హత్యా రాజకీయాల పునాదులపై వైసీపీని జగన్ నిర్మించారని ఆరోపించారు. అవినీతి, విద్వేషమనే కవచాలతో వైసీపీని కాపాడుకుంటున్నారని చెప్పారు. క్రిమినల్ కేసులున్న వారు పాలకులయితే జరిగే నష్ట ప్రభావం రాష్టం గత ఐదేళ్లు చవిచూసిందని అన్నారు. హత్యలు చేసి దర్జాగా పాలన సాగించి, తమ తప్పులు కప్పిపుచ్చుకునేందుకు నిస్సిగ్గుగా ఎదుటివారిపై బురదజల్లారని మండిపడ్డారు. అబద్ధాలు, మోసాలతో ప్రజల్ని వంచించి రాష్ట్రాన్ని దోచేసి అప్పుల కుప్పగా మార్చారని ధ్వజమెత్తారు. సమాజంలో ఉండటానికే పనికిరాని వారిని అందలం ఎక్కిస్తే ఎలాంటి పరిణామాలు ఎదుర్కోవలసి వస్తుందో ఇప్పటికైనా ప్రజలు గ్రహించాలని ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు.

## అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల ఓటమి కారణంగా పోటీ చేయడం లేదు

**మాజీ ఎంపీ వినోద్‌కుమార్ కీలక కామెంట్స్**



ఫిబ్రవరి11 : అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటమితో బీఆర్ఎస్ నేతలం నిరాశ, నిస్పృహలో ఉన్నామని మాజీ ఎంపీ బోయినపల్లి వినోద్ కుమార్ కీలక కామెంట్స్ చేశారు. ఉన్న మాటే చెబుతున్నానుని.. దీనిలో దాపరికం ఏమీ లేదని చెప్పారు. తెలంగాణ భవన్‌లో వినోద్ కుమార్ మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మీడియాతో వినోద్ కుమార్ మాట్లాడుతూ.. ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీ మధ్య లోపాయికారీ ఒప్పందం లేదని చెప్పారు. ఓటరు నమోదు కార్యక్రమంలో తాము పాల్గొనలేదన్నారు. అందుకే ఎమ్మెల్సీ ఎన్నికలకు దూరంగా ఉన్నామని చెప్పారు. ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణలో తప్పిదాలున్నాయన్నారు. గతంలో కూడా బీఆర్ఎస్ పోటీ చేయని సందర్భాలు ఉన్నాయని అన్నారు. మోదీ సర్కార్ వెంటనే దేశంలో జనాభా లెక్కింపు జరపాలని డిమాండ్ చేశారు. కులగణన నుంచి తప్పించుకోవటానికే మోదీ.. జనగణన చేయటంలేదని విమర్శించారు. డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్లు నుంచి తప్పించుకోవాలని కేంద్ర ప్రభుత్వం చూస్తోందని విమర్శించారు. డీ లిమిటేషన్ జరిగితే తెలంగాణలో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని చెప్పారు. 2026లో అసెంబ్లీ సీట్లు పెరుగుతాయని విభజన చట్టంలో ఉందని చెప్పుకొచ్చారు. 2021లో జరగాల్సిన జనాభా లెక్కలు కోవిడ్ ప్రభావం వల్ల వాయిదా పడ్డాయన్నారు. గుడ్డి ఎద్దు చేనులో పడినట్లు.. మోదీ పాలన చేస్తున్నారని ఆక్షేపించారు. 2011లో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్ యూపీఏ ప్రభుత్వం తీసుకొచ్చిందని గుర్తుచేశారు. పేదలకు రేషన్ ఇవ్వటం ఇష్టంలేకనే జనాభా లెక్కలకు వెనకడుగు వేస్తున్నారని తెలిపారు. జనాభా లెక్కింపు జరిపితే కొత్తగా 10కోట్ల మందికి కొత్త రేషన్ కార్డులు వస్తాయని వినోద్ కుమార్ పేర్కొన్నారు.

## గిరిజనుల అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

**1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదు**
**ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టీకరణ**

అమరావతి : గిరిజన హక్కుల పరిరక్షణకు కట్టుబడి ఉన్నామని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. 1/70 చట్టాన్ని తొలగించే ఉద్దేశ్యం లేదని స్పష్టం చేశారు. గిరిజన జాతుల అస్తిత్వాన్ని కాపాడుకోవడం అంటే భారతీయ సంస్కృతిని కాపాడుకోవడమేనని తాము బలంగా నమ్ముతున్నామని చెప్పారు. అందుకే వారి విద్య, వైద్యం, జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి తాము నిరంతరం పనిచేస్తున్నామని అన్నారు. ఈ మేరకు సోషల్ మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు స్పందించారు. గిరిజనుల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రత్యేక కార్యక్రమాలు అందించామని గుర్తుచేశారు. అరకు కాఫీతో సహా ఇతర గిరిజన ఉత్పత్తులకు అంతర్జాతీయ గుర్తింపు తీసుకురావడానికి కృషి చేస్తున్నామని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఉమ్మడి రాష్ట్రంలోనే జీవో నెం.3ని తీసుకురావడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయ పోస్టులు గిరిజనులకు మాత్రమే దక్కేలా కృషి చేశామని అన్నారు. గత వైసీపీ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా న్యాయపరమైన చిక్కులతో ఆ ఉత్తర్వు రద్దు అయ్యిందని.. దాని పునరుద్ధరణకు తాము కృషి చేస్తామని వివరించారు. గిరిజన ప్రాంతాల్లోని ఆస్తులపై గిరిజనులకే హక్కు ఉండాలన్న ఆలోచనతో వచ్చిన 1/70 చట్టాన్ని మార్చే ఉద్దేశం తమకు ఏమాత్రం లేదని తేల్చిచెప్పారు. అలాంటి తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని అన్నారు. అనవసరమైన అపోహలతో ఆందోళన చెందవద్దని గిరిజన సోదరులను కోరుతున్నానని అన్నారు. సమాజంలో అట్టడుగున ఉన్న మీ అభివృద్ధికి సదా కట్టుబడి ఉన్నామని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# తమిళనాడు కేరళలల్లో పవన్ పర్యటన



**ఆలయ సందర్శనతో సనాతన ధర్మ పోరాటం**
**పవన్ నిర్ణయంతో రాజకీయంగా సర్వత్రా ఆసక్తి**

అమరావతి : ఎపిలో రాజకీయపరిణామాలు వేగంగా చోటుచేసు కుంటున్నాయి. ప్రజారాజ్యం జనసేనగా రూపాంతరం చెందిందని నటుడు చిరంజీవి చెప్పడం ద్వారా ప్రత్యక్షంగా ఇక తనమద్దతు జనసేనకే అని చెప్పకనే చెప్పారు. అంటే తన అనుయాయులు అంతా పవన్ వెంట నడవాలని ఓ రకంగా ఆదేశించినట్లే. అయితే ప్రజారాజ్యాన్ని కాంగ్రెస్‌లో విలీనం చేస్తే.. జనసేనను బిజెపిలో విలీనం చేస్తారా అని వైకాపా నేత అంబటి రాంబాబు సెటైర్లు విసిరారు. ఈ క్రమంలో కూటమి భాగస్వామిగా ఉన్న బిజెపి ఇప్పుడు దక్షిణాదిపై మరోమారు దృష్టి సారించంది. కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న జనసేన నేత పవన్ కళ్యాణ్ బిజెపికి ఆశాకిరణంలా కనిపిస్తున్నారు. సనాతన ధర్మంపై ఇటీవల తిరుమల లడ్డూ సందర్భంగా గట్టిగా స్పందించిన పవన్, చిలుకూరు బాలాజీ ఆలయ పూజారి రంగరాజన్‌పైనా దాడిని తీవ్రంగా తప్పుపట్టారు. సనాతన ధర్మపరిరక్షకు సంబంధించి పవన్ మరోమారు ముందుకు కదల బోతున్నారు. జనసేన అధినేత పవన్ కల్యాణ్ 'సనాతన ధర్మ పరిరక్షణ' పర్యటనకు ముహూర్తం ఖరారైంది. ఆయన ఈ నెల 12వ తేది నుంచి కేరళ, తమిళనాడులో సనాతన ధర్మ బాట పట్టనున్నారు. మాఘపౌర్ణమిని పురస్కరించుకుని ఆయన ఆలయాలబాట పట్టనున్నారని సమాచారం. చిరంజీవితో పోలిస్తే పవన్‌కు మాస్ ఫుల్లింగ్ ఎక్కువే. ఆ రెండు రాష్టాల్లో నాలుగు రోజులు పాటు వివిధ దేవాలయాలను సందర్శిస్తారు. మొదట కేరళలోని అనంత పద్మనాభ స్వామి ఆలయానికి వెళ్తారు. అక్కడి నుంచి తమిళనాడు లోని మధుర మినాక్షి, శ్రీపరుశరామస్వామి, అగస్త్య జీవ సమాధి, కుంభేశ్వర దేవాలయం, స్వామిమలైయ్, తిరుత్తై సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయాలను దర్శించుకుంటారు. ఈ ధర్మ ప్రచార యాత్రలో పవన్ ఎక్కువ శాతం తమిళనాడు పైన మాత్రమే దృష్టి సారించినట్టు కనిపిస్తోంది. ఆ రాష్ట్రంలోనూ పట్టు సాధించాలని సకల ప్రయత్నాలు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమిలో ఉన్న జనసేనను పావుగా రంగంలోకి దించుతోందా అన్న అనుమానాలను పలువురు వ్యక్తం చేస్తున్నారు. ఎందుకంటే, తమిళనాడులో వచ్చే ఏడాది ఎన్నికలు జరగాల్సి ఉంది. అక్కడ దశాబ్దాలుగా ప్రజల్లో పాతుకుపోయిన డిఎంకె, అన్నా డిఎంకె పార్టీలకు ఏ జాతీయ పార్టీ అడ్డుకట్ట వేయలేక పోతోంది. పూర్తిగా భాష, ప్రాంతీయతకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే తమిళ ప్రజలు ఇతర పార్టీల వైపు కన్నెత్తి కూడా చూడడం లేదు. అయితే, వివిధ రాష్ట్రాల్లో రకరకాల ఎత్తుగడలతో అధికార పీఠాలపై దండయాత్ర సాగిస్తున్న బిజెపి తమిళనాడులోనూ పాగా వేయడానికి శాయశక్తులు ఒడ్డుతోంది. ప్రధానమంత్రి కూడా ఆ రాష్ట్రంలో పర్యటనలు జరపడం దీనికి ఒక నిదర్శనం. అక్కడ రానున్న ఎన్నికలలో ఎలాగైనా జండా పాతడానికి కమలదళం ఉవ్విళ్లూరుతోంది. అందులో పొరుగు రాష్ట్రమైన ఆంధ్రపదేశ్ లో తమతో కలిసి వచ్చే పార్టీలైన తెలుగుదేశం, జనసేనలను వాడుకోవడానికి భాజపా అధినాయకత్వం వ్యూహ రచన చేస్తోంది. అందులో భాగంగానే పవన్ కల్యాణ్ ద్వారా తమిళనాడు రాష్ట్రంలో ధర్మ ప్రచారానికి 'క్లాప్' కొట్టిందా అన్న చర్చ రాజకీయ వర్గాల్లో సాగుతోంది. ఈ తెర వెనుక రాజకీయ రహస్యం ఎలా ఉన్నా జనసేన క్యాడర్ మాత్రం పవన్ వెంట నడిచేందుకు సిద్దంగా ఉన్నారు. చిరంజీవి అభిమానులు కూడా ఇప్పుడు తోడు కానున్నారు. పాతతరం ప్రజారాజ్యం నేతలుకూడా జతకలిసే అవకాశాలు లేకపోలేదు. ఆంధ్రప్రదేశ్ లో గత ఏడాది శాసన సభ ఎన్నికలు పూర్తయ్యే వరకూ విప్లవ నేత 'చేగువేరా' భావాలను మాత్రమే అనుసరించిన పవన్, మంత్రి అయ్యాక ఒక్కసారిగా సనాతనధర్మాన్ని ఎత్తుకోవడమే భాజపాతో అంటకాగుతున్నారనడానికి నిదర్శనంగా రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. పవన్ తమిళనాడులో సనాతన ధర్మంపై ఎలాంటి వ్యాఖ్యలు చేసినా చర్చలకు దారి తీసే అవకాశం ఉంది. గతంలో ఉదయనిధి మారన్, స్టాలిన్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యల్ని పవన్ తీవ్రంగా ఖండించారు. నటుడు ప్రకాశ్ రాజ్‌కు కౌంటర్ ఇచ్చారు. ఇప్పుడు పవన్ ఆ రాష్ట్రంలోనే ఆలయాల సందర్శనకు వెళ్ళడం గమనార్హం. డీఎంకే, అన్నాడీఎంకే పార్టీలకు పూర్తీ భిన్నమైన సిద్దాంతాలతో ఉండే బీజేపీ తమిళులకు ఎలా దగ్గరవుతుందనేది ఆసక్తికరమైన అంశం. పవన్ కల్యాణ్ పర్యటన వల్ల వచ్చే లాభం బిజెపి ఖాతాలోకి ఎలాగూ వెళుతుంది. ఢిల్లీ విజయం తరవాత ఇప్పుడు బిజెపి దక్షిణాదిపై పూర్తిగా సారించే అవకాశాలను చేపట్టింది. ఇలా ఎక్కడ ఎప్పుడు ఎలా వెళ్లాలన్న వ్యూహంలో కమలదళ నాయకులు ఉన్నారు.



## విజయ్‌తో మరోసారి నటించనున్న శృతిహాసన్

అగ్రహీరో విజయ్ నటిస్తున్న 69వ చిత్రంలో హీరోయిన్ శృతిహాసన్ ఓ ముఖ్య పాత్ర పోషించనున్నట్టు ప్రచారం జరుగుతుంది. గతంలో విజయ్ సరసన 'పులి' సినిమాలో శృతి హీరోయిన్‌గా నటించారు. సుదీర్ఘకాలం తర్వాత వీరిద్దరూ మళ్ళీ కలిసి నటించబోతున్నారు. ప్రస్తుతం రజనీకాంత్ 'కూలీ' సినిమాలో శృతి నటిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ థాయ్‌లాండ్‌లో జరుగుతుంది. రజనీకాంత్, శృతిహాసన్ ఇటీవలే థాయ్ నుంచి చెన్నై తిరిగి వచ్చారు. అదే సమయంలో విజయ్ 69వ చిత్రం 'జన నాయగన్' షూటింగ్ నగర శివారు ప్రాంతమైన పనైయూరులో జరుగుతుంది. ఈ షూటింగ్‌లో శృతిహాసన్ పాల్గొన్నట్టు కోలీవుడ్ వర్గాల సమాచారం. హెచ్.వినోద్ దర్శకత్వం వహించే ఈ చిత్రంలో బాబీ డియోల్, మమితా బైజు, గౌతం వాసుదేవ మేనన్, ప్రకాష్ రాజ్, వరలక్ష్మి, డీజే అరుణాచలం తదితరులు నటిస్తున్నారు. కేవీఎన్ ప్రొడక్షన్ పతాకంపై రూపొందే ఈ సినిమాకు అనిరుధ్ రవిచందర్ సంగీతం. రాజకీయాల్లోకి అడుగుపెట్టిన హీరో విజయ్ నటించే చివరి చిత్రం ఇదేనంటూ ప్రచారం సాగుతున్న విషయం తెల్సిందే.



## డెలివరీ తర్వాత డిప్రెషన్‌కు గురయ్యాను : ఇలియానా

'దేవదాసు' సినిమాతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చింది గోవా బ్యూటీ ఇలియానా. తొలి సినిమానే తెలుగులో తిరుగులేని గుర్తింపు తెచ్చిపెట్టింది. ఆ తర్వాత పోకిరితో ఇండస్ట్రీ హిట్ సాధించింది. ఈ సినిమా తర్వాత ఇలియానా వెనక్కి తిరిగి చూసుకోలేదు. బ్యాక్ టు బ్యాక్ హిట్లతో అగ్ర కథానాయకులతో సినిమాలు చేస్తూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. అయితే సినిమాల విషయం పక్కన పెడితే ఇలియానా తన ప్రియుడిని పెళ్లి చేసుకొని తల్లిగా మారిన విషయం తెలిసిందే. గత ఏడాది ఆగస్టు 1న ఈ బ్యూటీ పండంటి మగ బిడ్డకు జన్మనిచ్చింది. అప్పుడే 'కోవా ఫీనిక్స్ డోలన్' అంటూ పేరు కూడా పెట్టేసింది. ప్రస్తుతం తన బిడ్డ ఆలనా పాలన చూసుకుంటూ అమ్మతనాన్ని ఆస్వాదిస్తోంది. ఇదిలావుంటే తాను ప్రెగ్నన్సీ తర్వాత డిప్రెషన్‌కు గురవుతున్నట్లు ఒక పోస్ట్ పెట్టింది. డెలివరీ తర్వాత ప్రతి ఒక్కరికి డిప్రెషన్ అనేది సర్వసాధారణంగా ఉంటుంది. అయితే నేను దాని నుంచి బయటపడటానికి ప్రయత్నం చేస్తున్నానని తెలిపారు. డెలివరీ తర్వాత నిద్రలేమి సమస్యలు నన్ను వెంటాడుతున్నాయి. వాటి నుంచి బయటపడటం కోసం ప్రతి రోజు వ్యాయామం చేస్తున్నాను. కొన్నిసార్లు వ్యాయామం చేయటానికి కూడా సమయం కేటాయించలేకపోతున్నాను. నా కుటుంబం ప్రతీ విషయంలో నాకు తోడుగా ఉంది. నేను కొత్త జీవితాన్ని ప్రారంభించేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టాను. ఇక తాను సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టి చాలా రోజులైందని ప్రస్తుతం నేను తన కొడుకు ఆలనా పాలన చూసుకుంటూ బిజీగా ఉండటం వల్ల పోస్ట్ చేయలేకపోతున్నానని ఇలియానా ఇన్‌స్టాలో రాసుకొచ్చింది.

## పిచ్చెకించిన ఎన్టీఆర్.. వీడీకి వాయిస్ ఓవర్‌తో ప్రాణం

విజయ్ దేవరకొండ హీరోగా గౌతమ్ తిన్ననూరి దర్శకత్వంలో ఓ సినిమా తెరకెక్కుతున్న సంగతి తెలిసిందే. ఇది విజయ్‌కు 12వ చిత్రం. వీడీ12 అనే వర్కింగ్ టైటిల్‌తో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ పతాకంపై సూర్యదేవర నాగవంశీ నిర్మిస్తున్నారు. ఈ సినిమా టైటిల్ రివీల్ చేసేందుకు మేకర్స్ డేట్ ఫిక్స్ చేసిన విషయం తెలిసిందే. చిత్ర నిర్మాణ సంస్థతో పాటు, హీరో విజయ్ దేవరకొండ ఈ సినిమా టైటిల్, టీజర్‌ను విడుదల చేసే సమాచారాన్ని ట్విట్టర్ వేదికగా వెల్లడించారు. ఫిబ్రవరి 12వ తేదీన ఈ చిత్ర టైటిల్, టీజర్ విడుదల కానుంది. అయితే ఈ టీజర్‌కు తమిళ్‌లో సూర్య, హిందీలో రణ్‌బీర్ కపూర్ వాయిస్ ఓవర్ అందిస్తుండగా.. తెలుగులో యంగ్ టైగర్ ఎన్టీఆర్ అందిస్తున్న విషయం తెలిసిందే. సోమవారం నాడే ఈ వాయిస్ ఓవర్ పనులు పూర్తయ్యాయి. ఈ నేపథ్యంలోనే హీరో విజయ్ దేవకొండ 'ఎక్స్' వేదిక ద్వారా ఆసక్తికరమైన పోస్టు షేర్ చేశాడు. "నిన్న చాలాసేపు ఎన్టీఆర్ అన్నతోనే ఉన్నా. వ్యక్తిగత జీవితం, సినిమా తదితర అంశాల గురించి మాట్లాడుకున్నాం. నా టీజర్ కు వాయిస్ ఇచ్చి ప్రాణం పోశాడు. టీజర్ బయటకు ఎప్పుడొస్తుందా అని నేను ఉత్కంఠతో ఎదురుచూస్తున్న. తారక్ అన్న మ్యాడ్‌నెస్‌ని మా ప్రపంచానికి అందించినందుకు థ్యాంక్స్."అంటూ రాసుకొచ్చాడు. దీంతో దేవరకొండ అభిమానులతో పాటు తారక్ అభిమానులు కూడా మురిసిపోతూ కామెంట్స్ పెడుతున్నారు. ఈ సినిమాలో విజయ్ పోలీస్ అధికారిగా కనిపించనున్నారు. విజయ్ దేవరకొండను పవర్‌ఫుల్‌గా చూడనున్నారని ఇటీవల నిర్మాత ఓ ఇంటర్వ్యూలో అన్నారు. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ సంస్థ నిర్మిస్తున్న ఈ చిత్రం మార్చి 28న ప్రేక్షకుల ముందుకు రానుంది. దీనికి అనిరుధ్ రవిచంద్రన్ సంగీతం అందిస్తున్నారు.





## ఆ హీరో కోసం భారీ సినిమాను రిజక్ట్ చేసిన అనన్యపాండే

బాలీవుడ్ బ్యూటీ " అనన్య పాండే " గురించి తెలుగు ప్రేక్షకులకు కొత్తగా పరిచయం చేయాల్సిన అవసరం లేదు. ప్రముఖ బాలీవుడ్ నటుడు చుంకి పాండే కుమార్తెగా చిత్ర పరిశ్రమలోకి అడుగు పెట్టిన ఈ బ్యూటీ.. 'స్టూడెంట్ ఆఫ్ ద ఇయర్ 2' ఫిల్మ్‌తో బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చింది. ఆ తర్వాత పలు చిత్రాల్లో నటించిన ఈమె.. తెలుగులో కూడా ఒక సినిమాలో నటించింది. విజయ్ దేవరకొండ హీరోగా నటించిన లైగర్ సినిమాతో పరిచయం అయ్యింది ఈ ముద్దుగుమ్మ. పూరిజగన్నాథ్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా భారీ అంచనాలతో రిలీజ్ అయినప్పటికీ డిజాస్టర్ టాక్ తెచ్చుకుంది. దాంతో తెలుగులో మళ్లీ మరో సినిమాకు ఓకే చెప్పలేదు. రీసెంట్ గానే లైగర్ సినిమాను అనన్య అయిష్టంగానే ఒప్పుకుందని చుంకీ పాండే చేసిన కామెంట్స్ హాట్ టాపిక్ గా మారాయి. ఇక ఇప్పుడు బాలీవుడ్ లో అనన్య పాండేకి సంబంధించి ఓ వార్త చక్కర్లు కొడుతోంది. సాధారణంగా సినిమా ఇండస్ట్రీలో అవకాశాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు హీరోయిన్స్. ఇక పలువురు హీరోయిన్లు అయితే కొంతమంది స్టార్ హీరోలు, దర్శకుల సినిమాల కోసం ఈగర్ గా ఎదురుచూస్తుంటారు. కానీ కొన్ని సార్లు డేట్స్ అడ్జెస్ట్ అవ్వక ఎన్నో బ్లాక్ బస్టర్ సినిమాలను మిస్ చేసుకుంటారు. ఇప్పుడు అనన్య పాండే డైరెక్టర్ ఇంతియాజ్ అలీ తెరకెక్కిస్తున్న సినిమాలో ఆఫర్ వచ్చిందట.

## సూర్యతో నటించడం గర్వంగా ఉంది : పూజా హెగ్డే

హీరో సూర్య నటించే 69వ చిత్రంలో తాను కూడా భాగస్వామి కావడం గర్వంగా ఉందని ప్రముఖ హీరోయిన్ పూజా హెగ్డే అన్నారు. తమిళం, తెలుగు, హిందీ భాషల్లో తెరకెక్కుతున్న 'రెట్రో' మూవీ చిత్రీకరణ పూర్తి చేసి మే ఒకటో తేదీన రిలీజ్ చేయనున్నారు. ఇందులో తనకు దక్కిన అవకాశంపై పూజా హెగ్డే మాట్లాడుతూ.. 'ఇప్పటివరకు నేను నటించిన చిత్రాలన్నీ నన్ను గర్వపడేలా చేశాయి. కానీ, 'రెట్రో' మాత్రం నేను గర్వించే చిత్రంగా ఉంటుంది. ఇందులోని ప్రతి సన్నివేశం నాకు చాలా ఇష్టం. షూటింగు సమయంలో పొందిన అనుభూతి ఎన్నటికీ మరిచిపోలేనిది. సినిమా ఇంకా చూడకుండానే గట్టి నమ్మకంతో చెబుతున్నాను. ప్రస్తుతం 'రెట్రో' మూవీ ఎడిటింగ్ జరుగతోంది. త్వరలోనే మేకర్స్ ఆడియో, ట్రైలర్ రిలీజ్ తేదీలు వెల్లడిస్తారు' అని వివరించారు. ప్రస్తుతం తమిళంలో విజయ్ తో 'జన నాయగన్', 'కాంచన 4' చిత్రాలతో బిజీ గా ఉన్నారు.





## ఎరుపు రంగు దుస్తుల్లో జ్యోతిరాయ్ బోల్డ్ లుక్స్

బుల్లితెరపై గుప్పెడంత మనసు సీరియల్‌తో జగతి అనే పాత్రలో జ్యోతి రాయ్ తెలుగు ప్రేక్షకులను బాగా ఆకట్టుకోవడమేకాదు.. ఎప్పటికప్పుడు తన హాట్ ఫొటోస్ ను సోషల్ మీడియాద్వారా షేర్ చేస్తుంటుంది. గుప్పెడంత మనసు సీరియల్ లో జ్యోతిరాయ్ ను చూసిన ప్రేక్షకులు ఆమె ఇన్ స్టాగ్రామ్ ఖాతాను ఫాలో అవడం మొదలుపెట్టారు. ఒకరకంగా జ్యోతిరాయ్ షేర్ చేసే ఫొటోలు చూసి కళ్లు తిరిగి పడిపోతున్నారంటే అతిశయోక్తి కాదు. చీర కట్టుకొని సీరియల్ లో ఎంతో ఒద్దికగా, పద్దతైన పాత్రలో నటించిన జ్యోతిరాయ్ సోషల్ మీడియాలో మాత్రం అందాలను ఆరబోస్తుంటారు. జోగుల సీరియల్‌తో కన్నడిగులకు వెంటనే గుర్తొస్తుంది. జీ కన్నడలో ప్రసారమైన ఈ సీరియల్‌లో దేవకి పాత్రలో నటించిన ఆమెను అభిమానులు మరచిపోలేరు. జగతి ప్రస్తుతం ఏ మాస్టర్ పీస్ అనే సినిమాలో, ప్రెట్టీ గర్ల్ అనే వెబ్ సిరీస్‌లో నటిస్తోంది. ఇవి త్వరలోనే విడుదల కాబోతున్నాయి. ఏ మాస్టర్ పీస్ చేస్తున్న సమయంలోనే ఈ సిరీస్ దర్శకుడు సురేష్ కుమార్ తో ప్రేమలో పడింది. తన ఇన్ స్టా హ్యాండిల్ పేరు కూడా మార్చేసుకుంది. ఈ ఇద్దరి ప్రేమకు సంబంధించిన వార్తలు కూడా ప్రతిరోజు వస్తూనే ఉంటాయి. వీరి రొమాంటిక్ ఫొటోలపై నెటిజన్లు చర్చ పెడుతుంటారు. జయసుధ చిన్న తప్పు ఖరీదు రూ.200 కోట్లు! ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో ఎన్టీఆర్ చేయబోతున్న చిత్రంలో ఓ పాత్ర దక్కించుకున్నట్లు తెలుస్తోంది. సురేష్ కుమార్ కు ప్రశాంత్ నీల్ స్నేహితుడు కావడంతో జ్యోతిరాయ్ కు ఈ సినిమాలో ఓ కీలకమైన పాత్ర దక్కినట్లు వార్తలు వస్తున్నాయి. అయితే అధికారికంగా సమాచారం రావాల్సి ఉంది. సోషల్ మీడియాలో ఫొటోలను చూసిన కుర్రకారు టాలీవుడ్ హీరోయినా? లేదంటే బాలీవుడ్ హీరోయినా? ఎవరు? అంటూ కామెంట్లు పెడుతున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com